## డ్రగ్స్ నిర్మూలనకు విస్తృతంగా ప్రచారం, తనిఖీలు చేయాలి





16లో...

నడిగూడెం (సూర్యాపేట) డిసెంబర్ 10 ప్రభాతవార్త: జిల్లా స్థాయి కమిటి సమావేశం మంగళవారం నాడు ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా అధికారులతో కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్ సమావేశం నిర్వహించారు.

జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 11, డిసెంబర్ 2024 16 పేజీలు


# మిల్లర్ల మాయాజాలం

- లోపించిన అధికారుల నిఘా వైఫల్యం
- సరిహద్దులు దాటుతున్న అక్రమ దందా
- ధాన్యాన్ని మళ్ళించిన మిల్లర్లు
- ఆర్ఆర్ యాక్ట్ అమలు చేసేందుకు రంగం సిద్ధం



2లో

భువనగిరి, ప్రభాతవార్త : సీఎంఆర్ అప్పగించడంలో మిల్లర్లు కొంతమంది మాయాజాలం ప్రదర్శిస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో కొంతమంది రైస్ మిల్లర్లు టెండర్లలో కొనుగోలు చేసిన ధాన్యం మిల్లుల్లో దిగుమతి చేసుకున్నట్లు మిల్లు యజమానులు గణాంకాలు వెల్లడిస్తున్న క్షేత్రస్థాయిలో ధాన్యం నిల్వల లెక్కల్లో తేడా లోపించినట్లు అధికారులకు సమాచారం అందింది. వాస్తవంగా గత జనవరి నెలలో కేంద్రీయ బండారు సంస్థ యాదాద్రి, నల్గొండ జిల్లాతో పాటు సిద్దిపేట జిల్లా నుంచి ఈ టెండర్ విధానం ద్వారా క్వింటాల ధాన్యాన్ని 1991 చొప్పున 3లక్షల క్వింటాల ధాన్యాన్ని కొనుగోలు చేసింది. కేవలం యాదాద్రి భువనగిరి జిల్లాలోనే 1,86,181 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కేంద్రీయ బండారు సంస్థ కొనుగోలు చేసినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.



2లో...

## గ్రూప్2 పరీక్షలకు ఏర్పాట్లు సిద్ధం చేయాలి

### అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త : డిసెంబర్ 10 తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా ఈ నెల 15,16 తేదీలలో నిర్వహించనున్న గ్రూప్ 2 పరీక్ష లకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన తన ఛాంబర్ లో గ్రూప్2 పరీక్షల నిర్వహణ విషయమై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.

### ఎన్నికల ఏర్పాట్లలో.. అధికార యంత్రాంగం

## పోలింగ్ కేంద్రాల గుర్తింపు

ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట): 2025 జనవరిలో గ్రామ పంచాయతీలకు ఎన్నికలను నిర్వహించేందుకు ప్రభుత్వము సిద్ధమవుతుంది. కుటుంబ సమగ్ర సర్వే పూర్తయింది. కుటుంబాల వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేస్తున్నారు. దాదాపు నమోదు ప్రక్రియ పూర్తయింది. దీంతో గ్రామపంచాయతీలకు ఎన్నికలను నిర్వహించాలని ప్రభుత్వం సిద్ధమవుతుంది. ఇప్పటికే ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమై సంవత్సరం కావస్తుంది. ఈ నేపథ్యంలో ఎన్నికలను నిర్వహించేందుకు అధికార యంత్రాంగం ఏర్పాటు చేస్తుంది. ఇప్పటికే పోలింగ్ కేంద్రాలను గుర్తించారు. ఎన్ని పోలింగ్ కేంద్రాలు ఉన్నాయో ఆయా మండలాల్లో ప్రదర్శించారు.

2 లో..

- 12 వరకు అభ్యంతరాల స్వీకరణ
- 17న పోలింగ్ కేంద్రాల తుది జాబితా విడుదల
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1770 గ్రామపంచాయతీలు
- బ్యాలెట్ పత్రాల ముద్రణకు చర్యలు గ్రామాల్లో ప్రారంభమైన ఎన్నికల హడావుడి



# మిల్లర్ల మాయాజాలం

మొదటి పేజీ తురువాయి..

ఇదిలా ఉండగా ... యాదాద్రి జిల్లా గుండాల మండలం అనంతారం గ్రామంలోని ఎల్.ఎన్.రెడ్డి బిన్ని రైస్‌మిల్లులో సివిల్‌సప్లై శాఖ ద్వారా దిగుమతి చేసుకున్న ధాన్యం బస్తాలు మాయం చేయడంతో సంబంధిత శాఖ అధికారులు కన్నెర్ర చేసి రూ.5.25కోట్ల జరిమానా విధించారు. అలాగే భూధాన్‌పోచంపల్లి మండలం ముక్తాపూర్‌లోని లక్ష్మీనరసింహా అగ్రోమిల్లులో 2022 -23 రబీ సీజన్‌లో సివిల్‌సప్లై శాఖ 11వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని దిగుమతి చేస్తే అందులో 1600ల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే ప్రస్తుతం మిల్లులో ఉన్నట్లు, మిగిలిన 6,600ల మెట్రిక్ టన్నుల ధాన్యం మాయం అయినట్లు ఇటీవల సివిల్‌సప్లై శాఖ అధికారులు గుర్తించారు. సుమారుగా 10వేల పైచిలుకు మెట్రిక్ టన్నుల ధాన్యం ముక్తాపూర్‌లోని లక్ష్మీనరసింహా ఆగ్రో మిల్లు నుంచి ప్రభుత్వానికి సీఎంఆర్ రూపంలో అందాల్సి ఉంది. ఇదిలా ఉండగా ... జిల్లా పరిదిలోని 40 రైస్ మిల్లులు 1,86,181 క్వింటాల ధాన్యాన్ని దిగుమతి చేసుకుంటే దానిలో 1,16,004 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ రూపకంగా ప్రభుత్వానికి అందింది. మరో 70,177 క్వింటాల వరి ధాన్యం నుంచి సీఎంఆర్ అందాల్సి ఉంది. ప్రభుత్వం ఒకవైపు మిల్లులోకి దిగుమతి అయినా ధాన్యానికి సీఎంఆర్ ఇవ్వకుండా అడ్డదార్లు తొక్కితే సదరు మిల్లులపై ఉక్కుపాదం మోపడానికి అడుగులు ముందుకు వేసింది. ఇదిలా ఉండగా కొంతమంది రైస్ మిల్లర్లు ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యాల మేరకు ధాన్యాన్ని దిగుమతి చేసుకున్న మిల్లర్లు సీఎంఆర్ పూర్తి చేస్తే కొంతమంది మాత్రం దిగుమతి చేసుకున్న ధాన్యం లేకపోవడమే కాకుండా ఇతర ప్రాంతాలకు గుట్టుచప్పుడు కాకుండా దారి మళ్ళించారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. యాదాద్రి జిల్లాలో కొంతమంది రైస్ మిల్లర్లు అధికారుల తనిఖీల్లో ధాన్యం నిల్వలు లేనట్లు వెల్లడి కావడంతో తమ పలుకుబడిని ఉపయోగించుకుని ఉన్నతాధికారుల నుంచి తాకీదులు రాకుండా పడరాని పాట్లు పడుతున్నట్లు విస్మసనీయంగా తెలిసింది. అదే సూర్యాపేట జిల్లా పరిధిలో 69 రైస్ మిల్లులో 2,98,259 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సివిల్‌సప్లై శాఖ ద్వారా దిగుమతి చేస్తే దాని పరిదిలో కేవలం 34,901 మెట్రిక్ టన్నుల ధాన్యానికి సంబందించిన సీఎంఆర్ ప్రభుత్వానికి అందినట్లు సమాచారం. మరో



2,63,358 మెట్రిక్ టన్నుల ధాన్యం నుంచి సీఎంఆర్ సదరు మిల్లుల నుంచి అందాల్సి ఉంది. అదే నల్గొండ జిల్లాలో 130 రైస్‌మిల్లులు ఉండగా వాటి పరిదిలో 3,04,833 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుమతి జరిగితే అందులో 1,49,021 మెట్రిక్ టన్నుల దాన్యానికి సంబంధించిన సీఎంఆర్ సంబంధిత శాఖలకు చేరినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ప్రభుత్వం కోట్లాది రూపాయలు విలువ చేసే ధాన్యాన్ని మిల్లులోకి ఎగుమతి చేసి చేతులు దులుపుకుంటుందే తప్ప దిగుమతి అయిన ధాన్యం నిల్వలు సక్రమంగా నిల్వ చేశారా ..? చేసిన నిల్వ బస్తాలు రైస్ మిల్లుల్లో ఉన్నాయా...? లేక దొడ్డిదారిన ఇతర ప్రాంతాలకు ఏమైనా దారి మళ్ళించారా అన్న కోణంలో సంబంధిత అధికారులచే ప్రత్యేక నిఘా వేసి కాపాడడానికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాల్సిందే. కాగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో కొంతమంది రైస్ మిల్లర్లు నిజాయతీగా ప్రభుత్వాల ఆదేశాల మేరకు సీఎంఆర్ సరఫరా చేస్తున్న కొంతమంది రైస్ మిల్లర్లు మాత్రం సీఎంఆర్ ప్రభుత్వానికి ఇవ్వకపోవడమే కాకుండా మిల్లుల్లో దిగుమతి చేసిన కోట్లాది రూపాయలు విలువ చేసే ధాన్యం బస్తాలను గుట్టుచప్పుడు కాకుండా మాయం చేసిన మిల్లర్ల మాయాజాలంపై తనిఖీలు చేస్తే అసలు బండారం వెలుగులోకి వచ్చే అవకాశాలు లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సివిల్‌సప్లై శాఖ ద్వారా రైస్ మిల్లులో దిగుమతి అయిన ధాన్యాన్ని సీఎంఆర్ రూపకంగా ప్రభుత్వానికి బియ్యాన్ని ఎగుమతి చేయకుండా ధాన్యాన్ని వయం చేసిన మిల్లులపై ఏ మేరకు కొరడా జులిపిస్తారో వేచి చూడాల్సిందే.

# ఎన్నికల ఏర్పాట్లలో... అధికార యంత్రాంగం పోలింగ్ కేంద్రాల గుర్తింపు

మొదటి పేజీ తురువాయి..

వీటిపై అభ్యంతరాలు ఉంటే ఈ నెల 12 లోపు దరఖాస్తులు స్వీకరిస్తారు. ఈనెల 13న వాటిని పరిష్కరిస్తారు. పోలింగ్ కేంద్రాల తుది జాబితా పై ఈనెల 16న ఆయా జిల్లా కలెక్టర్లు నిర్ణయం తీసుకుంటారు. ఈనెల 17న ఆయా మండల పరిషత్ అభివృద్ధి అధికారులు తుది జాబితాను విడుదల చేస్తారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1770 గ్రామపంచాయతీలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 486, నల్లగొండ జిల్లాలో 856, యాదాద్రి భువనగిరి జిల్లాలో 428 గ్రామపంచాయతీలు ఉన్నాయి. అధికారులు ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం చేసుకుంటున్న నేపథ్యంలో గ్రామాల్లో హడావుడి ప్రారంభమైంది. రాజకీయాలు వేడెక్కుతున్నాయి. ఎట్టి పరిస్థితుల్లో జనవరిలో గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతాయని గట్టి నమ్మకంతో రాజకీయ పక్షాలు ఉన్నాయి. ఈ క్రమంలోనే ఆయా రాజకీయ పార్టీలు ప్రణాళికాబద్ధంగా ఎన్నికల్లో ఆధిపత్యాన్ని సాధించేందుకు పావులు కదుపుతున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో గ్రామ పంచాయతీల వారీగా ఓటర్ తుది జాబితాను విడుదల చేశారు. ఇక పోలింగ్ కేంద్రాల తుది జాబితాను ప్రకటించాల్సి ఉంది. అదే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ఇది ఇలా ఉండగా గ్రామపంచాయతీలకు సంబంధించిన బ్యాలెట్ పేపర్లు ముద్రించేందుకు ప్రింటింగ్ ప్రెస్ ల ఎంపిక ప్రారంభమైంది. గతంలో బ్యాలెట్ పేపర్లు ముద్రించిన అనుభవం ఉన్న అర్హులైన ప్రింటింగ్ ప్రెస్ ల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు సమాచారం. ప్రింటింగ్ ప్రెస్ ఎంపిక ప్రక్రియను పూర్తి చేసే పనిలో అధికారులు ఉన్నారు. బ్యాలెట్ బాక్సులు సిద్ధంగా ఉన్నాయి. ఓటర్లజాబితా విడుదల చేశారు. ఈనెల 17న పోలింగ్ కేంద్రాల తుది జాబితా విడుదల చేయనున్నారు. బ్యాలెట్ పత్రాల ముద్రణ చేసే కార్యక్రమానికి చర్యలు చేపట్టారు. గ్రామాల్లో సర్పంచులు, వార్డు సభ్యులకు పోటీ చేసే నాయకులు ఇప్పటినుంచే ఓటర్లను ఆకట్టుకునే పనిలో నిమగ్నమయ్యారు. వివిధ శుభకార్యాలతో పాటు అశుభ కార్యాలకు సైతం పిలవగానే హాజరవుతున్నారు. ఎవరైనా ప్రమాదాలకు గురైతే ఇళ్లకు వెళ్లి పరామర్శిస్తున్నారు. ప్రస్తుతం గ్రామాల్లో వివిధ రాజకీయ పక్షాల నాయకులు ఎన్నికలపై ఫోకస్ పెట్టారు. ఎవరిని తీసివేయకుండా తమ వంతు సహకారాన్ని అందిస్తున్నారు. గ్రామాల్లో ప్రతి ఓటు కూడా అత్యంత కీలకమైనందున ఏ ఒక్క ఓటర్ ని కూడా దూరం చేసుకోకుండా వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఎన్నికలు మూడు విడతల్లో నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం పేర్కొంది. అందుకు అనుగుణంగానే అధికార యంత్రాంగము ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో నిమగ్నమైంది. గ్రామ పంచాయతీ ఎన్నికలు పార్టీలకు అతీతంగా జరగనున్నాయి. దేశాభివృద్ధికి పట్టు గొమ్మలు. దీంతో గ్రామపంచాయతీ ఎన్నికలకు ఎంతో ప్రాధాన్యత చోటుచేసుకుంది. వచ్చే జనవరి 10 తర్వాత ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం ఉందని వివిధ రాజకీయ పక్షాల నాయకులు భావిస్తున్నారు. అందుకు అనుగుణంగానే రాజకీయంగా పావులు కదుపుతూ ఎన్నికల్లో అధిపత్యాన్ని చాటుకునేందుకు ఇప్పటినుంచి ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నారు.

# విద్యాశాఖ అధికారి కనుసైగల్లో అక్రమ డిప్యుటేషన్‌లు

**మండలంలో జోరుగా అక్రమ డిప్యుటేషన్‌లు**

**విద్యాశాఖ తీరుపై మండిపడుతున్న ఉపాధ్యాయ సంఘాలు**

**రచ్చకెక్కిన ఉపాధ్యాయ అక్రమ డిప్యుటేషన్‌లు**

**చింతపల్లి,డిసెంబర్10,ప్రభాతవార్త:** విద్యార్థులకు విద్యాబుధ్ధులు నేర్పించి నేటి సమాజాన్ని తీర్చి దిద్దాల్సిన ఉపాధ్యాయులే అక్రమ డిప్యూటేషన్‌ల పంచాయతీతో రచ్చకెక్కుతున్నారు.విద్యార్థులకు విద్యాబుధ్ధులు నేర్పించి భవిష్యత్తు తరాన్ని తీర్చిదిద్దాల్సిన వృత్తిలో ఉండి అక్రమ డిప్యుటేషన్లకు పాల్పడుతున్నారు. ఈ వ్యవహారం అంతా జిల్లా ,మండల విద్యాశాఖ కనుసైగల్లో జోరుగా జరుగుతున్నట్లు ఉపాధ్యా సంఘాలు బహిరంగంగానే విమర్శిస్తున్నాయి.తాజాగా మంగళవారం మండల కేంద్రంలో అక్రమ డిప్యుటేషన్‌ల వ్యవహారం రచ్చకెక్కింది.డిప్యుటేషన్‌లో వేరే మండలాల పాఠశాలలకు వెళ్లిన ఉపాధ్యాయులకు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వేతనాలు చేయకపోవడంతో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గందరగోళం నెలకొన్నది.దీంతో ఉపాధ్యాయ సంఘాలు కలగజేసుకొని మండలంలోని ఉపాధ్యాయుల అక్రమ డిప్యూటేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశాయి.మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో 107 విద్యార్థులకుగాను దీర్ఘకాలిక సెలవుల్లో ఒక ఉపాధ్యాయుడు ఉండగా,మరో ఉపాధ్యాయురాలు దేవరకొండ జిల్లా పాఠశాలకు డిప్యూటేషన్‌పై వెళ్లారు.ప్రస్తుతం పాఠశాలలో ఐదుగురు ఉపాధ్యాయులే విధులు నిర్వహిస్తున్నారు.ఇదిలా ఉండగా మండలంలోని పోలేపల్లి రాంనగర్ పాఠశాలకు ,నెల్వలపల్లి పాఠశాలకు చెందిన ఉపాధ్యాయురాలు డిప్యూటేషన్‌పై వెళ్లి అక్కడ విధుల్లో ఉంది.ఇదిలా ఉండగా, నేరేడుగొమ్ము, దేవరకొండ,కొండమల్లేపల్లి మండలాలకు చెందిన ఉపాధ్యాయులు చింతపల్లి మండలంలో విధులు నిర్వహిస్తున్నారు. ఈ వ్యవహారం అంతా జిల్లా ,మండలశాఖ విద్యాశాఖ అధికారుల సమన్వయంతో కొనసాగుతుందని ఉపాధ్యాయ సంఘాల నాయకులు,విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మండలంలోని అక్రమ డిప్యుటేషన్‌లు రద్దు చేయాలని,అక్రమాలకు పాల్పడుతున్న విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరుతున్నారు.



# గ్రూప్2 పరీక్షలకు ఏర్పాట్లు సిద్ధం చేయాలి

మొదటి పేజీ తురువాయి..

నల్గొండ జిల్లాలో గ్రూప్2 పరీక్షలకు 29118 మంది అభ్యర్థులు హాజరవుతున్నారని, ఇందుకుగాను నల్గొండ లో 59, మిర్యాలగూడ పట్టణంలో 28, మొత్తం 87 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. నల్గొండ నుండి 21,777 మంది అభ్యర్థులు, మిర్యాలగూడ నుండి 7941 మంది మొత్తం 29118 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారని చెప్పారు. గ్రూప్ 2 పరీక్షలను జిల్లాలో సవ్యంగా నిర్వహించేందుకుగాను 3 రీజనల్ కోఆర్డినేటర్లను, 99 మంది డిపార్ట్మెంటల్ అధికారులను, 31 ఫ్లయింగ్ స్క్వాడ్స్ ను, 17 మంది జాయింట్ రూట్ ఆఫీసర్లను, 244 మంది ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లను నియమించినట్లు ఆయన వెల్లడించారు. పరీక్షల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగినంత బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులతో కోరారు. ఆయా పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన తనిఖీ ఏర్పాట్లు చేయాలని, అభ్యర్థులు ఎవరు పరీక్ష కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకు రాకుండా మహిళ,పురుష అభ్యర్థులకు వేరు వేరుగా తనిఖీలు నిర్వహించాలని పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటిండెంట్లకు చెప్పారు. పరీక్ష నిర్వహిస్తున్న 15 ,16 తేదీలలో ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని ట్రాన్స్కో అధికారులను, తగినన్ని బస్సులు పెంచాలని ఆర్టీసీ అధికారులను, అన్ని పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైనంత మెడికల్ సిబ్బందితోపాటు, ప్రథమ చికిత్స కిట్లను ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను, పరీక్ష కేంద్రాల పరిధిలో పరిశుభ్రత ఉండేలా చూసుకోవాల్సిందిగా మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. పరీక్ష కేంద్రాలకు నియమించబడిన ఆర్సివోలు పరీక్ష కేంద్రాలలో అవసరమైన సౌకర్యాలను కల్పించాలన్నారు. గ్రూప్ 2 పరీక్షలు నిర్వహిస్తున్న అన్ని ప్రభుత్వ సంస్థలకు ఈ నెల 15, 16న స్థానిక సెలవు ప్రకటించినట్లు ఆయన తెలిపారు. పరీక్షలు నిర్వహించే రెండు రోజులు పరీక్షాకేంద్రాల పరిధిలో 144వ సెక్షన్ విధించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పరీక్షలు నిర్వహించే సమయంలో చుట్టుపక్కల ఉన్న జిరాక్స్ కేంద్రాలను తప్పనిసరిగా మూసివేయాలని ఆయన అన్నారు. గ్రూప్ 2పరీక్షలు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12.30 వరకు,మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు రెండు సెషన్ లలో నిర్వహించ నున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గ్రూప్ 2 పరీక్షలు రాసే అభ్యర్థులకు ఈ క్రింది సూచనలు చేశారు. అభ్యర్థులకు సూచనలు అభ్యర్థులు హాల్ టికెట్లను ఈ నెల 9 వ తేదీ నుండి డౌన్ లోడ్ చేసుకోవటానికి వెబ్ సైట్ లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం పరీక్షకు 08:30 గంటల నుండి, మధ్యాహ్నం పరీక్షకు 1.30 గంటల నుండి పరీక్షా కేంద్రంలోకి అనుమతించనున్నట్లు తెలిపారు . ఉదయం 9:30 గంటలకు, మధ్యాహ్న 2:30 గంటలకు పరీక్షా కేంద్రం గేట్లు మూసివేయడం జరుగుతుందని, గేట్‌లు మూసివేసిన తర్వాత అభ్యర్థులెవరూ పరీక్షా కేంద్రంలోకి ప్రవేశించడానికి అనుమతించడం జరుగదని తెలిపారు. అభ్యర్థులు నలుపు/నీలం బాల్ పాయింట్ పెన్నులు, ఫోటో అతికించిన హాల్ టికెట్, ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా చెల్లుబాటు అయ్యే ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డ్‌ని మాత్రమే పరీక్ష హాల్‌లోకి తీసుకు రావాలని అన్నారు అభ్యర్థి ఫోటోగ్రాఫ్, సంతకం ముద్రించిన చిత్రాలు స్పష్టంగా ఉన్నప్పుడు మాత్రమే హాల్ టిక్కెట్ చెల్లుబాటు అవుతుందని, దీన్ని నిర్ధారించుకోవడానికి లేజర్ ప్రింటర్, ప్రాధాన్యంగా కలర్ ప్రింటర్‌తో త4 సైజు కాగితంపై ముద్రించిన హాల్ టికెట్‌ని తీసుకు రావాలని తెలిపారు. పరీక్షా కేంద్రానికి వచ్చే ముందు ముద్రించిన హాల్‌టికెట్‌లోని నిర్దేశిత స్థలంలోఇటీవలి పాస్‌పోర్టు సైజు ఫోటోను గమ్‌తో అతికించాలని, లేకుంటే అభ్యర్థి దరఖాస్తు తిరస్కరణకు గురవుతుందని తెలిపారు డౌన్‌లోడ్ చేసిన హాల్ టిక్కెట్‌లో అస్పష్టమైన/తగు విధంగా లేని ఫోటో గ్రాఫ్ ఉంటే, అభ్యర్థి మూడు పాస్ పోర్ట్ సైజు ఫోటోలను సక్రమంగా అండర్ టేకింగ్‌తో పాటు (www.tspsc.gov వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న ఫార్మాట్‌తో పాటుగా చివరిగా విద్యను అభ్యసించిన సంస్థ గెజిటెడ్ అధికారి/ప్రిన్సిపాల్ చేత ధృవీకరించి తీసుకురావాలని, పరీక్ష హాల్‌లోని ఇన్విజిలేటర్‌కు అప్పగించాలని లేనట్లయితే పరీక్ష హాల్ లోకి అనుమతించడం జరగదని తెలిపారు. అభ్యర్థులు పరీక్షకు కనీసం ఒకరోజు ముందుగా పరీక్షా కేంద్రాన్ని చూసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు కాలిక్యులేటర్లు, పేజర్లు, సెల్ ఫోన్‌లు, టాబ్లెట్‌లు, పెన్ డ్రైవ్‌లు, బ్లూటూత్ పరికరాలు, వాచ్, వాలెట్, హ్యాండ్‌బ్యాగ్‌లు, పౌచ్‌లు, రైటింగ్ ప్యాడ్‌లు, నోట్స్, చార్ట్‌లు, లూజ్ షీట్‌లు, ఆభరణాలు ,ఏదైనా ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లు లేదా రికార్డింగ్ సాధనాలు పరీక్ష కేంద్రం లోకి తీసుకురావడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. అభ్యర్థి చెప్పులు ధరించాలని, బూట్లు ధరించ రాదని సూచించారు. అభ్యర్థుల విలువైన వస్తువులు లేదా వస్తువులను భద్రపరచడానికి కమిషన్ ఎలాంటి క్లాక్ రూమ్/స్టోరేజీ సౌకర్యాన్ని కల్పించదని చెప్పారు. అభ్యర్థి ఆన్‌లైన్ అప్లికేషన్‌లో స్క్రైబ్ / కాంపెన్సేటరీ సమయం క్లెయిమ్ చేసిన పిడబ్ల్యుడి అభ్యర్థులకు, వారు స్క్రైబ్ లేదా పరిహార సమయానికి అర్హులని వారి హాల్ టిక్కెట్‌పై ముద్రించడం జరిగిందని, వారు తప్పనిసరిగా సదరమ్ సర్టిఫికేట్/APPENDIX-IIIE చీఫ్ సూపరింటెండెంట్‌కు చూపించాలని తెలిపారు.స్క్రైబ్ లేదా పరిహార సమయాన్ని క్లెయిమ్ చేయడానికి పరీక్ష రోజున హాల్ టికెట్ స్క్రైబ్ అనుమతించబడిన అభ్యర్థులకు మాత్రమే గిబిశీలిది ద్వారా స్క్రైబ్ నియమించడం జరుగుతుందని తెలిపారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డిఆర్ఓ అమరేందర్ ,నల్గొండ, మిర్యాలగూడ డి.ఎస్.పిలు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర అధికారులు హాజరయ్యారు.

# శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ చేసిన అనుచిత వ్యాఖ్యలు తీవ్రంగా ఖండించాలి

*తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త :*

మండల కేంద్రం లో స్థానిక గ్రామపంచాయతీ ఆవరణంలో విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ చేసిన అనుచిత వ్యాఖ్యలను మార్కెట్ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్ తీవ్రంగా ఖండించారు తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో నూతనంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఒక కోటి నలభై మూడు లక్షల తో మంజూరు చేసిన ఎమ్మెల్యే కుందూరు జయవీర్ చిత్రపటానికి మండల కాంగ్రెస్ నాయకులు పాలాభిక్షకం చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ మాటలను కండిస్తూ మార్కెట్ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ అభివృద్ధి అంటే కేవలం ఒక సం"కాలంలో తిరుమలగిరి మండలం కేంద్రం ముకుందాపురం వరకు 70కోట్లు, అదేవిధంగా నెల్లికల్ నుంచి నడిగడ్డ కు 90కోట్లు, మరియు అటవీలో 5 రహదారులకు 12కోట్ల 70లక్షలతో అదేవిధంగా గిరిజనులకు పోడుభూములకు పట్టాపాస్ పుస్తకాలు ఇచ్చిన ఘనత కుందూరు జయవీర్ ది అన్నారు. మీరు కేవలం 2సం కాలంలో ఫంక్షన్ పేరుతో పబ్బం గడిపి, సంక్షేమం మీద దృష్టి పెట్టని చరిత్ర మీదదని అన్నారు. ఎమ్మెల్యే పై



మాట్లాడే హక్కు మీకు లేదనిన్నారు. కానీ మన ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు పునరావృతం అయితే భవిష్యత్ లో తగిన పరిణామాలు చూస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కృష్ణ నాయక్, మండల నాయకులు శ్రవణ్ కుమార్ రెడ్డి, మాజీ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్, యువజన కాంగ్రెస్ జిల్లా సహాయ కార్యదర్శి హరి నాయక్, పగడాల సైదులు, షైక్ సుభాని శ్రీను నాయక్, వెంకటేశ్వర్లు, పాండు నాయక్, పిట్టల కృష్ణ, శ్రీరామ్, సుభాని, రాజు, గోపి,బిక్షం,సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు మారితే తలరాతలు మారాలి కానీ తల్లులు కాదు:

**మాజీ ఎమ్మెల్యే భగత్**



**హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 10:** ప్రభుత్వాలు మారితే తలరాతలు మారాలి కానీ తల్లులు కాదని నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు హాలియాలో బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించి , తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అస్తిత్వం పై దాడి చేసిందని, రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసింది తెలంగాణ విగ్రహం కాదని, కాంగ్రెస్ తల్లి విగ్రహం అని అన్నారు. కాంగ్రెస్ రూపొందించిన తెలంగాణ విగ్రహం పై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయని,ఉద్యమ కడలి మదనంలో నుంచి తెలంగాణ ఉద్భవించింది అన్నారు. స్వాతంత్ర పోరాటంతో భారతమాత విగ్రహం ఏర్పాటు చేసుకున్నామని, అదేవిధంగా తెలంగాణ ఉద్యమ సమయంలోనే తెలంగాణ తల్లిని ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. తెలంగాణ తల్లిలో బతుకమ్మను మాయం చేయడం అంటే తెలంగాణ అస్తిత్వాన్ని మాయం చేయడమేనని విమర్శించారు. కార్యక్రమంలో మాజీ ట్రైకర్ చైర్మన్ రామచంద్రనాయక్ , నాయకులు కూరాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య, తాటి సత్యపాల్, జటావత్ రవి నాయక్, వడ్డే సతీష్ రెడ్డి, నల్గొండ సుధాకర్, కామెర్ల జానయ్య, సురభి రాంబాబు, చాపల సైదులు, సైదాచారి, మండలి చినలింగయ్య, సైదులు శ్రీకర్ , మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగార్జునసాగర్ శంకుస్థాపన దినోత్సవం

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త డిసెంబర్ 10*

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు పునాది రాయి వేసి 69 సంవత్సరంలో పూర్తయిన సందర్భంగా మంగళవారం నాడు 70వ శంకుస్థాపన దినోత్స వాన్ని అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండిత జవహర్లాల్ నెహ్రూ శంకుస్థాపన చేసిన స్థంభం వద్ద రంగురంగు పువ్వులతో అలంకరించి అధికారులు పూజలు నిర్వహించారు. అనంతరం సాగర్ డ్యాం నిర్మాణ సమయంలో చీఫ్ ఇంజనీర్ గా విధులు నిర్వహించిన మీర్ జాఫర్ అలీ విగ్రహానికి, సాగర్ డ్యామ్ నిర్మాణంలో తమ త్యాగాలతో అమరులైన కార్మికులకు కార్మికుల స్తూపం వద్ద పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శంకుస్థాపన స్తంభం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో సాగర్ డ్యాం ఎస్ ఇ శ్రీధర్ రావు మాట్లాడుతూ ప్రపంచంలోనే ప్రసిద్ధిగాంచిన నాగార్జునసాగర్ ప్రాజెక్ట నిర్వహణ అధికారులలో ఒకరినైనందుకు తనకెంతో సంతోషంగా ఉందని ,ఇంత గొప్ప ప్రాజెక్టుని



కాపాడుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. సాగర్ డ్యామ్ ఇ ఇ మల్లికార్జున రావు మాట్లాడుతూ ఈ సీజన్లో సాగర్ జలాశయం పూర్తిస్థాయిలో నిండడం చాలా సంతోషకర విషయం అని ఈసారి మొత్తం ఆరుసార్లు సాగర్ డ్యాం క్రస్ట్ గేట్లను ఎత్తి దిగువనకు 940 టీఎంసీల నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. నాగార్జునసాగర్ డ్యాం ఇంజనీర్లు, సిబ్బంది సహకారంతోనే సాగర్ డ్యాం పర్యవేక్షణ సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ శ్రీనివాస్, ఏ ఈ లు నరసింహామూర్తి, కృష్ణయ్య ,సత్యనారాయణ, ఎస్ పి ఎఫ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్ఐ రఘుబాబు మరియు ప్రాజెక్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో విద్యార్థిని, విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

*నిడమనూరు డిసెంబర్10 ప్రభాతవార్త*

నిడమనూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో, మోడల్ స్కూల్ హాస్టల్ విద్యార్థులకు, బీసీ హాస్టల్ విద్యార్థులకు మంగళవారం నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి తన సొంత ఖర్చుల సహకారంతో కస్తూరిబా పాఠశాలలోనే 194 మంది విద్యార్థు లకు, మోడల్ స్కూల్ విద్యార్థులకు,బీసీ హాస్టల్ విద్యార్థులకు చలికాలం విద్యార్థిని విద్యార్థులు ఇబ్బందులను గమనించి నిడమనూరు మండలానికి ఐదు లక్షల విలువచేసే దుప్పట్లు పంపినారు. నిడమనూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం చేత పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ డెలికేట్ సభ్యులు ముంగి శివ మారయ్య,మాజీ సర్పంచ్ నర్సింగ్ విజయకుమార్ గౌడ్, విశ్వనాథులు రమేష్, కాంగ్రెస్ నాయకులు పోలే రవి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్, నకరా కంటి సైదులు,మాజీ సర్పంచ్ మేరెడ్డి వెంకటరమణ, చెరువు చైర్మన్ కోట్ల సైదయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






## ఉరి వేసుకొని యువకుడు మృతి

*మద్దిరాల/ డిసెంబర్ 10: ప్రభాతవార్త :*

మండల పరిధిలోని ముకుందాపురం గ్రామానికి చెందిన కాసోజు సత్య నారాయణ వయసు 42 సంవత్సరాలు గత కొంతకాలంగా మద్యానికి బానిసై విపరీతంగా మద్యం తాగడం వలన అనారోగ్య సమస్యలు ఏర్పాడి వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ నందు చికిత్స తీసుకున్నాడు అయినా కూడా త్రాగుడు మానకపోవడం వలన ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ మంగళవారం ఉదయం 5 గంటలకు ఇంటిలో ఫ్యానుకు ఉరివేసుకొని మృతి చెందాడు అతని యొక్క భార్య కాసోజు వినోద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శివ పరీక్షలు నిమిత్తం తుంగతుర్తి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై వీరన్న తెలిపారు

## నేరస్తులను రిమాండు కు తరలింపు

*చిట్యాల, డిసెంబర్ 10, ప్రభాతవార్త*



చిట్యాల లో ఇటీవల జరిగిన దొంగతనం కేసులో ఇద్దరు నేరస్తులను గుర్తించి అదుపులోకి తీసుకుని రిమాండ్ కు తరలించినట్లు సి ఐ నాగరాజు తెలిపారు. ఈనెల 4వ తారీఖు ఉరుమడ్ల రోడ్డులోని చేపూరి ప్రేమలత ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో మండలంలోని వనిపాకల గ్రామానికి చెందిన మేడి సంతోష్ కుమార్, బర్రె శ్రీనివాస్ లు ఇంట్లోకి వెళ్లి పెప్పర్స్ స్ప్రే కొట్టి, ముఖంపై గాయపరుస్తూ మెడలోని పుస్తెలతాడును దొంగిలించారు. అదేరోజు ప్రేమలత భర్త సత్తిరెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు, కేసు నమోదు చేసుకొని పోలీసుల దర్యాప్తు చేయగా దొంగతనానికి పాల్పడిన వారిని గుర్తించి వారి నుండి పుస్తెలతాడు, రెండు బైకులు, రెండు సెల్ ఫోన్లు, మంకీ క్యాప్, పెప్పర్ స్ప్రే, హ్యాండ్ బ్లౌజులు స్వాధీనపర్చుకొని రిమాండ్ కు పంపించినట్లు తెలిపారు. ఎస్సై ధర్మ, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

*హాలియా, ప్రభాత వార్త, డిసెంబర్ 10:*

ఈనెల 14వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్ష దారులు సద్వినియోగం చేసుకోవాలని హాలియా ఎస్ఐ సతీష్ రెడ్డి మంగళవారం ప్రకటనలో కోరారు. జాతీయ లోక్ అదాలత్ ఉన్నందున మీ యొక్క కేసులలో ఇరువర్గాలు రాజీ చేసుకుని పరిష్కారం చేసుకొని అవకాశం కోర్టు కల్పించిందని కావున కక్ష దారులు వినియోగించుకోవాలని సూచించారు.

## సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలి

**నడిగూడెం, డిసెంబర్ 10, ప్రభాతవార్త.** తెలుగుదేశం పార్టీ చేపట్టిన సభ్యత్వ నమోదులో రాష్ట్రంలోనే కోదాడ నియోజకవర్గాన్ని ప్రథమ స్థానంలో నిలపాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు ముత్తినేని సైదేశ్వరరావు పేర్కొన్నారు.మంగళవారం మండలంలోని కరివిరాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఒక్క కార్యకర్త సభ్యత్వం పొందటమే కాకుండా మరో పది కుటుంబాలు మెంబర్ షిప్ తీసుకునేలా పని చేయాలని సూచించారు. గ్రామాల్లో పార్టీ బలంగా వుందని, సభ్యత్వం పొందటంతో కలిగే ప్రయోజనాలను ప్రతి ఒక్కరికీ వివరించాలన్నారు. టీడీపీలో చేరేందుకు అనేక మంది నాయకులు మక్కువ చూపుతున్నారని, త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడనుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండు నాగేశ్వరరావు, మండల నాయకులు పల్లపు నాగేశ్వరరావు, ఎస్ కే జహీర్, థామస్, కార్యకర్తలు ఆర్కే రాంరెడ్డి, చింతకుంట్ల శ్రీనివాసరెడ్డి, పీర్ సాహెబ్, సాయి, నాగేశ్వరరావు, జానీపాషా తదితరులు పాల్గొన్నారు.



# విమర్శలు సరికాదు

నడిగూడెం, డిసెంబర్ 10, ప్రభాతవార్త. కోదాడ,హుజూర్నగర్ నియోజకవర్గాల అభివృద్ధికి బాటలు వేస్తున్న రాష్ట్ర ఇరిగేషన్, పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిలను విమర్శించే స్థాయి మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కు లేదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూత్కూరి వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ మల్లయ్య యాదవ్ ఐదు సంవత్సరాలు ఎమ్మెల్యేగా పని చేసి సొంత మండలంలో సిరిపురం నుండి కోడిపుంజుల గూడెం వరకు గల రోడ్డు, రత్నవరం నుండి తెల్ల బల్లి వరకు గల రోడ్డు పనులను పూర్తి చేయలేక పోయారని మూడు నాలుగు కిలోమీటర్ల రోడ్డు వేపించలేకపోయారని, రత్నవరం, వల్లాపురం గ్రామాలలో గ్రామాలలో గల కాజ్ వేల పై కనీస మర మత్తులను కూడా చేపట్టలేదని,సొంత మండలాన్ని అభివృద్ధి చేయకుండా ఉత్తమ్ దంపతులను విమర్శించడం సరికాదు అన్నారు. .రాష్ట్ర మంత్రిగా



ఉత్తమ్,కోదాడ ఎమ్మెల్యేగా పద్మావతి రెడ్డి లు ఏడాది కాలంలో కోట్లలో నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేస్తున్న వారిపై హెలిక్యాప్టర్ లో ప్రయాణిస్తున్నారని పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడటం సరికాదన్నారు.మల్ల యాదవ్ భాష మార్చు కోవాలన్నారు. విలేకరుల సమావేశంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దున్నా శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లపరెడ్డి సురేందర్ రెడ్డి,మొక్కా బిక్షపతి,పల్లా వెంకటరెడ్డి, పల్లపు శ్రీను,నాగవరపు రాము,రెడ్డెబోయిన రవి, బడేటి యేసయ్య పాల్గొన్నారు.

# మానవ హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



కోదాడ డిసెంబర్ 10, ప్రభాతవార్త: మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ప్రజా చైతన్య వేదిక ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెస్ జూనియర్ కళాశాల ఆవరణలో మంగళవారం చర్చా వేదిక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి రాష్ట్రంలో మానవ హక్కుల పరిరక్షణ కోసం కృషి చేసిన ప్రొఫెసర్ బాల గోపాల్ చిత్రపటానికి పులమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి చిన్ని మాట్లాడుతూ, 1215 లో ఇంగ్లాండ్ రాజు విడుదల చేసిన మొట్టమొదటి హక్కుల ప్రకటన ఖిమాగ్న కార్ట్. దీని ఆధారంగా 1948 డిసెంబర్ 10 న వెలువడినదే ప్రపంచ మానవహక్కుల దినోత్సవమన్నారు.మాగ్నా కార్టా లోని అంశాలను మన భారత రాజ్యాంగంలో తీసుకోవడం జరిగింది. గౌరవంగా జీవించే హక్కు, అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తీకరించే హక్కు, అంటరానితనాన్ని నిరాకరించే హక్కు, వర్ణ వివక్షత,సమాజంలోని అధిపత్య శక్తుల నుండి రక్షణ, మతస్వేచ్ఛ వంటివే కాకుండా అనేక అంశాలు పౌరుల రక్షణకు రాజ్యాంగం బాధ్యత తీసుకొంది. తిలపాపం తలా పిరికెడు అన్న చందంగా పాలక వర్గాలు వీటిని సక్రమంగా అమలు పరుచుటలో వైఫల్యం చెందు తున్నారన్నారు. రాజ్యాంగాన్ని శక్తిహీనంగా చేస్తున్నారు. తమ స్వప్రయోజనాలకై రాజ్యాంగాన్నే మార్చాలనే కుట్రలను పార్లమెంటునే వేదికగా చేసుకోవడం భారతప్రజలకు ద్రోహం చేయడమేనన్నారు. చైతన్య వంతమైన భారత పౌర సమాజం దీన్ని నిరోధించే బాధ్యత తీసుకోవడమే నిజమైన దేశభక్తి అన్నారు. ఈకార్యక్రమంలో పందిరి నాగిరెడ్డి ,హరికిషన్, రామనరసయ్య ,భిక్షం ,ఉదయగిరి మస్తాన్, వి నరసింహారావు, జివిఎన్ రెడ్డి, బడుగుల సైదులు ,జాఫర్ బాబు , వీరాంజనేయులు ,బాబు, మల్లికార్జున్ , శ్రీనివాసరావు మల్లయ్య పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

మునగాల డిసెంబర్ 10 ప్రభాతవార్త: మునగాల మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బి ఆర్ ఎస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ సీని యర్ నాయకులు సుంకర. అజయ్ కుమార్ పిఏసిఎస్ చైర్మన్ కందిబండ. సత్యనారాయణ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సారధ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా డిసెంబర్ 9న సోనియా గాంధీ జన్మదిన కానుకగా రాష్ట్ర సచి వాలయం ముందు నూతనంగా ఆవిష్కరణ చేసిన తెలంగాణ తల్లి విగ్రహం తెలంగాణ రాష్ట్ర ప్రజల అధికారిక విగ్రహం కాదని కేవలం కాంగ్రెస్ పార్టీ తల్లి మాత్రమేనని అన్నారు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ ప్రస్థానంలోనే తెలంగాణ తల్లి ఆవిర్భవించింది అని, నాడు ప్రజల ఉద్యమ ఆకాంక్షల కనుగుణంగా తెలంగాణ తల్లిని కేసీఆర్ నాయకత్వంలో ఆనాటి ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారులు తీర్చిదిద్దితే, నాటి మలిదశ ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ఏమాత్రం పాత్రలేని ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న డిసెంబర్ 9న రాష్ట్ర సచివాలయంలో నూతనంగా ప్రతిష్ఠించిన



తెలంగాణతల్లి విగ్రహాన్ని కాంగ్రెస్ పార్టీ సొంత పార్టీ తల్లి గాని పరిగణిస్తాం అని వారన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మునగాల పట్టణ అధ్యక్షుడు ఉడుం కృష్ణ, ఎల్ పి రామయ్య, నాగిరెడ్డి, చెన్నారెడ్డి, చీకటి శ్రీను, వల్లోజు వసంత కుమార్, దేవులపల్లి అంజి, గురుమూర్తి, నారగాని వెంకన్న, గడ్డం లక్ష్మీనారాయణ, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## హక్కులపై అవగాహన పెంపొందించుకోవాలి

**నడిగూడెం, డిసెంబర్ 10, ప్రభాతవార్త.** ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా స్థానిక నడిగూడెం అంబేద్కర్ విగ్రహం దగ్గర మంగళవారం మానవ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వందిటి క్రాంతి కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ తప్పకుండా మానవ హక్కుల గురించి తెలుసుకోవాలని మానవుని ఉన్నటువంటి సహజ హక్కులు తెలియక పోవడం వలన. మానవ హక్కుల ఉల్లంఘనలు రకరకాల సందర్భాలలో మనం చూస్తున్నాం కాబట్టి తప్పక మానవ హక్కులను మనం తెలుసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు లీఫీశి మండల అధ్యక్షుడు మోషే గంట న్నపగు నాగార్జున పాతకోట్ల ఆకాష్ పందిటి నవీన్ కుమార్ లీఫీసి రాహుల్ శ్రీపతి మధు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి



**నడిగూడెం, డిసెంబర్ 10, ప్రభాతవార్త.** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిం చాలని మండల స్పెషల్ ఆఫీసర్,డిఎఫ్ఓ సతీష్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వ హిస్తున్న సీఎం కప్ క్రీడలను మంగళవారం ప్రారంభించారు.ఈ కార్య క్రమంలో ఎంపీడీవో సయ్యద్ ఇమామ్,ఎంఈఓ బి ఉపేందర్ రావు,యస్ఐ జి అజయ్ కుమార్,డిప్యూటీ తహసిల్దార్ హేమలత, పాఠశాల ఇంచార్జ్ ప్రధానో పాధ్యాయులు శోభన్ బాబు,డాక్టర్ హరినాథ్,గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వాణి, ఎస్బిహెచ్ మేనేజర్ రవీందర్ నాయక్,క్రీడల ఇంచార్జి సరళాదేవి, పాఠశాల ఉపాధ్యాయులు మీరాజుద్దీన్,కత్తి వెంకటేశ్వర్లు, మోలానా, సూర్యానారాయణ, వేపూరి పర్వతాలు,వ్యాయామ ఉపాధ్యా యులుపల్లపు నాగేశ్వరరావు,బొజ్జమధు, సునీత, క్రీడాకారులు పాల్గొన్నారు.

## కోదాడ వార్త



## ప్రజా చైతన్యానికి దిక్సూచి మానవ హక్కులు

కోదాడ, డిసెంబర్10, ప్రభాతవార్త



ప్రజాస్వామ్యంలో ప్రజల చైతన్యానికి దిక్సూచి మానవ హక్కులేనని స్థానిక కె ఆర్ ఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హధ్సరాణి అన్నారు. మంగళవారం కేఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాలలో చరిత్ర,రాజనీతి శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి 1948 సంవత్సరం డిసెంబర్ 10న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసిన మానవ హక్కుల ప్రకటన రోజును మానవ హక్కుల దినోత్సవం గా జరుపుకుంటున్నామన్నారు. నేడు ఆధునిక ప్రజాస్వామ్య దేశాలన్నీ తమ దేశ పౌరులకు స్వేచ్ఛ, స్వాతంత్రాలు కల్పిస్తూ మానవ హక్కులను అంది స్తున్నాయ న్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకొని బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి దేశ అభివృద్ధికి పౌరులు పాటుపడాలని కోరారు. ఈ కార్య క్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చందా అప్పారావు, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ జి సైదులు, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు పి సైదమ్మ, ఎస్.ఎం.రఫీ, జి ఎల్ ఎన్ రెడ్డి,విద్యార్థులు పాల్గొన్నారు

## అంతర్జాతీయ స్థాయిలో క్రీడా ప్రావీణ్యతను పొందాలి

కోదాడ, డిసెంబర్ 10, ప్రభాతవార్త:



కోదాడ మండల పరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో కోదాడ మండల స్థాయి వాలీబాల్ సీఎం కప్ క్రీడా పోటీలను ఆర్డీవో సూర్యనారాయణ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల రమేష్ లు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలని, అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ పతకాలు సాధించే విధంగా గ్రామీణ, మండల, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు గారు, తహసిల్దార్ వాజిద్ అలీ గారు, మున్సిపల్ కమిషనర్ రమాదేవి గారు ఎండిఓ రామచంద్రరావు, ఎంపీ ఓ పాండురంగ, మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్, వార్డు కౌన్సిలర్లు, కోదాడ మండల స్థాయి వివిధ పాఠశాలల నుండి వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు సభ్యత్వ నమోదు

**మునగాల డిసెంబర్ 10 ప్రభాతవార్త** రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సూర్యాపేట జిల్లాలోని మునగాల మండలంలోని రెవెన్యూ ఉద్యోగులందరికీ సభ్యత్వ నమోదు చేపట్టారు . తాసిల్దార్ ఆంజనేయులు మాట్లాడుతూ ఉద్యోగులు సమన్వయంతో ముందుకు పోవాలన్నారు. అనంతరం కార్యాలయం లోని అందరు సిబ్బందికి సభ్యత్వ నమోదు పత్రములు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఉద్యోగులు రామారావు, స్వప్న,సునీల్ ,గవాస్కర్ అశోక్, ప్రశాంత్,శీను, శ్రీనివాస్ స్వప్న ,వెంకటమ్మ,తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ తల్లి వద్దు...తెలంగాణ తల్లి ముద్దు

### ...మాజి ఎంపిపి తోకల వెంకన్న

**చండూరు,డిసెంబర్10,ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మార్పు పేరుతో తెలంగాణతల్లి విగ్రహ మార్పు చాలా విచారకరమని మాజి ఎంపిపి తోకల వెంకన్న అన్నారు. మంగళవారం చండూరు మున్సిపాలిటీ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహ మార్పుకి నిరసనగా మునుగోడు మాజి శాసన సభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆదేశాలమేరకు కాంగ్రెస్ తల్లి వద్దు...తెలంగాణ తల్లి ముద్దు అనే నినాదంతో బిఆర్ఎస్ చండూరు మండల,పట్టణ కమిటీ ఆధ్వర్యంలో చౌరస్తాలోని పాత తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇది ఒక దుర్మార్గపుచర్య అని ,కాంగ్రెస్ ప్రభుత్వం పేర్లు ,విగ్రహాలు మార్చడంపై పెట్టిన శ్రద్ధ అభివృద్ధి ,ప్రజా సమస్యలపై పెట్టాలని,ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి తెలంగాతల్లిని కరీటం,చేతిలో బతుకమ్మ లేకుండా చేసి తెలంగాణలో ఎంతో సాంప్రదాయంగా ఆడపడుచులు జరుపుకునే బతుకమ్మ ఆనవాళ్లు లేకుండా చేసి మహిళలను అగౌరవ పరచడమే ఈ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ,ఇప్పుడు ప్రతిష్టించిన విగ్రహం ఉత్త చేతులు చూపిస్తూ కాంగ్రెస్ పార్టీ హస్తం పార్టీ గుర్తు చూపిస్తూ వచ్చేలా పెట్టుకొని సంబర పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి రైతులకు పూర్తిగా 2 లక్షల రుణమాఫీ,రైతుబంధు,కళ్యాణలక్ష్మి తులం బంగారం ,ఆరు




గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, కౌన్సిలర్లు అన్నెపర్తి శేఖర్,మండల పార్టీ అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న, ఉపాధ్యక్షులు కురపాటి సుదర్శన్,మండల ప్రధానకార్యదర్శి బొడ్డు సతీష్, మాజి మండల అధ్యక్షులు పెద్దగోని వెంకన్న,జిల్లా నాయకులు శిరంశెట్టి శ్రీధర్‌బాబు, తేలుకుంట్ల జానయ్య,తేలుకుంట్ల చంద్రశేఖర్,గండూరి నగేష్, ఇరిగి రామన్న, భూతరాజు వెంకన్న, మహిళ మండల అధ్యక్షురాలు పెండ్యాలగీత, ముఖ్య నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రేణుకా ఎల్లమ్మతల్లికి ప్రత్యేక పూజలు

*చిట్యాల రూరల్, డిసెంబర్ 10, ప్రభాతవార్త :*

చిట్యాల మండలంలోని పేరేపల్లి గ్రామానికి చెందిన చిట్యాల మాజీ ఎంపీపీ కొలను సునీత వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ కొలను సతీష్ గౌడ్ స్వగృహంలో మంగళవారం నిర్వహించిన గ్రామదేవత శ్రీశ్రీశ్రీ రేణుకాఎల్లమ్మ తల్లి పండుగలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి హాజరై ఎల్లమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఒగ్గు కళాకారులు కంకణ ధారణ చేసి ఎల్లమ్మ తల్లి ఆశీర్వచనాలు అందజేశారు. ఈసందర్భంగా వారు గ్రామదేవతల ఆశీస్సులతో పాడిపంటలు అభివృద్ధి చెందాలని, ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుంకరి యాదగిరి, జనగాం నర్సింహా, దేవరపల్లి సత్తిరెడ్డి, ముద్దసాని రమణారెడ్డి, కల్లూరి మల్లారెడ్డి, కందాటి రమేష్ రెడ్డి, ఆనగంటి కిరణ్, అంతటి శివకుమార్,



తుమ్మల నాగరాజు రెడ్డి, సుంకరబోయిన నర్సింహా, సిందె ఆంజనేయులు, ఏళ్ల సత్యనారాయణ, అరూరి శ్రీశైలం, నాతి శ్రీనివాస్, దేవిరెడ్డి సుధాకర్ రెడ్డి, మారగోని శివశంకర్, కొయగూర నర్సింహా, పాలెం మల్లేష్, నమ్ముల అనిల్, బాతరాజు రవీందర్, యాకారి నరేందర్, మొహమ్మద్ వాజీద్, బొడిగె సాయికుమార్, శవగోని మురళీ తదితరులు పాల్గొన్నారు.

## హక్కులతో పాటు బాధ్యతలు కూడా నిర్వర్తించాలి

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త*

జాతీయ సేవా పథకం వాలంటీర్లు హక్కులతో పాటు బాధ్యతలను కూడా నిర్వర్తించాలని మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొ.అలువాల రవి సూచించారు.మంగళవారం విశ్వవిద్యాలయంలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ కార్యక్రమాని ఇ ఆయన ముఖ్య అతిధిగా హాజరయి మాట్లాడారు.కాశ్మీర్లో దేశ రక్షణకు సైనికులు ఎలాంటి బాధ్యత వహిస్తారో మానవ హక్కులను పరిరక్షించడానికి జాతయ సేవా పథకం వాలంటీర్లు ఆ రకమైన బాధ్యత వహించాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.ప్రతి పౌరునికి హక్కులతో పాటు బాధ్యతలు ఉంటాయని వాటిని మరిచిపోకూడదని సూచించారు. విశ్వవిద్యాలయం నుండి పౌర సమాజంలోకి వెళ్ళేసరికి వారికి సమాజం




నేర్పే విచిత్రమైన అనుభవాల క్రమంలో క్కులతో పాటు విధులను సక్రమంగా నిర్వహించిదేశ పురోగతిలో భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. వక్తలు సోషల్ వర్క్ డిపార్ట్‌మెంటు అధ్యక్షులు డా॥శ్రీరాం, శ్రావణ్ తదితరులు విలువైన ప్రభావవంతమైన విషయాలను , సూచనలను విద్యార్థులకు అందించారు.ఎంజియు జాతీయ సేవా పథకం సయన్వయకర్త డా॥మద్దిలేటి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ డా॥వెంకట రమణారెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డా॥నీలకంఠం శేఖర్, డా॥స్వప్న, డా॥ఆనంద్, సిబ్బంది హరికిషన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ సాగర్ నీటిని విడుదల చేయాలి

*మునగాల డిసెంబర్ 10 ప్రభాతవార్త*

శ్రీరాంసాగర్ నీటిని మునగాల నడిగూడెం మోతే మండలాలకు చివరి భూముల వరకు నీటిని అందించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం అమరవీరుల స్మారక భవనం నందు చందా చంద్రయ్య అధ్యక్షతనజరిగినది. ఈ సమావేశములో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగర్జున రెడ్డి మాట్లాడుతూ శ్రీరాంసాగర్ నీటిని మునగాల నడిగూడెం మోతే మండలాలకు నీరును అందించాలని శ్రీరామ్ సాగర్ కాలువ పైన షట్టర్లు ఫిట్ చేయించి సంబంధిత అధికారులు పర్యవేక్షణలో నీరును చివరి వరకు అందించాలని. సాగర్ ఎడమ కాలువల లిఫ్టులను ప్రభుత్వమే నడపాలని అన్నారు. స్వామినాథన్ కమిషన్ అమలు చేసి వ్యవసాయాన్ని పండుగగా చేస్తామని చెప్పిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయాన్ని రైతాంగాని ఇబ్బందులు గురి చేస్తున్నారని అన్నారు.అట్లాగే సన్న,దొడ్డు ఏ వొడ్లు పండించాలనేది రైతుల నిర్ణయించుకుంటారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా ధాన్యానికి రూ 500 /లు బోనస్ చెల్లించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, విజయ లక్ష్మి, షేక్ సైదా, మండల కమిటీ సభ్యులు స్టాలిన్ రెడ్డి, వెంకటాద్రి, ఉపేందర్, జ్యోతి, వెంకట కోటమ్మ, నాగయ్య, మల్లారెడ్డి, సైదులు, పిచ్చయ్య, నరసయ్య, కృష్ణారెడ్డి,సతీష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు సీఎం కప్ క్రీడా పోటీలు

*పెద్దవూర, డిసెంబర్ 10 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దవూరలో బుధ వారం ఉదయం 9గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు నిర్వహించ బడునని ఎంపీడీవో ఉమాదేవి తెలిపారు. ఎంపీడీవో కార్యా లయంలో సమావేశం నిర్వహించారు. కబడ్డీ, ఖోఖో, వాలిబాల్ విభాగంలో క్రీడా కారులను సెలక్ట్ చేసి జిల్లా లెవల్‌కు పంపడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలోని ప్రధానోపాధ్యాయలు,సెక్రరటీలు,గ్రామస్థాయిలోని క్రీడా కారులను క్రీడలకు పంపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి తరి రాములు, పిజికల్ డైరెక్టర్ స్థానిక పాఠశాల శివరాం, శోభరాణి, మురళి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపితోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం

*కట్టంగూర్, డిసెంబర్ 10, ప్రభాత వార్త*



తెలంగాణ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని కట్టంగూరు మండల బిజెపి అధ్యక్షులు పప్పు వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని ముత్యాలమ్మ గూడెం, మల్లారం బూత్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బిజెపి బలోపేతానికి ప్రతి పార్టీ కార్యకర్త అంకితభావంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి శక్తికేంద్రం సంస్థగత ఎన్నికల ఆఫీసర్ పాలోజు జలెంద్రాచారి హాజరై నూతన బూత్ కమిటీని ఏర్పాటు చేశారు. 195 బూత్ అధ్యక్షులుగా గంజి ఆంజనేయులు, 196 బూత్ అధ్యక్షులుగా కాడింగు కుమార్ ని 206 బూత్ అధ్యక్షులు పెద్ది గణేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన బూత్ అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో శక్తి కేంద్ర ఇంచార్జ్ కోమటి భాస్కర్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గున్నాల నాగరాజు, నీలం నాగరాజు, బీజేవైఎం మండల అధ్యక్షులు బత్తిని నాగరాజు, చెరుకు నాగరాజు, అంతటి రాజు, నాగ చైతన్య పాల్గొన్నారు.

## నాటు సారాయి తయారీ స్థావరాలపై దాడులు

### ..90 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసిన ఎక్సైజ్ అధికారులు



**మర్రిగూడ,డిసెంబర్10,ప్రభాతవార్త:** అక్రమంగా సారాయి తయారు చేస్తే కఠిన శిక్షలు ఉంటాయని ఎక్సైజ్ సిఐ సైదులు అన్నారు. నాంపల్లి మండల ఎక్సైజ్ పరిధిలో మంగళవారం పలు గ్రామాలలో నాటు సారాయి స్థావరాలపై దాడులు నిర్వహించారు.నాంపల్లి మండలంలోని రాయి కుంట తండా, రాందాస్ తండా,జాన్ తండాలో నాటు సారాయి తయారు చేస్తున్న స్థావరాలపై దాడులు నిర్వహించి 90 లీటర్ల బెల్లం పానకాన్ని ధంసం చేసినట్లు తెలిపారు.ఈ దాడులలో ఎస్ఐ విజయకుమార్,సిబ్బంది అశోక్‌కుమార్, జానీ,నాగేశ్వర్‌రావు,తదితరులు ఉన్నారు.

## ఖోఖో జట్టు ఎంపిక

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త*

ఈ నెల 27 నుండి 31 వరకు తమిళనాడు కేంద్రీయ విద్యాలయం వేదికగా జరుగనున్న అంతర విశ్వవిద్యాలయ ఖోఖో పోటీలకు ఎంజియు జట్టును మంగళవారం ఎంపిక చేసినట్లు ఎంజియు స్పోర్ట్స్ బోర్డు సెక్రటరి డా॥హరీష్ కుమార్ తెలిపారు.ఈ జట్టు పోటీలలో ఎంజియుకు ప్రాతినిధ్యం వహిస్తుందని ఆయన తెలిపారు.కార్యక్రమంలో జాయింట్ సెక్రటరి మురళి, కోఆర్డినేటర్ శ్యాంసుందర్, పీడీలు వై శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నల ఉసురు పోసుకోవద్దు

...మాజి ఎంపిపి తోకల వెంకన్న

**చండూరు రూరల్,డిసెంబర్10,ప్రభాతవార్త:** ఎద్దేడ్చిన యవసం,రైతు ఏడ్చిన రాజ్యం ముందల బడదు అన్న సత్యాన్ని విస్మరించి రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతన ఉసురు పోసుకోవద్దని బిఆర్ఎస్ నాయకులు, మాజి ఎంపిపి తోకల వెంకన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.మంగళవారం చండూరు లోని సన్నవడ్ల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బిఆర్ఎస్ ప్రతినిధి బృందం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే తమ అసమర్థ పాలన వల్ల పండగ లాంటి వ్యవసాయం దండగగా మారి రైతన్నలు విలవిలలాడుతున్నారని, సన్నవడ్లకు 500 బోనస్ పేరుతో మాయ మాటలు చెప్పి పండించిన రైతులకు ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు చేయకుండా కల్లాల వద్దనే ఉంచడంతో అన్నదాతలు అవస్థలు పడుతున్నారని అన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి నేటికీ 300 రోజులు గడిచినా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ రైతులను నిట్ట నిలువునా ముంచే ప్రయత్నం చేస్తున్నదని వారు ఎద్దేవా చేశారు. రోజుకో మోసపూరిత ప్రకటన చేస్తూ రైతు రుణమాఫీలో మోసం,రైతుబంధు ఇవ్వకపోవడం,తుడకు పండించిన పంటను కూడా కొనుగోలు చేయడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. అబద్ధపు మాటలతో పరిపాలన చేస్తున్న ఈ ప్రభుత్వ విధానాలను ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతారని వారు తెలియజేశారు.ఇప్పటికైనా ముఖ్యమంత్రి తన వట్టి మాటలు కట్టిపెట్టి ప్రజల కోసం ప్రజల అవసరాలను తీర్చేవిధంగా ప్రజలకు ఉపయోగపడే పనులు చేపట్టాలని వారు హితవు పలికారు. ఇప్పటికే కురుస్తున్న అకాల వర్షాలకు పంటలు పూర్తిగా నష్టపోయిన అన్నదాతలు అతలాకుతలమవుతుంటే వచ్చిన కొద్దిపాటి పంటను కూడా కొనుగోలు చేయకుండా ఈ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ,ఇకనైనా ప్రభుత్వం ,అధికారులు స్పందించి తడిసిన ధాన్యంతో సహా పూర్తిగా కొనుగోలు చేసి అన్నదాతను ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బొమ్మరబోయిన వెంకన్న,మున్సిపల్ కౌన్సిలర్ అన్నెపర్తి శేఖర్,మాజీ మండల పార్టీ అధ్యక్షులు పెద్దగోని వెంకన్న, బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి బొడ్డు సతీష్, నాయకులు గోపిడి వెంకట్‌రెడ్డివ్వ, పిట్టా వెంకటరమణారెడ్డి,కావలి ప్రసాద్,చిరువెళ్లి నరేష్,స్వామి,హరినాథరావు, తదితరులు పాల్గొన్నారు.






## బిజెపి బూత్ కమిటీ అధ్యక్షుల నియామకం

...159 బూత్ అధ్యక్షులుగా పోలె వెంకటేశ్వర్లు



**మునుగోడు,డిసెంబర్10,ప్రభాతవార్త:** మండలంలోని కల్వకుంట్ల ,ఎల్లగూడెం గ్రామాల్లో బిజెపి పార్టీ బూత్ కమిటీ సమావేశాన్ని జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్‌గౌడ్, కర్నాటి శేఖర్ కంభంపాటి నర్సింహ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 159 బూత్ కమిటీ అధ్యక్షులుగా పోలె వెంకటేశ్వర్లు,145 బూత్ కమిటీ అధ్యక్షులు నందపాటి శంకర్,148 బూత్ కమిటీ అధ్యక్షులుగా దాం లింగస్వామి,153 బూత్ కమిటీ అధ్యక్షులుగా ఈదలకంటి మారయ్య, 156బూత్ కమిటీ అధ్యక్షులుగా పెరుమాండ్ల రాములను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పోలె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బిజెపి పార్టీ సిద్ధాంతాలను శిరసావహిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. బూత్ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల వైఫల్యాలను ప్రజలకు వివరిస్తానన్నారు. రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిజెపి పార్టీ సత్తా చాటు తామన్నారు..ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య,మాజీ సర్పంచ్ పగిళ్ల భిక్షం,నియోజకవర్గ ప్రచార కార్యదర్శి బండారు యాదయ్య, (బొబ్బిలి),దళిత మోర్చా జిల్లా నాయకులు నీరుడు రాజారాం,పందుల నర్సింహ, దళితమోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య,బిజెపి మండల పార్టీ ఉపాధ్యక్షులు ఏర్పుల క్రాంతికుమార్,బిజెపి మండల అధికార ప్రతినిధి మేక మాధవరెడ్డి,ఓబిసి మోర్చా మండల ప్రధాన కార్యదర్శి నెల్లికంటి రమేష్,మండల కార్యవర్గ సభ్యులు అనిల్ చారి, నీరుడు రవివర్మ,మేకల సిద్ధు,వడ్డె పవన్,చెదుబుద్ది రవితేజ,తదితరులు పాల్గొన్నారు

# సిపిఐ వంద వసంతాల ఉత్సవాలను జయప్రదం చేయండి

....పల్లా వెంకట్‌రెడ్డి పిలుపు

**చండూరు,డిసెంబర్10,ప్రభాతవార్త:** ఈ నెల 30వ తేదీన నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానంలో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ 100 వసంతాల ఉత్సవాల బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ పార్టీ జాతీయ సమితి సభ్యులు,మాజి ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం చండూరు మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయం మాదగోని నరసింహ భవన్‌లో జరిగిన మునుగోడు నియోజకవర్గ స్థాయి కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశంకోసం ఎన్నో త్యాగాలు చేసిన ఘనత సిపిఐ పార్టీదని అన్నారు.ఫ్యూడల్ విముక్తికోసం అనేక పోరాటాలు చేసి విజయం సాధించిన చరిత్ర పార్టీకి దక్కిందన్నారు. అలాంటి భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ సభకు అన్ని వర్గాల ప్రజలు తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.మోడి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతాంగ మతోన్మాద వ్యతిరేక విధాలపై ఐక్య ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను యుద్ధ ప్రాతి పదికన పూర్తి చేయాలన్నారు. జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యుడు నలపరాజు రామలింగయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు గురుజ రామచంద్రం, ఆర్.అంజాచారి,,బొల్గూరి నరసింహ, తీర్పారి వెంకటేశ్వర్లు,మండల పార్టీ కార్యదర్శులు నలపరాజు సతీష్ కుమార్,చాపల శ్రీను,ఈదులకంటి భిక్షంరెడ్డి,సుదనబోయిన రమేష్,పల్లె యాదయ్య,బొడ్డు వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.




## రాజీ మార్గమే రాజమార్గం

....జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

..ఎస్ఐ ఎన్ వెంకన్న



**చండూరు,డిసెంబర్10,ప్రభాతవార్త:** చండూరు మున్సిపాలిటీలోగల పోలీస్ స్టేషన్ ఆవరణలో జాతీయ మెగా లోక్ అదాలతత్ కార్యక్రమాన్ని మంగళవారం ఎస్ఐ వెంకన్న నిర్వహించారు. ఈ నెల 14 శనివారం జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్‌లో చిన్న చిన్న కారణాలతో గొడవలు పడి కేసులు పెట్టుకున్నవారు రాజీ పడటానికి ఇదొక మంచి అవకాశం అని ,ఈ అవకాశాన్ని చండూరు మండలంలోని మున్సిపాలిటీలోని చిన్న చిన్న కేసులు ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లిని అవమానపరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం

..తెలంగాణతల్లి చిత్రపటానికి పాలాభిషేకం

...బిఆర్ఎస్ జిల్లా నాయకులు లింగంగౌడ్

**మర్రిగూడ,డిసెంబర్10,ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లిని రూపురేఖలు మార్చి కాంగ్రెస్ ప్రభుత్వం అవమానపరిచిందని బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్ అన్నారు.ప్రభుత్వాలు మారితే తెలంగాణ తల్లుల విగ్రహాలు మారుతారా అని ఆయన అన్నారు.అందుకు ప్రతికూలంగా మంగళవారం తెలంగాణ తల్లి ప్లెక్సీకి మండల బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ తల్లి రూపం ఎప్పుడూ మారదని అన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్ యాదవ్,రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ,సింగిల్ విండో చైర్మన్ పందుల యాదయ్య,సీనియర్ నాయకులు చెరుకు లింగంగౌడ్,రామిడి వెంకటరమనారెడ్డి, ఊరిపక్క నగేష్,మారగోని వెంకటయ్య యాదవ్,గ్రామశాఖ అధ్యక్షుడు రాపోలు యాదగిరి, నాయకులు నున్నావత్ గోపి నాయక్,ఎల్ల శ్రీరామ్,గ్యార నగేష్,పల్లె యాదగిరి, వనమాల మహేష్, ఏర్పుల అంజయ్య, లపంగి భిక్షం,కోనరెడ్డి ప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.



## కనీస వేతనం 18వేలు ఇవ్వాలని డిమాండ్

...ఆశ వర్కర్ల ముందస్తు అరెస్టు



**మునుగోడు,డిసెంబర్10,ప్రభాతవార్త:** కనీస వేతనం 18వేలు ఇవ్వాలని,ఈఎస్ఐ ,పిఎఫ్ కల్పించాలని మండలంలోని ఆశవర్కర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆశ వర్కర్ల సమస్యలపై రాష్ట్ర కమిటీ అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వడంతో మండలంలోని ఆశ వర్కర్లను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ప్రభుత్వం ఆశ వర్కర్లకు ఎలాంటి ఉద్యోగ భద్రత ఇవ్వకుండా వాళ్లను అన్ని రకాలుగా గ్రామాల్లో ఉపయోగించుకుంటున్నారని అన్నారు.రాత్రి పగలు అని తేడా చూడకుండా ఆడబిడ్డల ప్రాణాలకు ,పుట్టబోయే పసికందు ప్రాణాలకు రక్షణగా ఉంటూ ఒక మంత్రసానిగా గ్రామాల్లో పని చేస్తున్నామని అన్నారు. తమ సేవలు,హక్కులను, సమస్యలను చెప్పుకోనివ్వకుండా ప్రభుత్వం అడ్డుకోవడం చాలా దుర్మార్గమైన దుశ్చర్య అన్నారు.ఆశా కార్యకర్తల ప్రసుతం ఉన్న వేతనాలు 9వేలను మేనిఫెస్టోలో పెట్టిన విదంగా అధికారం లోకి రాగానే 18వేలు ఇస్తామని ఇవ్వకపోడంపై మండిపడ్డారు. ఇచ్చిన హామీలను అమలు చేసేంతవరకు పోరాటం నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలంలోని ఆశా కార్యకర్తలు,తదితరులు ఉన్నారు.

## మండల స్థాయి సిఎం కప్ క్రీడా పోటీలు

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త**ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా నార్కట్‌పల్లి మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను ఈ నెల 11, 12 తేదీలలో మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడాంశాలలో పోటీలు నిర్వహిస్తున్నట్లు పిడి టి.శంభులింగం ఒక ప్రకటనలో తెలిపారు.పోటీలలో పాల్గొనదలచిన వారు సొంత గ్రామం నుండి టీంను తీసుకునిరావాలని, ప్రతి క్రీడాకారుడు వారి వారి సొంత గ్రామం నుండే పోటీ చేయాలని, ఇందుకు సంబంధించి ఆధార్ కార్డు మరియు వయసు ధృవీకరణ పత్రాలను తప్పక తీసుకుని రావాలని తెలిపారు.మరిన్ని వివరాలకు చరవాణి సంఖ్య 9032199747పై సంప్రదించాలని తెలిపారు.

# ఆశా వర్కర్ల పై దాడి హేయమైన చర్య

**ఆశా వర్కర్ల న్యాయపరమైన డిమాండ్డైన జీతం 18000/ లకు తక్షణమే పెంచాలి**

**తీళిగిగే రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఆశాల సంఘం నల్లగొండ జిల్లా గౌరవ అధ్యక్షులు సిలివేరు ప్రభాకర్**



**నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 10** ఈరోజు నకిరేకల్ లో తీళిగిగే ఆశా ల సంఘం నల్లగొండ జిల్లా అద్యక్షురాలు సింగం రేణుక ఆద్వర్యంలో ఆశా వర్కర్ల వేతనాలు 18000/ లకు పెంచాలని, నిన్న కోఠి, హైదరాబాద్ నందు జీతాలు ఇతర డిమాండ్ లపై శాంతియుతంగా చేస్తున్న నిరసన ప్రదర్శనలపై జరిగిన పోలీసుల దమనకాండనను నిరసిస్తూ నిరసన ప్రదర్శన చేయడం జరిగింది. అదేవిధంగా తమకు వేతనాలు 18000/ వేల కు పెంచాలని శాంత యుతంగా హైదరాబాద్ కోఠి మెడికల్ డైరెక్టట్ ముందు శాంతియుతంగా ఆందోళన చేస్తున్న ఆశాల పై మహిళలు అని చూడ కుండా మగ పోలీసులు చీరలు లాగుతూ ఆశాలపై చేతులు వేస్తూ, తీళిగిగే రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు ని, నారాయణ ని, మారయ్య ని, ఆశాల సంఘం రాష్ట్ర అద్యక్షురాలు సంతోష ని, ఆశాల సంఘం నల్లగొండ జిల్లా అద్యక్షురాలు సింగం రేణుక ని ఇతర నాయకులతో పాటు ఆశాలను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తు న్నామని, గాయపడిన వారికి ప్రభుత్వం తరపున వైద్య సహాయం అందించాలని ఆశా యూనియన్ నల్లగొండ జిల్లా గౌరవ అధ్యక్షులు తీళిగిగే రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిలివేరు ప్రభాకర్ అన్నారు.ఆలాగుననే ఎన్నికల మ్యానిఫెస్టో లో 18000/ వేల వేతనం ఇస్తామని చెప్పారని, ఇచ్చిన హామీనీ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అమలు చేయాలని డిమాండ్ తో అసెంబ్లీ సమావేశంలో నిర్ణయం చేయాలని కోరుతూ శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిని అక్రమంగా అరెస్ట్ చేయడం ప్రభుత్వం ఆశాల ఎడల కఠినంగా వ్యవహారించడం హెయమైన చర్య అని అన్నారు. ప్రభుత్వం అధికారం లోకి వచ్చి సంవత్సరం పూర్తి అయినా అన్నీ రంగాల కార్మికులు అంగన్వాడీలు, మున్సిపల్ కార్మికులు, తివిలీ లు ఫిల్డ్ అసిస్టెంట్స్, మధ్యాహన్న భోజన కార్మికులు అన్ని రంగాల కార్మికులు వెయ్యి కండ్ల తో ఎదురు చూస్తున్నారని, పని భారం పెరిగిందని వేతనం మాత్రము నేతి బీరకాయ లో నేతి అనే చందగా అందని ద్రాక్ష లా ఉందని కార్మికులు అను కుంటున్నారని అన్నారు. తక్షణమే వేతనాలు పెంచి సమస్యలు పరిష్కారం చేయాలనీ లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ శిబీది అద్యక్షురాలు దీ. పద్మ, శిబీది ఉపాధ్యక్షురాలు శీరీ సుల్తానా, కార్యదర్శి చెవుగోని ఇందిర, సహాయ కార్యదర్శి ఏశబోయిన హైమావతి, జిల్లా ఇందిర, బండారు జ్యోతి, కొండ పద్మ, కొండ అనసూర్య, ఎ. సత్యవతి, కొండ విజయలక్ష్మి, డి. వరమ్మ, రేణుక, స్వప్న, జి.సబిత, విజయలక్ష్మి, వి. సుజాత తదితరులు పాల్గొన్నారు.




## లండన్ పర్యటన ముగించుకుని వచ్చిన ఎమ్మెల్యే వేముల తనయుడు విపుల్

*చిట్యాల రూరల్, డిసెంబర్ 10, ప్రభాతవార్త :*



లండన్ విదేశీ పర్యటన విజయవంతంగా ముగించుకుని మంగళవారం స్వదేశానికి తిరిగి వచ్చిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తనయుడు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు వేముల విపుల్ కు శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో నకిరేకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, వెలిమినేడు పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకుడు ఉగ్గిడి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుగుడు రవి యాదవ్, నార్కట్ పల్లి, కేతేపల్లి, రామన్నపేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జిల్లా పృథ్వీ, మున్నా అశోక్ యాదవ్, బట్టె సంతోష్ కుమార్, చిట్యాల మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పానుగుల్ల శివ, నాయకులు ఆవుల సుందర్, కొసనం అశోక్, బంగి మహేష్, రెముడాల నర్సింహ్మా, అభినయ్, సామిడి సాయికృష్ణారెడ్డి, జక్కలి రాజు, మర్రి శేఖర్, మేడబోయిన సురేష్, చీమల సతీష్, రూపని అజిత్, మేడబోయిన సిద్దు, ఫణీ, తరుణ్, ఎండీ అఖిల్, నాగరాజు, రియాజ్, శిగ శంకర్, సాయితేజ, ఆదర్ష్, సుజీత్, మేడి మనోజ్, అఫ్రోజ్, గద్దపాటి గణేష్, చింత రఘు, శనిగారపు గణేష్, చిన్నపాక చందు, మోరాజ్ సురేష్, శ్యాంసుందర్ రెడ్డి, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం, దేవాలయ భూములను సర్వే చేసిన అధికారులు

*చిట్యాల రూరల్, డిసెంబర్ 10, ప్రభాతవార్త :*



చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ పరిధిలోని శ్రీతిరుమలనాథ స్వామి ఆలయ భూములతో పాటు ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నాయని ఆ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు ఇటీవల జిల్లా కలెక్టర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, తహసీల్దార్ కు వినతిపత్రాలు అందజేశారు. ఈనేపథ్యంలో మంగళవారం ఆలయ, ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారులు సర్వే చేశారు. ప్రభుత్వ భూములు, తిరుమలనాథ స్వామి ఆలయానికి చెందిన 199, 200 సర్వే నెంబర్లలోని భూములను మండల సర్వేయర్ రజనీకాంత్ దేవాదాయ, ధర్మదాయ శాఖ డివిజనల్ ఇన్స్పెక్టర్ బి. సుమతీ, ఈవో అంబటి నాగిరెడ్డిల సమక్షంలో డిజిటల్ సర్వేను చేశారు. తుది నివేదికను త్వరలో రెవెన్యూ అధికారులకు అందజేసి హద్దులను నిర్ణయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ పొట్లపల్లి చిన్నస్వామి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్, బీజేపీ మండల అధ్యక్షుడు పొట్లపల్లి నర్సింహ్మ గౌడ్, గ్రామస్తులు మాచర్ల యాదగిరి, ఏర్పుల దామోదర్, ఏర్పుల రాకేష్, ఏర్పుల యాదయ్య, మోర రాములు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 16 కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం సర్వసభ్య సమావేశం

**నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 10** నకిరేకల్ కల్లు గీత పారిశ్రామి క సహకార సంఘం సర్వ సభ్య సమావేశం తేది 17 .12 24 మంగళవారం ఉదయం 11 గంటలకు తాటికల్ రోడ్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి దగ్గర గల మన సంఘం భవనం లో నిర్వహించబడును. ఇట్టి సమావేశం ముఖ్య ఉద్దేశం మన సొసైటీ ఎన్నికల గురించి మరియు సొసైటీ లో సభ్యత్వం కలిగి వున్న ప్రతి సభ్యుడు లేటెస్ట్ పాస్ ఫోటో తీసుకొని రావాలి. సొసైటీ ఎన్నికలకు అయ్యే ఖర్చులు మన సభ్యులే భరించ వలసి వున్నదని జిల్లా ఎక్సైజ్ అధికారి మన సంఘం అధ్యక్షులు వారికి లేఖలు పంపినందున ఇట్టి దానిపై కూడా చర్చించి నిర్ణయం తీసుకుందామని తెలియ చేయు చున్నాము. మరియు ఈ సమావేశం నకు జిల్లా కో ఆపరేటివ్ ఇన్స్ పెక్టర్ నకిరేకల్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్ పెక్టర్ కూడా హాజరవుతున్నారు. కావున మన కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం లో సభ్యత్వం కలిగి వున్న ప్రతి సభ్యుడు తప్పని సరిగా హాజరు కాగలరనికోరుతున్నాము . ఇట్లు. కొండ జానయ్య గౌడ్, అద్యక్షులు పి ఐ సి మరియు సభ్యులు కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం. నకిరేకల్

## రైతులందరికి రుణమాఫీ చేయాలి

*కేతేపల్లి, డిసెంబర్ 10, ప్రభాతవార్త:*



అర్హులందరికీ రుణమాఫీ అందేలా ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ రుణమాఫీ గురించి గొప్పలు చెప్పుకుటుందని రైతులందరికీ రుణమాఫీ కాలేదని వారిచ్చిన వాగ్ధానం మేరకు అందరికీ రుణమాఫీ వెంటనే అందించాలని కేతేపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు వంటల చేతన్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేతేపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ అధికారికి కలిసిన నాయకులు కార్యకర్తలు రైతులకు అందించిన రుణమాఫీ గురించి మండల వ్యవసాయ అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మండలంలో 13వేల రైతుల కుటుంబాలు ఉండగా నాలుగో విడత రుణమాఫీ భాగంగా 4018 కుటుంబాలకు మాత్రమే అందినదని కొందరికి రుణమాఫీ వచ్చిందని మరికొంత మందికి రాలేదనే రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గత ఆరు నెలలుగా రుణమాఫీ గురించి ఎటువంటి క్రైటీరియాని పాటించారు అని ప్రభుత్వ అధికారులకు అర్థం కావడం లేదని అన్నారు. యుద్ద ప్రాతిపదికన రైతులందరికి రూ. 2లక్షల వరకు రుణమాఫీ అందించేలా అధికారులు మరియు ప్రజా ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నోముల శంకర్ యాదవ్, లింగంపల్లి సతీష్ కుమార్, మేడబోయిన రాజు, మట్టిపల్లి నాగరాజు, పోకల సైదులు నాయకులు, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్లయ్య దశదిన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే వేముల వీరేశం



**నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 10** నకిరేకల్ మండలం కడపర్తి గ్రామానికి చెందిన యాతాకుల యల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి దశదిన కర్మకు హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన., నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

## ఆశ వర్కర్ల ముందస్తు అరెస్టు

*చిట్యాల, డిసెంబర్ 10, ప్రభాతవార్త*



పెండింగ్ లో ఉన్నటువంటి బిల్లులను మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లకుండా ఆశా వర్కర్లను ముందస్తుగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీస్ స్టేషన్లో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్టా నగేష్ సంఘీభావం తెలిపి మాట్లాడుతూ చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లకుండా ముందస్తుగా అరెస్టు చేయడం తగదన్నారు. ప్రభుత్వాలుఆశా వర్కర్లచే వెట్టిచాకిరి చేయిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు చికిలంమెట్ల అశోక్, సిపియం నాయకులు అవిశెట్టి శంకరయ్య, జిట్టా సరోజ, ఆశా వర్కర్లు జయమ్మ, సైదమ్మ, పుష్పలత, అండాలు, శోభ, పద్మ, లత, అలివేలు, నీరజ, జయలక్ష్మి, యాదమ్మ తదితరులున్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం

### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**కట్టంగూర్, డిసెంబర్ 10, ప్రభాతవార్త** ముఖ్యమంత్రి సహాయనిధిపతం నిరుపేద కుటుంబాల పారుల వరమని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. మంగళవారం ఆయన నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కట్టంగూర్ మండలానికి చెందిన 84 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 26 లక్షల, 26 వేల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిరుపేద కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ ఏడాది కాలంలో 4 కోట్ల 13 లక్షల 13 వేల ముఖ్యమంత్రి సహాయ నిధి పంపిణీ చేశామని, రూ.4 కోట్ల 25 లక్షలు యేల్.ఓ.సి. కాపీలను లు ఇప్పించామని వీరేశం వివరించారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య, మాజీ జడ్పీటీసీలు మాద యాదగిరి,



సుంకరబోయిన నర్సింహ, మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అయితగోని నారాయణ గౌడ్, పెద్ది యాదగిరి, మిట్టపల్లి శివ శంకర్, మరి రాజరత్నం, రెడ్డిపల్లి వీరస్వామి, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అందుగుల ముత్యాలు మృతి బాధాకరం

### ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్..



**కొండ మల్లె పల్లి ప్రభాత వార్త** డిసెంబర్ 10 కొండమల్లేపల్లి మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ మరియు కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ జిల్లా నాయకులు అందుగుల ముత్యాలు గత కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాధానికి గురై నల్లగొండలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారు జామున తుది శ్వాస విడిచారు..విషయం తెలుసుకున్న దేవరకొండ నియోజకవర్గం శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ గారు కొండమల్లేపల్లి పట్టణంలోని అంబేద్కర్ నగర్ లో గల వారి నివాసంలో భౌతిక దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.. అనంతరం వారు మాట్లాడుతూ కొండమల్లేపల్లి పట్టణం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఉండి నిస్వార్థంగా ఎన్నో అభివృద్ధి పనులు చేసాడని అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషించాడని తెలిపారు..వారి కుటుంబానికి అన్ని విధాల తోడుగా ఉంటామని హామీ ఇచ్చారు....ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎమ్. ఏ సిరాజ్ ఖాన్, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎమ్. ఏ కైజర్ ఖాన్,బంజారా సంఘం మండల అధ్యక్షులు రామావత్ లాలు నాయక్,మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, ఎస్సి సెల్ నాయకులు అందుగుల లింగయ్య, వస్కుల బక్కులు,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మూడావత్ మంగ్యా నాయక్, కోట్ల జగదీశ్ పటేల్,మాజీ సర్పంచ్ రామావత్ రవి నాయక్,నీలం శ్రీనివాస్ పందుల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ తీరే వేరు

### పేద ప్రజలను ఆదుకుంటూ..

### సేవా మార్గంలో ఆపదలో ఆదుకునేందుకు తమ వంతుగా కృషి

**దేవరకొండ, ప్రభాతవార్త, డిసెంబర్ 10:** అనేక సంఘాలు వారి హక్కుల కోసం వారి డిమాండ్లను పరిష్కరించుకునేందుకు ఏర్పాటు అవుతుంటాయి. సమాజ సేవలో మేము భాగస్వామంగా ఉంటామని ముందుకు వచ్చే సంస్థలు, సంఘాలు చాలా తక్కువగా ఉంటాయి. హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ మాత్రం దేవరకొండ నియోజకవర్గం లో ఓ ప్రత్యేక గుర్తింపును పొందింది.అందులో ఉన్న సభ్యులందరూ సేవాభావం కలిగిన వ్యక్తులు కావడం సంతోషకరం. ఎంతోమంది ఆలోచనలు ఇస్తారు కానీ విభిన్నంగా ఈ అసో సియేషన్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తుంది. ఆపదలో ఆదుకుంటుంది. సహాయం కోరితే సరే స్పందించి ఎలాగైనా కొంత సమయం తీసుకుని కష్టాలలో ఉన్న కుటుంబాలను తమ వంతుగా ఆదుకుంటారు. ఇదే తరహాలో మంగళవారం దేవరకొండ పట్టణంలోని జంగాల కాలనీకి చెందిన ఓ నిరుపేద కుటుంబానికి హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ. 15000 ఆర్థిక సహాయం చేశారు. బిక్షపతి, శ్రీశైలమ్మ అన్నా చెల్లెలు వీరిద్దరికి పుట్టుకతోనే కళ్ళు కనిపించవు. తండ్రి మరణించాడు, తల్లి వికలాంగురాలు సొంత ఇల్లు కూడా లేదు, ఖాళీ స్థలంలో గుడిసె వేసుకొని ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ డబ్బులతోనే జీవనం సాగిస్తుంటారు. కొన్ని సంవత్సరాలుగా శ్రీశైలమ్మ ఫిడ్స్ వ్యాధితో బాధపడుతూ ఒకపక్క వైద్యం,



మరో పక్క కుటుంబ పోషణ ఆర్థికంగా నానా ఇబ్బందులు పడుతున్నారు. చివరకు హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ సభ్యులను సంప్రదించి తన బాధను చెప్పుకున్నారు. కొంత సమయం ఇచ్చిన అసోసియేషన్ సభ్యులు ఆర్థికంగా తన సహాయాన్ని అందజేశారు. అనంతరం వారిచేత ఒక మొక్కను కూడా నాటించారు. కష్టాలలో ఉన్న తమ కుటుంబాన్ని ఆదుకున్న హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ సభ్యులందరికీ రుణపడి ఉంటామని బిక్షపతి, శ్రీశైలమ్మ కృతజ్ఞతలు తెలిపారు, ఆపదలో ఆదుకునేందుకు తమ వంతుగా కృషి చేస్తున్నామని, నిరుపేద కుటుంబాలకు తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో సాయం అందిస్తామని ఈ సందర్భంగా కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అన్వేష్, నరేష్, రిషి, శ్రీను, మనిదీప్, అజయ్, అంజి , సుమన్ శివ ఉన్నారు,

# కట్టంగూర్ లో షీటీం అవగాహన సదస్సు

**కట్టంగూర్, డిసెంబర్ 10, ప్రభాతవార్త** కట్టంగూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలయందు మంగళవారం జిల్లా షీటీం బృందం విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి అంబటి అంజయ్య అధ్యక్షతన కట్టంగూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఎం.రవీందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్న సదస్సులో నల్లగొండ షీటీం ఎస్సై ఎస్.విజయలక్ష్మి ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ నర్సింహా విద్యార్థులకు షిటీమ్ ఎలా రక్షణ కల్పిస్తుందో, హెల్ప్ లైన్ నెంబరును విద్యార్థులు ఎలా సద్వినియోగం చేసుకోవాలో వివరించారు. నల్లగొండ జిల్లా భరోసా కేంద్రం కోఆర్డినేటర్ జి. నళిని బాధిత బాలికలకు కల్పించే భద్రతను వివరించారు. చంద్రశేఖర్ కళాబృందంచే బాల్యవివాహాల నివారణ, సైబర్ నేరాలపట్ల అవగాహన, గంజాయి డ్రగ్స్ వల్ల జరిగే అనర్థాలను గేయాల రూపంలో విద్యార్థులను ఆకట్టుకునేలా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు కొంక ఆంథోనీ, ఉపాధ్యాయ్యినీ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.







# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### ...భవాని పవన్‌కుమార్



**చింతపల్లి,డిసెంబర్10,ప్రభాతవార్త:** ప్రజలు ఉచిత వైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని మాజి ఎంపిపి కొండూరు భవాని పవన్ కుమార్ అన్నారు.గోడకొండ్ల గ్రామ పంచాయతీ ఆవరణలో పద్మావతి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించారు.సుమారు 300మంది వైద్య సేవలు పొందినట్లు తెలిపారు.ఉచిత వైద్య శిభిరంలో వైద్య సేవలు అందుకున్నవారికి 3నెలల వరకు ఉచితంగా ఓపి సేవలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భవాని పవన్ కుమార్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్యశిభిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవానలి అన్నారు.వైద్య శిభిరాల ద్వారా ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ అంగిరేకుల గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాస భాస్కర్,గ్యార పోశయ్య, డాక్టర్లు రమేష్,గణేష్,హుస్సేన్,ఇంచార్జ్ శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేష్, ఓంకార్, రాజు,కృష్ణ,శివ,శ్రీనివాస్,హాస్పిటల్ సిబ్బంది,తదితరులు ఉన్నారు.

# లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### ....ఎస్ఐ యాదయ్య



**చింతపల్లి,డిసెంబర్10,ప్రభాతవార్త:** ఈ నెల 14 శనివారం దేవరకొండ కోర్టులో నిర్వహించే లోక్ అదాలత్‌ను చింతపల్లి మండల ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని ఎస్ఐ యాదయ్య సూచించారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ మెగా అదాలత్‌ను జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు దేవరకొండ నందు శనివాంర నిర్వహించబడుతుందన్నారు. కక్షదారులందరూ రాజీపడదగిన కేసులలో రాజీ పడవలసిందిగా సుప్రీం కోర్టు చెబుతున్నందున రాజీ మార్గమే రాజమార్గం కనుక ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

# కట్టంగూర్ లో ఆశ వర్కర్ల ముందస్తు అరెస్టు

**కట్టంగూర్, డిసెంబర్ 10, ప్రభాతవార్త**



చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్తున్న మండలంలోని ఆశా కార్యకర్తలను మంగళవారం కట్టంగూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఎం. రవీందర్ ఆధ్వర్యంలో అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల సంఘం నాయకురాలు చౌగోని ధనలక్ష్మి, అబ్బగోని సంతోష, పొడిచేటి సునీత లు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చలో అసెంబ్లీకి వెళ్తున్న ఆశా వర్కర్ల అరెస్టు చేయడం దారుణం అన్నారు. తెలంగాణలోని ప్రభుత్వం తక్షణమే ఆశా వర్కర్ల న్యాయపరమైన డిమాండైన జీతం రూ. 18వేలకుతక్షణమే పెంచాలని డిమాండ్ చేశారు.

# బహిరంగ సభను జయప్రదం చేయాలి

***బీబీనగర్ డిసెంబర్ 10, ప్రభాతవార్త:***

సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ చౌటుప్పల్ లో ఈనెల 15 16 17 తేదీలలో జరిగే సిపిఎం పార్టీ,జిల్లా బహిరంగ సభను జయప్రదం చేయాలని మండల కేంద్రంలో బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాసు పాల్గొని మాట్లాడుతూ జిల్లా ఆవిర్భవించి ఎనిమిది ఏళ్లయిన అనేక ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని దశాబ్దాలుగా సమస్యలు పెండింగ్ ఉన్నాయని, వ్యవసాయమే జీవనాధారమైన చిన్న సన్నకారు మధ్యతరగతి రైతాంగము సరైన సాగునీటి వసతి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నీళ్ల లేక వందల ఎకరాల భూములు బీడులుగా మారిపోయాయని అన్నారు. జిల్లాలో నేలకొల్పిన ఎయిమ్స్ వైద్యశాల పూర్తిస్థాయి వైద్యాన్ని అందించలేకపోతున్నాయని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వము అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం అయినా ఆరు గ్యారెంటీ లఅమలులో విఫలమైనదని ఆరు గ్యారంటీలు అమలు చేయాలని సిపిఎం పార్టీగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వము అధికారంలోకి వచ్చి10 సంవత్సరాలు అవుతున్న కార్మికులని కర్షకులని రైతులని అనేక కొత్త చట్టాలు తెచ్చి ఆందోళనకు గురి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు వవల్దాసు సతీష్, సయ్యద్ ఉమర్, నాయకులు మంద కిరణ్ కుమార్, మాదారం శివకుమార్, వవల్దాసు హరికృష్ణ, శ్రావణ్ కుమార్, కుమ్మరి రాజు, లోకదాస్ పవన్, గడ్డం వెంకటేష్, బండారి భగత్ తదితరులు పాల్గొన్నారు.



## చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

***రామన్నపేట, డిసెంబర్ 10 ప్రభాతవార్త***

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికై గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల 13న ఇందిరా పార్క్ లో నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గొరిగ సోములు, గ్రామపంచాయతీ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి నకిరేకంటే రాము లు పిలుపునిచ్చారు. మంగళవారం సి ఐ టి యు కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, కార్మికులకు ఉరితాడుగా ఉన్న మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని అలాగే కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ కల్పించి రెండో పీ ఆర్ సి అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఆరోగ్య భద్రత కల్పించాలని ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని అసెంబ్లీ సమావేశాల సందర్భంగా పంచాయతీ కార్మికులకు స్పష్టమైన హామీని ఇవ్వకుంటే ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈఐటియు జిల్లా కమిటీ సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం, గ్రామపంచాయతీ యూనియన్ మండలాధ్యక్షుడు గాదె ఎల్లయ్య సాలయ్య తదితరులు పాల్గొన్నారు




## విద్యార్థులు పోటీపడి రాణించాలి.

***మోత్కూర్ డిసెంబర్ 10 ప్రభాతవార్త.***

విద్యార్థిని విద్యార్థులు పోటీపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని భారతి ఎడ్యుకేషన్ ట్రస్ట్ అధ్యక్షులు కే దామోదర్ రాయుడు అన్నారు మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోత్కూర్ 2023 24 సంవత్సరంలో ప్రతిభ కనబరిచిన ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో మెరిట్ స్కాలర్షిప్ల అందజేశారుఈ కార్యక్రమంలో భారతి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అధ్యక్షులు శ్రీ కె.దామోదర్ రాయుడు మాట్లాడుతూ విద్యార్థులు తాము పాఠశాల కు అందజేస్తున్న వసతులు వినియోగించుకొని పోటీ పడి చదివి మంచి ఫలితాలు ఈ సంవత్సరం సాధించాలి అని కోరారు.పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు శ్రీ పోచం నారాయణ,ప్రధానకార్యదర్శి శ్రీ జి.సోమనర్సయ్య,కో ఆర్డినేటర్ శ్రీ యం సోమయ్య, ప్రధానోపాధ్యాయులు యం.ఇ.వొ. శ్రీ తీపిరెడ్డి గోపాల్ రెడ్డి ముఖ్య అతిథులు శ్రీ కె.చక్రధర్ రావు శ్రీ యం. నరహరి శాస్త్రి, మోత్కూరు పురపాలిక చైర్ పర్సన్ శ్రీమతి కవితా లక్ష్మి నరసింహా రెడ్డి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు శ్రీ జి.లక్ష్మినర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీ బయ్యని పిచ్చయ్య పూర్వవిద్యార్థులు శ్రీ సురేశ్, అవిలిమల్లు, బిజెపి పట్టణ అధ్యక్షులు శ్రీ పోచం సోమయ్య, ఉపాధ్యాయులు డి. అరవిందరాయుడు, డి. వేంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.అంతకు ముందు పలువురు పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చి పాఠశాల వసతుల కల్పనకు తమకు తోచిన సహాయం ప్రకటించారు ఉపాధ్యాయులు శ్రీ ఎ. వేంకటాచారి వందన సమర్పణ చేశారు




## గ్రామాల నుండి మండలం దాకా క్రీడల పండుగ

***వలిగొండ డిసెంబర్ 10 ప్రభాతవార్త :***

కొన్ని ఏళ్ల తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల సందడి నెలకొంది. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు చీఫ్ మినిస్టర్స్ క్లబ్ 2024 పేరిట క్రీడా పండుగకు శ్రీకారం చుట్టారు. వలిగొండ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామ, మండల స్థాయి క్రీడలు ఈనెల 10,11, 12 మూడు రోజులపాటు జరిగే క్రీడలను మంగళవారం జిల్లా క్రీడల అధికారి ధనుంజయ, తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో జితేందర్ రెడ్డి, ఎంఈఓ భాస్కర్, ఎస్ఐ యుగంధర్ గౌడ్ లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడా శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన చీఫ్ మినిస్టర్ కప్ పోటీలలో గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులకు అంది వచ్చిన అవకాశం గా మారిందని అన్నారు. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహణకు నిధులు కూడా మంజూరు చేశారని అన్నారు. అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో గెలుపొంది గ్రామానికి, మండలానికి కీర్తి ప్రతిష్టలు సంపాదించి పెట్టాలని క్రీడాకాలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పీడీలు స్వామి రాజ్,చండీప్రసాద్,మల్లేశం, పి ఈ టి లు రాంప్రసాద్, మాధవి ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# భువనగిరి



## తెలంగాణ తల్లిని మార్చడం సరికాదు

***అడ్డగూడూరు, డిసెంబర్ 10 ప్రభాత వార్త:***

తెలంగాణ కవులు,కళాకారులు, మేధావులతో ఉద్యమ నేత, మాజీ సీఎం కేసీఆర్ చర్చించి చక్కటి రూపురేఖలతో తెలంగాణ తల్లి ఏర్పాటు చేస్తే పదేళ్ల తర్వాత అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ తల్లిని మార్చడం సరైనది కాదని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కోమ్మిడి ప్రభాకర్ రెడ్డి అన్నారు. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహ రూపాన్ని మార్చి కొత్తగా మరో రూపాన్ని రూపొందించి ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ భారాసా మండల పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని అప్పటి తెలంగాణ తల్లి విగ్రహానికి పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మోత్కూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొణతం యాకోబ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారిద్దరూ మాట్లాడుతూ రాష్ట్ర సచివాలయం ముందు ఏర్పాటు చేసింది తెలంగాణ తల్లి విగ్రహం కాదని అది సోనియాగాంధీ విగ్రహంలా ఉందని ఆరోపించారు. పేర్లు, విగ్రహాలు మార్చే పని కాకుండా ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన ఆరోగ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మార్పు పేరుతో విగ్రహాలు, పేర్లను మారుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ అధిష్టానం సీఎం కుర్చీ నుంచి తొలగించడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, మోత్కూరు మండల పార్టీ అధ్యక్షులు పొన్నాబోయిన రమేష్, సింగిల్ విండో డైరెక్టర్ పోగుల నర్సిరెడ్డి, టౌన్ అధ్యక్షుడు నాగులపెల్లి దేవగిరి, బీఆర్ఎస్ నాయకులు పూలపెల్లి జనార్ధన్ రెడ్డి, గజ్జెల్లి రవి, గూడెపు, మర్రి అనిల్, సెక్రేటరి మల్లేష్ , మందుల కిరణ్, పయ్యావుల రమేష్, గూడెపు నరేష్ , దర్శనాల మహేందర్, తోట భాస్కర్ రెడ్డి, అయోధ్య పరుశరాములు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

***గుండాల, డిసెంబర్ 10 ప్రభాతవార్త:***

బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం గుండాల మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా,మాజీ జెడ్పిటిసి మందడి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.తెలంగాణ ఉద్యమ ఆకాంక్షను నెరవేరుస్తూ ఎన్నో పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన ఈ తెలంగాణ తల్లి రూపాన్ని ప్రతి తెలంగాణ పౌరుడు గుండెల్లో ముద్రించి ఉన్నదని, నేడు అధికారం మారినంత మాత్రాన తెలంగాణ తల్లి విగ్రహాన్ని మారిస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని, ప్రతి గడపకు ఈ తెలంగాణ తల్లి గుండెల్లో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అట్ల రంజిత్ రెడ్డి, కొమ్మ గళ్ళ దయాకర్, నగేష్, జటంగి రాజు, వంగూరి అనిల్, ఎండి .నవాజ్, వై.రాఘవులు ,నాగేల్లి రమేష్ ,వేణుగోపాల్ రెడ్డి, బాలమల్లు టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# కాల్చకండి..కలియుదున్నండి..కాలుష్యాన్ని నియంత్రించండి

**-జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్‌కుమార్**

*మిర్యాలగూడ, డిసెంబర్ 10 ప్రభాతవార్త*

వరి కొయ్యలను కాల్చకుండా కలియ దున్నడంతో కాలుష్య నియంత్రణతో పాటు భూమికి అనేక పోషకాల మొక్కలకు అందుతాయని జిల్లా వ్యవసాయాధికారి పాల్వాయి శ్రవణ్‌కుమార్ అన్నారు. మంగళవారం మిర్యాలగూడ నియోజకవర్గంలోని దామరచర్ల మండలంలోని దిలావర్‌పూర్ గ్రామంలోపంట పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి కొయ్యలను కాల్చకూడదని, దాని ద్వారా భూమిలో ఉండే ఉపయోగకర సూక్ష్మజీవులు,మిత పురుగులు వానపాములు చనిపోవడంతో పాటు స్థూల సూక్ష్మ పోషకాలు నశిస్తాయన్నారు. వరి కొయ్యలు కాల్చకుండా ఉంటే నేల వాయు కాలుష్యం తగ్గి ఆరోగ్యకరమైన పంటలు పండుతాయన్నారు. రైతులు డిఏపికి బదులుగా సూటి ఎరువులైన సింగిల్ సూపర్ పాస్ఫేట్, నానో డిఏపి భాస్వరాన్ని కలిగించే బ్యాక్టీరియా వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణాధికారి



అజ్మీరా సైదులునాయక్, రైతులు రాజేష్‌రెడ్డి, నాగిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.అదే విధంగా మండలంలోని పలు విత్తన, ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువులుఈపాస్ మిషన్ ద్వారానే విక్రయించాలని ప్రస్తుత యాసంగి సీజన్‌కు అవసరమైన ఎరువుల నిల్వలు సరిపడా జిల్లా వ్యాప్తంగా అందుబాటులో ఉన్నాయన్నారు.


## మాడుగులపల్లి మండలం లో కొనసాగుతున్న పశుగణన

*మాడుగులపల్లి డిసెంబర్ 10 ప్రభాత వార్త :*

మాడుగులపల్లి మండలం లోని, ప్రభుత్వ పశు వైద్యశాల ఆధ్వర్యంలో,, మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాలలో, డిసెంబర్ 11వ తారీఖు వరకు (పి పి ఆర్) నాచు రోగం, ఉన్న పశువులకు టీ కా లు, వేస్తూనే, 21వ, అ ఖిల భారత పశుగణన లో భాగంగా, అక్టోబర్ 25 తారీఖు నుండి ఫిబ్రవరి 2025 వరకు పశుగణన ను నిర్వహిస్తున్న ట్లు, ప్రతి రోజు పని దినాలలో, ఉదయం నుంచి మధ్యాహం వరకు ఆసుపత్రి లో విధులు నిర్వహించి, మధ్యాహ్నం నుంచి సాయంత్రం 5ఘంటల వరకు సర్వే ను నిర్వహిస్తున్నందున, అత్యవసరమైతే, రైతులు ఈ నెంబర్ కు, 9704516936 ఫోన్ చేయాల్సిందిగా మాడుగులపల్లి మండల పశు వైద్యాధికారి వినయ్ కుమార్ తెలిపారు.

## సీఎం కప్ క్రీడల సన్నాహక సమావేశం.

*త్రిపురారం. ప్రభాతవార్త:*



మండల స్థాయిలో ఈనెల 11, 12 తేదీలలో నిర్వహించనున్న మండల స్థాయి సీఎం కప్ క్రీడల నిర్వహణపై స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి ఉన్నత పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు, పిఈటిలతో సన్నాహ క మంగళవారంసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 11 గంటలకు కబడ్డీ, ఖో ఖో,వాలీబాల్ క్రీడలను మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు ఆయా విభాగాల్లో నిర్వహిస్తున్నందున ఆసక్తి ఉన్నవారు పాల్గొనాలన్నారు. మండల స్థాయిలో ఆయా క్రీడా విభాగాల్లో విజేతలైన వారిని జిల్లాస్థాయికి పంపిస్తున్నందున ఆన్లైన్లో తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. హాజరయ్యేవారు విధిగా తమ నిజ ఆధార్ కార్డు తీసుకొని రావాలన్నారు. ఈ సమావేశంలో ఎంఈఓ రమావత్ రవి నాయక్, ఎంపీవో నారా బత్తి జు సుధీర్ కుమార్, మండల సహాయ గణంకాధికారి దీప, సీనియర్ అసిస్టెంట్ చెన్నూరి భరద్వాజ్, ఏడుకొండలు, అంజయ్య, లలిత, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం

*త్రిపురారం. ప్రభాతవార్త:*



ప్రభుత్వ పాఠశాలల పటిష్టత కొరకు స్వచ్ఛంద సేవలు అందిస్తున్న సేవలు అభినంద నీయమని త్రిపురారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చల్లా రవి కుమార్ యాదవ్ అనా రు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో ఉల్లాస్ ట్రస్ట్ పాఠశాలలోని పదిమంది విద్యార్థులను ఎంపిక చేసుకొని రూ 10,500 / ప్రోత్సాహకానందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ కేంద్రంగా పనిచేస్తున్న ట్రస్టు ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులను ప్రోత్స హించి వారు అత్యుత్తమ ప్రతిభకరపరిచేందుకు కృషి చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని చదువుల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరారెడ్డి, పద్మ, శీ నయ్య, లక్ష్మీ నర్సయ్య, వెంకన్న, శ్రీనివాస్, పులిజాల విష్ణుకుమార్, దానవత్ సైదా నాయక్, జా నకమ్మ, పద్మావతి తదితరులున్నారు.

## పాఠశాలలోని కనీస అవసరాలను పర్యవేక్షించిన తహసిల్దార్ పుష్ప లత

*:వేములపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త :*



మండలంలోని పాఠశాలల స్థితిగతులపై మంగళవారం స్థానిక తహసీల్దార్ పుష్పలత పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడి మీ యొక్క పాఠశాలల్లో కనీస వసతులు ఉన్నాయా లేవా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. దీంతో వేములపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు ఈ యొక్క పాఠశాలల్లో పురాతన కాలం నాటి గదులు సిమెంట్ రేకులతో నిర్మాణం చేపట్టడంతో ఇట్టి గదులు వర్షాలు వచ్చినప్పుడు కురుస్తూ ఉంటాయి, అప్పుడు విద్యార్థిని విద్యార్థులు ఒకే గదిలో కూర్చవలసిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఇట్టి గదులను తక్షణమే మరమ్మతులు చేసినట్లయితే విద్యార్థులు చదువులకు ఎలాంటి ఆటంకం లేకుండా ఉంటుందని వారు తాసిల్దార్ ముందు వాపోయారు. దీంతో తాసిల్దారు స్పందించి ఇట్టి విషయంపై జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఆమె విద్యార్థులతో చెప్పడం జరిగింది. అంతేకాకుండా సెట్టిపాలెం గ్రామంలోని పాఠశాలను తనిఖీ చేసిన సందర్భంగా ఆ గ్రామంలోని విద్యార్థులు నల్లాలు సరిగా పనిచేయటం లేదని చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె వెంట తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది ఏఎస్ఓ రేఖ, పాఠశాల ప్రధాని ఉపాధ్యాయులు బూరుగు రమేష్, మండల పిఆర్టియు అధ్యక్షులు వంగాల ప్రభాకర్ రెడ్డి, పిడి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్ ను వినియోగించుకోవాలి

*మాడుగులపల్లి,డిసెంబర్ 10 ప్రభాతవార్త :*

మాడుగులపల్లి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు, కక్షి దారులు, డిసెంబర్ 14 న జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున ఈ అవకాశాన్ని మండల వ్యాప్తంగా ఉన్న కక్షిదారులు వినియోగించుకోవాలని మాడుగులపల్లి మండల ఎస్ఐ కృష్ణయ్య తెలిపారు. రాజీ పడదగిన కేసుల్లో రాజీ పడాలని, రాజీ మార్గమే రాజా మార్గంగా ఈ అవకాశాన్ని వినియో గించుకోవాలని మండల ప్రజలకు తెలిపారు.





మిర్యాలగూడ వార్త

## మధ్యాహ్న భోజన విషయంలో జాగ్రత్తలు పాటించాలి

**-మిర్యాలగూడ మండల విద్యాధికారి బాలునాయక్**

*మిర్యాలగూడ, డిసెంబర్ 10 ప్రభాతవార్త*



మధ్యాహ్న భోజన పంపిణీ విషయంలో పాఠశాల నిర్వాహకులు జాగ్రత్తలుపాటించాలని మిర్యాలగూడ మండల విద్యాధికారి అన్నారు. మంగ ళవారం పట్టణంలోని సెయిం ట్మేరీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కాంప్లెక్స్ ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నాణ్యమైన భోజనం అందించేలా భోజన కమిటి నియామకం చేసి వివరాలు ప్రదర్శన చేయాలని, అదే విధంగాఉపాధ్యాయుల సివిల్ లిస్ట్ డిస్ప్లే చేయాలని కోరారు. ఉపాధ్యాయులు, మిడ్‌డే మీల్ ఏజెన్సీల సభ్యుల రుచి చూసిన తర్వాత విద్యార్థులకు అందించాలన్నారు. విద్యార్థులకు ఐడి క్రియేట్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మంగ్యానాయక్, కరుణార్‌రెడ్డి, మంగళ, ధర్మానాయక్, శ్రీనివాస్‌రావు, గణేష్, శిరిష, గోపి తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అయ్యప్ప స్వాముల మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం

*మిర్యాలగూడ, డిసెంబర్ 10 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణం అశోక్‌నగర్‌లో గల అయ్యప్పస్వామి దేవాలయంలో స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) ఆధ్వర్యంలోదాతలు గుడిపాటి నవీన్, బండారు కుశలయ్య, గంటా సంతోష్‌రెడ్డి, నేతాజీ కూరగాయల మార్కెట్ సౌజన్యంతో నిర్వహిస్తున్న అయ్యప్పస్వాముల మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమ నిర్విఘ్నంగా కొనసాగుతున్నట్లు ఆలయ కమిటి చైర్మన్ ముక్కపాటి వెంకటేశ్వర్‌రావు తెలిపారు.బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో మంగళవారం పులిమేడు ఆశ్రమ గురుస్వాములు దేశిడి శేఖర్‌రెడ్డి, 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డిలఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఫర్టిలైజర్స్ యూనియన్ అధ్యక్షులు తెల్ల జవహర్‌బాబు పాల్గొని స్వామి వారికి నైవేద్యం సమర్పించారు.అనంతరం సుమారు 1500మంది వివిధ మాలాధారణ స్వాములకు మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలోగురుస్వాములు నాయుడు, నాగరాజు, బాలు, సుబ్బారెడ్డి, మారుతి వెంకటరెడ్డి, ప్రసాద్, నగేష్, మిత్ర నరసింహారావు, మోహన్‌రెడ్డి, నవీన్, హరీష్‌తదితరులతో పాటు అయ్యప్పస్వాములు, బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులున్నారు.

# మాడుగులపల్లి మండలంలో కొనసాగుతున్న పశు గణన

*మాడుగులపల్లి,డిసెంబర్ 10 ప్రభాతవార్త:*

మాడుగులపల్లి మండలంలోని ప్రభుత్వ పశు వైద్యశాల ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాలలో డిసెంబర్ 11 వరకు (పిపిఆర్) నాచు రోగం ఉన్న పశువులకు టీకాలు వేస్తూనే 21వ అఖిల భారత పశుగణనలో భాగంగా అక్టోబర్ 25 నుండి ఫిబ్రవరి 2025 వరకు పశుగణనను నిర్వహిస్తున్నట్లు మండల పశు వైద్యాధికారి వినయ్ కుమార్ తెలిపారు. ప్రతి రోజు పని దినాలలో ఉదయం నుంచి మధ్యాహం వరకు ఆసుపత్రి లో విధులు నిర్వహించి, మధ్యాహ్నం నుంచి సాయంత్రం 5 గంటల వరకు సర్వేను నిర్వహిస్తున్నందున అత్యవసరమైతే రైతులు 9704516936 నెంబర్‌కు ఫోన్ చేయాలన్నారు.



## 108 వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



తిరుమలగిరి డిసెంబర్ 10 ప్రభాతవార్త.

తిరుమలగిరి మండల కేంద్రం లో ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ దగ్గర నాలుగు మండలల కు సంబందించిన తిరుమలగిరి, నాగారం, అర్వపల్లి, మద్దిరాల, లకు 108 నూతన వాహనాలను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన ఉంటుందన్నారు ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుతుందని చెప్పారు ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ ద్వారా అన్ని జబ్బులకు హాస్పిటల్లో చికిత్సలు నిర్వహిస్తున్నారు. ప్రజలకు ప్రతి మండలానికి 108 అంబులెన్స్ సర్వీసులు అందుబాటులోకి వచ్చాయని ఎవరికి ఆపద వచ్చినా ఆరోగ్యపరంగా 108 వాహనంలో దగ్గర్లోని ఆసుపత్రికి చేరుకోవచ్చు అన్నారు ఇట్టి అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షులు వై నరేష్. మున్సిపల్ చైర్ పర్సన్ శాగంటి అనసూయ రాములు. జమ్మిలాల్. మున్సి పాలిటీ అధ్యక్షుడు పేరాల వీరేష్. కందుకూరు లక్ష్మయ్య నాలుగు మండలాల ఆస్పత్రుల డాక్టర్లు. మండల పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సూర్యాపేట వార్త

## కరపత్రం ఆవిష్కరణ

మోతె.. డిసెంబర్ 10 ప్రభాతవార్త.



.ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్నమాదిగ, చింతా బాబు మాదిగ ఆదేశాల మేరకు కోదాడ నియోజకవర్గంలో మోతే మండల కేంద్రంలో మంగళవారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఉప్పుల వినోద్ మాదిగ ఆధ్వర్యంలో మాదిగల మహాగర్జన కరపత్రం ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని మండల పరిధిలోని రావి పహాడ్ గ్రామం నుండి 13వ తారీఖున బైక్ ర్యాలీ కార్యక్రమం ఉంటుందన్నారు. ఆగస్టు ఒకటో తేదీన సుప్రీంకోర్టు తీర్పును గౌరవించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణను అమలు చేస్తాను మాట ఇచ్చినాడు. కావున వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి బాణాల ఇబ్రహీం మాదిగ, నడిగూడెం మండల అధ్యక్షులు కొత్తపల్లి నరహరి మాదిగ , ఉప్పల్లి నాగరాజు , సందీప్ సురేష్, నవీన్ , మనోజ్ ఎంఆర్పిఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు .

## విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని ఉన్నత స్థాయికి ఎదగాలి

. క్రాంతి కుమార్.. ఎస్సై

తుంగతుర్తి డిసెంబర్ 10 ప్రభాతవార్త



నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని ఉన్నత స్థాయికి ఎదిగేందుకు ప్రయత్నం చేయాలని ఎస్సై ఆర్ క్రాంతి కుమార్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బండ రామారం జిల్లా పరిషత్ పాఠశాలలో ఆ పాఠశాల ఉపాధ్యాయుడు కడవర్తి శ్రీనివాస నాయుడు అందించిన స్టడీ మెటీరియల్ విద్యార్థులకు పంపిణీ చేశారు ఈ మేరకు ఆయన మాట్లాడుతూ తన సొంత ఖర్చుతో వార్షిక పరీక్షల సన్నద్ధత కొరకు భౌతిక శాస్త్ర మెటీరియల్ను అందించడం పట్ల హర్ష వ్యక్తం చేశారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని కష్టపడి చదువును ఇష్టంతో చదివినట్లయితే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చు అని అన్నారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్న దృష్ట్యా విద్యార్థులు కేవలం చదువుపైనే శ్రద్ధ వహించి చదవాలన్నారు. వార్షిక పరీక్షలలో మంచి మార్కులతో ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అదేవిధంగా జీవితంలో ఉన్నత ఆశయాలు ఏర్పరచుకొని వాటి లక్ష్య సాధన కొరకు కృషి చేయాలని విద్యార్థులకు తెలిపారు. బాల్య దశలో విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి వెంకన్న, పి కోటయ్య, గీత ,సుజాత, హాకిం తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ విచారణ

సూర్యాపేట డిసెంబర్ 10 ప్రభాతవార్త:

యస్.సి వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏక సభ్య కమీషన్ డిసెంబర్ 11వ తేదిన నల్లగొండకు వస్తున్నారని సూర్యాపేట జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి లత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విచారణ కమీషన్ ఛైర్మన్ జస్టీస్ షమీమ్ అఖ్తర్ షెడ్యూల్డ్ కులాల ఉపవర్గీకరణ పై వివరణాత్మక అధ్యయనం కోసం ఉమ్మడి నల్లగొండ జిల్లా (నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి) పరిధిలో బహిరంగ విచారణ చేపట్టనున్నారని తెలిపారు. ఉమ్మడి నల్లగొండ (నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి) యస్.సి కులాల సంఘ నాయకులు, అధిక సంఖ్యలో బహిరంగ విచారణకు నల్లగొండ కలెక్టరేట్ కార్యాలయము నందు డిసెంబర్ 11 న హాజరై తమ తమ వినతులు ఇవ్వాలని షెడ్యూల్డ్ కులాల సంఘ నాయకులను కోరుచున్నామన్నారు. ఈ విచారణ నేడు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఏక సభ్య కమిషన్ ఛైర్మన్ జస్టీస్ షమీమ్ అఖ్తర్ వినతులు స్వీకరిస్తానని షెడ్యూల్డ్ కులములఅభివృద్ధి అధికారి లత వివరించారు.

## ఈ కుబేర్ లో పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

మోతె ...డిసెంబర్10 ప్రభాతవార్త.



.ఈ కుబేర్ లో పెండింగ్ ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి లాలు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మామిళ్ళగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ కార్యవర్గ సమావేశం లో మాట్లాడారు. గత కొన్ని నెలలుగా ఉపాధ్యాయులకు సంబంధించిన సప్లిమెంటరీ బిల్లులు, మెడికల్ బిల్లులు, జిపిఎఫ్, టి జి జి ఎల్ లోన్ బిల్లులు ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్నాయని,రాష్ట్రం ప్రభుత్వం చొరవ తీసుకుని ఈ పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని అన్నారు. అనంతరం టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడు ఎం. శీనయ్య, మండల ప్రధాన కార్యదర్శి డి.నరేందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై పోరాడడం, పరిష్కరించుకోవడం లో టీఎస్ యుటిఎఫ్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందన్నారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల ఉమ్మడి అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి ని గెలిపించుకోవాలని,విద్యారంగం పై మంచి అవగాహన ఉన్నవ్యక్తి, సమస్యల పై స్పష్టంగా స్పందించి ఉద్యమించే వ్యక్తి. నీతి, నిజాయితీ, నిబద్ధత, నిస్వార్థపరుడు, సత్ప్రవర్తన గల వ్యక్తి ని మరలా ఎమ్మెల్సీగా గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కె. సాయిశ్యామ్, మండల కోశాధికారి డి. శ్రీనివాస్, సీనియర్ నాయకులు బి. పాపిరెడ్డి, జి .వి నరసింహారావు, నాయకులు ఆర్. కృష్ణ, పి. ప్రసాద్, ఎన్. లక్ష్మీ నారాయణ ,తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల రక్షణతోనే ప్రజాస్వామ్య మనుగడ సాధ్యం

హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 10, ప్రభాతవార్త

దేశంలో పౌరుల హక్కుల రక్షణతోనే ప్రజాస్వామ్యం మనుగడ సాధ్యమని ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నేత సోమగాని నరేందర్ గౌడ్, హైకోర్టు న్యాయవాది ఇస్లావత్ బాలాజీ నాయక్ లు అన్నారు. డిసెంబర్ 10 అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మంగళవారం హుజూర్ నగర్ లో ప్రపంచ మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు ధారా మనోహర్ అధ్యక్షతన భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నరేందర్ గౌడ్ మాట్లాడుతూ మనిషి ఆధునిక సమాజంలో జీవించడానికి హక్కులు అత్యవసరం కానీ అవి ఎన్నో సందర్భాలలో ఉల్లంఘనలకు గురవుతున్నాయనీ,కులం, ఆధారంగా మనుషులపై వివక్షత చూపడం భారతదేశంలో అనేక దశాబ్దాలుగా కొనసాగిందన్నారు. బాలికలు, స్త్రీల తో పాటు వృద్ధులపై హింస పెరుగుతుందని నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో పేర్కొనడం ఆందోళన కలిగించే విషయమన్నారు. ఇటీవల జైల్లో కూడా షెడ్యూల్డ్ కులాలకు సంబంధించిన వారిని మరుగుదొడ్లు శుభ్రం చేయించడం మరియు నీటి ట్యాంకులను కడిగించడం వంటి విషయాలను భారత సర్వోన్నత న్యాయస్థానం కూడా తప్పు పట్టిందన్నారు. . ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించి ప్రజాస్వామిక వాతావరణాన్ని ఏర్పరచినప్పుడే మానవ హక్కులు పొందగలుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల సంఘం మండల అధ్యక్షుడు వందిరి ఎల్లారెడ్డి, సామాజిక కార్యకర్త లింగం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షలను పండుగలా చూడండి

సూర్యాపేట డిసెంబర్ 10 ప్రభాతవార్త



: పండుగ వస్తే ఎంత ఆనందంగా ఉంటామో పరీక్షలను సైతం అదే పండుగలా చదివి పరీక్షల్లో రాణించాలని కవి,రచయిత,గాయకుడు ,భవిష్య విద్యాసంస్థల ఏకానమిక్ డీన్ కొంపల్లి దశరథ అన్నారు. మంగళ వారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రేరణ కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట పబ్లిక్ స్కూల్ నందు విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్షలు అంటే భయపడొద్దని భయపడితే చదివింది మర్చిపోతారని తెలి పారు. ఇష్టంగా చదివి పరీక్షలు రాసేటప్పుడు ప్రశాంతమైన మనసుతో ఉండాలని పండుగ సమయాల్లో ఏ విధంగా ఉత్సాహంగా ఉంటామో పరీక్షల సమయంలో అదే విధంగా ఉంటే ఎప్పుడో చదివిన విషయాలు సైతం గుర్తుకు వస్తాయన్నారు. కావున పరీక్షల సమయంలో విద్యార్థులు ఎలాంటి ఆందోళనలకు గురి కావద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట పబ్లి క్ స్కూల్ శేష గారి నరేష్, నామాల గురుమూర్తి, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యతోపాటు క్రీడలలో రాణించాలి

నేరేడుచర్ల, డిసెంబర్10 ప్రభాతవార్త

విద్యార్థులు విద్యుత్ తో పాటు క్రీడలలో రాణించాలని నేరేడుచర్ల మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరిత సైదిరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాలయాల్లో ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న క్రీడా సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదగాలన్నారు, క్రీడా పోటీల ద్వారా విద్యార్థిని విద్యార్థుల్లో స్నేహభావం పెంపొందుతుందని పేర్కొన్నారు కుల, మతాలకు అతీతంగా నిర్వహించే క్రీడా పోటీల్లో చురుకుగా పాల్గొని జిల్లా స్థాయిలో నిర్వహించే క్రీడా పోటీల్లో గెలుపొందాలని కోరారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సోమ సుందర్ రెడ్డి, మండల విద్యాధికారి పి సత్యనారాయణ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ యడవల్లిఅశోక్ రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, మండలంలోని వివిధపాఠశాలల పీఈటీలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు



# పోలీసులు తీరు మార్చుకోకపోతే ఉద్యమిస్తాం

*ఆలేరు డిసెంబర్ 10 ప్రభాతవార్త*

ఆలేరు మండలం బహుదూర్ పేట గ్రామం లోని శ్రీ సారబుడ్ల సావిత్రమ్మ లక్ష్మారెడ్డి గోశాలపై దాడి చేసిన విషయంలో సిఐ కొండలరావు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ భూ తగాదాలలో తల దూరస్తూ, గోశాలపై దాడి జరిగిన విషయమై ఫిర్యాదు చేసిన బాధితుల పైన బెదిరింపులకు పాల్పడుతూ. అక్రమ కేసులు బనాయిస్తూన్నా యాదగిరిగుట్ట రూరల్ సీఐ కొండలరావు తీరు మార్చుకోకపోతే 50 వేల మందితో కార్యకర్తలతో ఆలేరు లో కేటీఆర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీ సీ సీ బీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి లు హెచ్చరించారు. గోశాలపై దుండగుల దాడిని నిరసిస్తూ మంగళవారం పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ మండల,పట్టణకమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోశాలపై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సేవా దృపథంతో ఎన్నారైలు ఏర్పాటు చేసిన గోశాలను ధ్వంసం చేయడం హేయమైన చర్య అని ఖండించారు. పేదలు న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు పోతే సీ ఐ ఏసీపీ లు బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గోశాలపై దాడి చేసిన అసలు నేరస్తులను గుర్తించకుండా గోశాలను ధ్వంసం చేశారని ఫిర్యాదు చేసిన వ్యక్తిపైనే తప్పుడు కేసులు బాణాయించడం ఏమిటనే ప్రశ్నించారు. గోశాలపై దాడి చేసిన వారిని ఇప్పటివరకు గుర్తించకుండా ఏ సంబంధం లేని వ్యక్తి పైన అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గమైన చర్యన్నారు .



ప్రజాస్వామ్యంలో పోలీసులకు ప్రజలు జీతాలు ఇస్తున్నారని నాయకులు కాదని గుర్తుచేశారు. పోలీసుల బెదిరింపులు అరాచకాలు ఆపకపోతే మరో ఉద్యోమం చేపడతామని హెచ్చరించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన బాధితుల పట్ల అసభ్యకరంగా మాట్లాడుతున్న సీఐ కొండలరావు పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసుల బెదిరింపులు ఆపకపోతే భవిష్యత్తులో కార్యచరణ రూపొందించుకొని పెద్ద ఎత్తున్న ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపాలిటీ చైర్మన్ వస్పర్ శంకరయ్య, యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షుడు కర్రే వెంకటయ్య, గంగుల శ్రీనివాస్, పుట్ట మల్లేష్, ఆడెపు బాలస్వామి, బీతి రాములు,పోరెడ్డి శ్రీనివాస్, లక్ష్మీ ప్రసాద్ రెడ్డి,సముద్రాల కుమార్, కోటగిరి పాండరి, కొలుపుల హరినాథ్ ,రచ్చ రామ నర్సయ్య, మొగలగాని మల్లేశం, కందుల రామన్,గెదపాక నాగరాజు, జూకంటి ఉప ్ఎలయ్య,క్యాసగళ్ల అనసూర్య, చింత కింది చింతకాయల, దయ్యాల సంపత్, ఉప్పల బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ మండల స్థాయి క్రీడోత్సవాలను ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్

*తుర్కపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండల పరిధిలోని రాంపూర్ తండాలో గల మోడల్ స్కూల్ వద్ద మండల స్థాయి సీఎం క్రీడలను ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రీడల్లో యువకులు, విద్యార్థులు పాల్గొని వారి నైపుణ్యాన్ని ప్రదర్శించాలన్నారు. మండల స్పెషల్ ఆఫీసర్, అడిషనల్ డి ఆర్ డి ఓ గుర్రం సురేష్ ,ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి లు మాట్లాడుతూ మండలంలోని 150 మంది క్రీడాకారులు సీఎం కప్ క్రీడల్లో పాల్గొన్నట్లు తెలిపారు .కబడ్డీ ఆరు జట్లు, కోకో నాలుగు జట్లు, వాలీబాల్ ఆరు జట్లు పాల్గొన్నట్లు తెలిపారు. కబడి మొదటి బహుమతి మాదాపూర్, ద్వితీయ బహుమతి పెద్ద తండా, కోకో మొదటి బహుమతి రాంపూర్ తండా, ద్వితీయ బహుమతి మాదాపూర్, వాలీబాల్ మొదటి బహుమతి జేతిరామ్ తండా, ద్వితీయ బహుమతి మాదాపూర్




జట్లు గెలుపొందినట్లు తెలిపారు. ఈరోజు పురుషులకు నిర్వహించినట్లు తెలిపారు. బుధవారం రోజున మహిళలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గెలుపొందిన జట్లు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శోభారాణి, ఫిజికల్ డైరెక్టర్లు, ప్రధానోపాధ్యాయులు రాంపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు

# పేద ప్రజలకు సేవచేయడమే బీర్ల ఫౌండేషన్ లక్ష్యం

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో బీర్ల ఫౌండేషన్ తో ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గా ఉన్న అప్పటి ఫౌండేషన్ చైర్మన్ బీర్ల ఐలయ్య అనేక సేవలు చేశారు. ఇప్పుడు బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ గా బీర్ల అనిత ఆపదలో ఉన్నవారికి ఆర్థిక సహాయం అందిస్తూ అదేవిధంగా ఉచిత అంబులెన్స్ తో సేవలందిస్తు ఎంతో మంది ప్రాణాలకు ఉపిరిణిస్తున్నారు. నిరుపేద అడబిడ్డ పెళ్లిళ్లకు ఆర్థిక సహాయలు,కానుకలను అందజేస్తూ ఆసరాగా బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత ఉంటున్నారు. మోటకొండూరు మండల చావపూర్ గ్రామానికి చెందిన గంగపురం రేణుక శంకర్ కూతరు వివాహానికి,రాజపేట మండలం చల్లురు గ్రామానికి చెందిన మహమ్మద్ యాకుబి కూతురు వివాహానికి,యాదగిరిగుట్ట న్యూ గుండ్లపల్లికి చెందిన వడ్డేమాన్ భార్గవి,దీపక్ కుమార్ కూతరు వివాహానికి,యాదగిరిపల్లి కి చెందిన సురేష్ గాయపడగా వారి కుటుంబాలకు సహాయం చేసి బీర్ల అనిత అండగా నిలిచారు. అదేవిధంగా ఉచిత అంబులెన్స్ సౌకర్యం కోసం 8297107108 నెంబర్ కు కాల్ చేయాలని సూచించారు. పేద ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా బిర్లా ఫౌండేషన్ పని చేస్తుందని తెలిపారు.



# తెలంగాణ విగ్రహం రూపు మార్చడం సబబు కాదు

*రాజాపేట, డిసెంబర్ 10 ప్రభాతవార్త*

తెలంగాణ తెచ్చిన కెసిఆర్ గొప్ప వారి సలహాతో రూపొందించిన తల్లి తెలంగాణ విగ్రహాన్ని కాంగ్రెస్ పార్టీ విగ్రహముగా, బతుకమ్మ లేని ఆకృతిలో రూపొందించడం తెలంగాణ ప్రజల బతుకుల్లో ఆగం చేసేందుకేనని టిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బోగా హరినాథ్ విమర్శించారు. మంగళవారం రాజాపేట మండలం బేగంపేట గ్రామంలోని తొలి తెలంగాణ విగ్రహం కు పాలాభిషేకం చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆనాడు మొట్టమొదటిసారిగా బంజారాహిల్స్ లోని తెలంగాణ భవన్లో తొలి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారని , అదే విగ్రహాన్ని పల్లె పల్లెనా తెలంగాణ వాదులు తెలంగాణ తల్లి విగ్రహాలను ప్రతిష్టించుకున్నారన్నారు. అట్టి విగ్రహం నమూనా కాదని వేరే నమూనా తయారుచేసి అసెంబ్లీ ముందర విగ్రహాన్ని ప్రతిష్టించినందుకు ఆనాటి తల్లి తెలంగాణ విగ్రహానికి పలాభిషేకం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల ప్రధాన కార్యదర్శి భోగ హరినాథ్, మంత్రాల సుమన్,పేట నరసింహులు పేట రామస్వామి, చిగుల్ల గణేష్, మాజీ ఎంపిటిసి లేగల శ్రీలత, చెడుదీపు అంబబాయి, పీర్లపల్లి భాను, పెద్దల రమేష్ ఉన్నారు.







# అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

*తుర్కపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త*



అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆశా వర్కర్ల మండల అధ్యక్షురాలు వీరబత్తిని బాలమణి అన్నారు. మంగళవారం హైదరాబాదులో ఆశా వర్కర్ల నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా ముందస్తు అరెస్టు చేసి ఆశా వర్కర్లను తుర్కపల్లి పోలీస్ స్టేషన్ తరలించారు. అరెస్ట్ అయిన వారిలో ఆశా వర్కర్లు వరమ్మ, వరలక్ష్మి, అనురాధ ,మంజుల, మాధవి, అంబికా ,జ్యోతి ,సుజాత, సంతోష, బుజ్జి ,లత, కవిత, తదితరులు ఉన్నారు

# అంగన్వాడి సెంటర్లలో యూనిఫాం పంపిణీ

*తుర్కపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త*



తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలోని రెండు అంగన్వాడీ కేంద్రాలలో ప్రభుత్వం పిల్లలకు పంపిణీ చేసిన యూనిఫామ్ లను అంగన్వాడీ టీచర్లు మంగళవారం పిల్లలకు అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు తునికి లక్ష్మి ,సిహెచ్.స్వరూప లు మాట్లాడుతూ ప్రభుత్వం పంపిణీ చేసిన యూనిఫామ్ను పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయాలు, పిల్లల తల్లులు, పిల్లలు పాల్గొన్నారు

# రాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు

*తుర్కపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త*



తుర్కపల్లి మండల కేంద్రంలోని పోలీసులు, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ సమన్వయంతోశాంతిభద్రతల పరిరక్షణ కోసం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఏఎఫ్డిప్యూటీ కమాండర్ వినోద్ గోపి, ఎస్సై తక్యుద్దీన్ లు మాట్లాడుతూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకుండా పోలీసులకు సహకరించాలని అన్నారు. మండల ప్రజల్లో విశ్వాసాన్ని నింపడం కోసం మతసామరస్యాన్ని పెంపొందించడం కోసం శాంతిభద్రతల పరిరక్షణ కోసం కవాతునిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలోపోలీసులు పాల్గొన్నారు

# ఆశా వర్కర్ల ముందస్తు అరెస్ట్

*మాడుగులపల్లి,డిసెంబర్ 10 ప్రభాత వార్త :*





రాష్ట్ర వ్యాప్తంగా ఆశ కార్యకర్తలు, చాలీ చాలని జీతాలతో ఇబ్బందులు పడున్నట్లు వారికి, జీతాల పెంపు కై, ఉద్యోగ భద్రత, వంటి అంశాలపై డిసెంబర్ 10న చలో హైదరాబాద్ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పిలుపు నివ్వగా మంగళవారం ఉదయం వెళ్తున్న మాడుగులపల్లి మండలంలోని ఆశ కార్యకర్తలైన, బొంగరాల కవిత, నకిరేకంటి రజిత, కేసాని జయమ్మ, బొడ్డుపల్లి మంగమ్మ, బొంగరాల సుజాత, చంద్రకళ, సరివి సుజాత మొదలగు ఆశ కార్యకర్తలను ముందస్తు అరెస్ట్ చేసినట్లు మాడుగులపల్లి ఎస్ ఐ కృష్ణయ్య తెలిపారు.

# తెలంగాణ సంస్కృతికి చిహ్నం తెలంగాణ తల్లి విగ్రహం

### - సిఎం రేవంత్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహం మార్చటం సరికాదు- బిఆర్ఎస్ నేతలు

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 10 ప్రభాతవార్త*



ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో భాగంగా ఎంతో మంది కొట్లాడి మరెంతో మంది బలిదానంతోపాటు కెసిఆర్ ఉద ్యమ పోరాటంతో సాధించుకున్న తెలంగాణరాష్ట్రంలో అన్ని వర్గాల మేధావుల తెలంగాణ ఉద్యమకారుల ఆశయాలకు అనుగుణంగా రూపుదిద్దుకుని ఏర్పాటు చేసుకున్న తెలంగాణ తల్లి విగ్రహ నమూనాను స్వార్థ రాజకీయాలతో మార్చడం ద్రోహమని పలువురు బిఆర్ఎస్ నేతలు అన్నారు. మంగళవారం ఇందిరాచౌక్ వద్ద తెలంగాణ తల్లి చిత్రపటంకు పాలాభిషేకం నిర్వహించి తెలంగాణ తల్లి విగ్రహ రూపాన్ని మార్చిన సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై నిరసన తెలియజేస్తూ మాజీ జడ్పీటిసి కొప్పుల సైదిరెడ్డి, మాజీ మున్సి పల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, పార్టీ మండల, పట్టణ ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ నబీ, బెల్లంకొండ అమర్, సీనియర్ నాయకులు కెఎల్ఎన్.రెడ్డిలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ హయాంలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని చూసి ప్రస్తుత పాలకులు చేతగాక మోసపూరిత, దగాపూరిత రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో ఏనాడు పాల్గొనని సిఎం రేవంత్ విగ్రహాలను మార్చే రాజకీయాలు మానుకోవాలన్నారు. ప్రజా వ్యతిరేకతను మళ్లించడం కోసమే ఇలాంటి చర్యలు చేస్తున్నారని చేతనైతే ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి చేసి చూపాలని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుజ్జ ్జల అంజిరెడ్డి, పచ్చిపాల ఉపేందర్, షేక్ అలీ, రెక్కల శంభిరెడ్డి, భూక ్య చంద్రమౌళి, కామిశెట్టి వెంకటేశ్వర్లు, ప్రతికంఠం భారతి, సారెడ్డి భాస్కర్‌రెడ్డి, ములకలపలి ్ల రాంబాబు, కస్తాల రామక ృష్ణ, ఎస్‌కె.హుస్సేన్‌మియా, మాడ్గుల పరుశురాం, రత్నశ్రీ, లక్క వెంకన్న, నగేష్‌రాథోడ్, సత్యనారా యణ, గొబ్బి సాయి, కర్నెనాగరాజు, కోల శ్రీనివాస్, ఎస్‌కె.ముస్తాఫా, జక్కుల వెంకటేష్, మునీర్, రాజశేఖర్‌రెడ్డి, బాలాజీనాయక్, జడ అంజి, మధు, రాము, నాగేశ్వరరావు, ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల అర్హత గురించి సర్వేలో శ్రద్ధగా పరిశీలించాలి

### - ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ

*మేళ్లచెరువు డిసెంబర్ 10 ప్రభాతవార్త*



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన మండల స్థాయి గ్రామ పంచాయితీల కార్యదర్శుల సమావేశంలో ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ మాట్లాడుతూ ఇటీవల జరిగిన ప్రజా పాలన గ్రామ సభలలో మండలంలోని 14 గ్రామ పంచాయితీల పరిధిలో 11,974 మంది ఇందిరమ్మ ఇండ్లు కావాలని ప్రజా పాలన దరఖాస్తుల్లో కోరారని తెలిపారు. గ్రామ పంచాయితీల కార్యదర్శులు అట్టి దరఖాస్తుదారుల ఇండ్లకు వెళ్లి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయుటకు, లబ్దిదారులు గా ఎంపిక చేయుటకు అర్హత ఉందా లేదా అనే వాస్తవ విషయాలను సర్వేలో శ్రద్ధగా పరిశీలించాలని కోరారు. మేళ్లచెరువులో 3466, రామాపురంలో 1609, కం దిబండలో 1249, రేవూరు 1061, వేపలమాదారం 971, హేమ్లతండా 920, వెల్లటూరు 852, కప్పలకుంటతండా 640, యతిరాజపురంతండా 309, యర్రగట్టు తండా 212, వెంకటరామాపురం 178, మంగలికుంటతండా 146 ఇండ్లను స్థానిక కార్యదర్శులు ఈ జాబితా ప్రకారంగా ఇంటింటికి వెళ్లి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయుటకు అర్హత ఉన్నదా లేదా అనే విషయాన్ని శ్రద్ధగా పరిశీలించాలని కోరారు. ముఖ్యంగా ఇందిరమ ్మ ఇండ్లు పొందాలంటే నిరుపేద కుటుంబాలకు, ఇండ్లు లేని వారికి, కిరాయి ఇండ్లలో ఉన్న వారికి అర్హత ఉంటుందని, సొంత స్థలాల్లో, పూరిపాకలలో, రేకుల కప్ ్పల్లో ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునే అర్హత ఉంటుం దని, ఇందిరమ్మ ఇండ్ల గురించి, సర్వే చేయాల్సిన పద్దతుల గురించి సుదీర్ఘంగా వివరించారు. ఇట్టి కార్యక్రమాన్ని డిసెంబర్ 30వ తేదిలోపు పూర్తి చేసి ఇందిరమ్మ ఇండ్లు పొందేందుకు అర్హత ఉన్న వారి జాబితాలను గ్రామ పంచాయితీల వారీగా సిద్ధం చేయాలని కోరారు. ఈ సమావేశంలో తహసిల్దార్ పోలేని జ్యోతి, ఎ ంపివో మహ్మద్ అబ్దుల్ ఫరీద్, ఆకాశపు పవన్‌కుమార్, షేక్ మోసిన్, పందిళ్లపల్లి గురవారెడ్డి, సురేష్, కనిశెట్టి నాగేంద్రబాబు, కొత్త ఉపేందర్, బాణోతు సునిత, షేక్ రషీద్, బండి రామకృష్ణ, కాంపాటి వెంకటేశ్వర్లు, దొంతగాని శ్యామ్‌కుమార్, గోరుగంటి దీప్తి, చక్కెర రాజశేఖర్‌రెడ్డితోపాటు గ్రామ పంచాయితీల ఉద్యోగులు, మండల పరిషత్ కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తలపై దాడి అమానుషం

*నేరేడుచర్ల డిసెంబర్ 10 ప్రభాతవార్త*

కనీస వేతనంఅమలు పరచాలని హైదరాబాద్ కోటి లో నిరసన వ్యక్తం చేస్తున్నఆశకార్యకర్తలపైఅమానుషమని బి ఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు రాపోల్ నవీన్ కుమార్ అన్నారు, ఆయన మంగళవారం నేరేడుచర్లలో విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాకముందు పలు సభలలో సమావేశాలలో ఆశ వర్కర్ల సేవలు కొనియాడుతూ సమస్యలు పరిష్కరిస్తానని ప్రకటించి నేడు అమలు పరచడంలో ఎందుకు తాత్సా రం చేస్తున్నారని ప్రశ్నించారు, ఆశా కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసమే నిరసన వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు ఆశ కార్యకర్తల పై జరిగిన దాడులను ప్రతి ఒక్కరు ఖండించాలని అన్నారు వేతనాల కోసం ఆశ కార్యకర్తలు చేస్తున్న పని రాజ్యాంగ విరుద్ధం కాదన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు యడవెల్లి మంజుల, ఒగ్గు గురవమ్మా, యశోద, ఇంజమూరి సునీత తదితరులు పాల్గొన్నారు



## నేరేడుచర్లలో తెలంగాణ తల్లికి పాలాభిషేకం

*నేరేడుచర్ల డిసెంబర్ 10 ప్రభాతవార్త*



బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు నేరేడుచర్ల లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు నియోజకవర్గ బి అర్ యస్ నాయకులు రాపోలు నవీన్ కుమార్ పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరు పెద్ద సైదులు గ్రంథాలయ మాజీ అభివృద్ధి కమిటీ చైర్మన్ గుర్రం మార్కెండేయలు కౌన్సిలర్ తాళ్లూరి సాయి మాజీ సహకార సంఘం చైర్మన్ అనంత్ శ్రీనివాస్ గౌడ్ బి ఆర్ఎస్ నాయకులు ఇనపాల పిచ్చిరెడ్డి జిలకర రామస్వామి లావుడ్య శ్రీను నాయక్ కొప్పు రామకృష్ణ బొడ్డుపల్లి సుందరయ్య హుస్సేన్ మర్రు శ్రీనివాసరావు సైదిరెడ్డి భిక్షమారెడ్డి లకు మల్ల రవీందర్ సత్యనారాయణ వినాయక రావు, రామ్ రెడ్డి భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు




## క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం

### - ఎంపిడివో లావణ్య, ఎంఈవో సైదానాయక్

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 10 ప్రభాతవార్త*



విద్యార్థులకు క్రీడల వల్ల శారీరక, మానసిక ఉల్లాసంతో కూడిన దారుఢ్య ం ఏర్పడుతుందని ఎంపిడివో లావణ్య, ఎంఈవో సైదానాయక్‌లు అనా ్నరు. మంగ ళవారంహుజూర్‌నగర్ పట్టణ ంలోని బాలుర ప్రభుత్వ ఉన ్నత పాఠశాలలో కొత్త తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి ఒక ఏడాది పూర్తయిన సందర్భంలో నిర్వహిస్తున్న సిఎం కప్‌క్రీడలను వారు ప్రారంభించి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు. క్రీడారంగంలో మంచి ప్రతిభతో రాష్ట్ర స్థాయి, జాతీ య స్థాయి క్రీడలకు ఎంపిక కావడమే కాకుండా స్పోర్ట్స్ కోటాలో ప్రభుత్వ ఉద్యోగాలు పొందే అవకాశం కూడా ఉందన్నారు. కార్య క్రమంలో భాగంగా ప్రారంభమై న ఈ క్రీడల్లో 12 నుండి 18 సంవత్సరాల వయసుగల విద్యార్థులు పాల్గొ ంటారని తెలుపుతూ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయురాలు పోటు జయవాణిదేవి, పిడిలు దేవిశెట్టి రవి, చక్కెర రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు తాతరాజు శ్రీనివాస్, కొండా వెంకటేశ్వర్లు, మాతంగా ప్రభాకర్, బి.శ్రీదేవి, డి.జనార్దన్‌రెడ్డి, వివిధ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమా చాలీసా పారాయణములు

*మేళ్లచెరువు డిసెంబర్ 10 ప్రభాతవార్త*

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా హనుమా చాలీసా పారాయణములు, తమలపాలకులతో అర్చనలు, అభిషేకములు, హారతులు, అన్నప్రసాద వితరణ, దైవనామ స్మరణ భజనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో శెట్టి రాజకుమార్, సుదర్శనం మోహన కృష్ణమాచార్యులు, ప్రసాదాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## తైక్వాండో లో బ్లాక్ బెల్ట్ సాధించిన గమన రెడ్డి

*నేరేడుచర్ల డిసెంబర్ 10 ప్రభాతవార్త*




నేరేడుచర్లకి చెందిన కొణతం గమన్ రెడ్డి అల్వాపూర్ టౌన్ షిప్ లోని సిట్స్ సంస్థ లో జరిగిన తైక్వండో బెల్ట్ ప్రమోషన్ టెస్ట్ లో సత్తాచాటి 8 సంవత్సరాల వయస్సులోనే బ్లాక్ బెల్ట్ సాధించారు. గమన్ రెడ్డి ఇప్పటివరకు అండర్ 25 కిలోల విభాగం లో జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థా యిలో మొత్తం 7 మెడల్స్ గోల్డ్3, సిల్వర్4 సాధించారు. 2025 లో జరగబోతున్న ప్రపంచ స్థాయి తైక్వాండో పోటీలకు సన్నద్ధం అవుతున్నారు. అల్వాపూర్ టౌన్ షిప్ లోని స్కాలర్స్ అకాడమి లో 4వ తరగతి చదువుతున్నారు. టౌన్ షిప్ లో ఉన్న కోచ్ సైకం సుబ్బారావు సిట్స్ సంస్థ లో శిక్షణ పొందుతున్నారు. గమన్ రెడ్డి నేరేడుచర్ల మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణ రెడ్డి, విజయలక్ష్మి ల మనుమడు. విజయం సాధించడం పట్ల తల్లిదండ్రులు ఉదయ్ కుమార్ రెడ్డి, శోభన, కుటుంబ సభ్యులు, ఇన్స్ ట్యూట్ నిర్వాహకులు, స్కాలర్స్ అకాడమి ఉపాధ్యాయులుఅభినందనలు

## పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా 12నసమావేశం

*నేరేడుచర్ల డిసెంబర్ 10 ప్రభాతవార్త*

రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఆదేశానుసారం సాధారణ గ్రామ పంచాయితీ ఎన్నికలు 2024 వార్డుల వారీగా, గ్రామపంచాయితీల వారీగా పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా జారీచేయబడిన సర్క్యులర్ పై మండల స్థాయి సమావేశాన్ని ఈనెల 12న స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 1100 గంటలకు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల సహాయ అధికారి ఎండిఓ సోమ సుందర్ రెడ్డి మంగళవారం తెలిపారు, ముసాయిదా జాబితా పై చర్చించడానికి గుర్తింపు పొందిన అన్నీ రాజకీయ పార్టీల మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హాజరు కావాలని కోరారు

# టిడిపికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు పాటుపడాలి

<u>చౌటుప్పల్, డిసెంబర్ 10 ప్రభాతవార్త</u>

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నాటికి టిడిపిని మరింత బలోపేతం చేసి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని టిడిపి నియోజవకర్గ ఇంచార్జీ, మండల అధ్యక్షులు బడుగుల లక్ష్మయ్య అన్నారు. టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మంగళవారం లింగోజిగూడెంలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సభ్యత్వ నమోదును ముమ్మరంగా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపికి బలమైన క్యాడర్ కలిగిన లింగోజిగూడెంలో రానున్న మున్సిపల్ ఎన్నికల నాటికి మరింత బలోపేతం చేయాలనా న్నరు. ఈ కార్యక్రమంలో టిడిపి మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్యగౌడ్, సీనియర్ నాయకులు నల్ల పర్వతాలు యాదవ్, గోగినేని కృష్ణతేజ, తడక కోటేశ్వర్, బోసి



నరసింహా, ఎర్రగోని మల్లేశం, దాచెపల్లి శ్రీమన్నారాయణ, మందారపు శ్రీనివాసరావు, బోదుల గణేష్, పర్నె శంకర్‌రెడ్డి, గూడూరు నర్సిరెడ్డి తదితరులున్నారు.




## అయ్యప్ప నామ స్మరకణతో మారుమోగిన మణికంఠ కాలనీ

<u>చౌటుప్పల్, డిసెంబర్ 10 ప్రభాతవార్త</u>



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని మణికంఠ వెంచర్‌లో మంగళవారం అయ్యప్ప నామ స్మరణతో మారుమోగింది. బోనకుర్తి బాలచందర్ గురుస్వామి 18వ శబరిమల యాత్ర సందర్భంగా మహా పడిపూజను బొబ్బిళ్ల మురళి గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు, ప్రత్యేక పూజలు, అయ్యప్ప దీక్షా పాటలతో భక్తుల నృత్యాలతో కాలనీ పులకించిపోయింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి ఆలయ అధ్యక్షులు కాంశెట్టి భాస్కర్‌గుప్వామి, పట్టణ గురుస్వాములు తూర్పాటి శంకర్, కంచరకుంట్ల వెంకట్‌రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, చింతల సాయిలు, పందుల స్వామి, చెరుకు అశోక్, తుర్పునూరి నరసింహా, అంతటి రాము, పెద్దగోని రమేష్, స్మామాట్, రాజేష్, సుక్క సుదర్శన్, వీరాచారి, పల్సర్ రమేష్, కాంశెట్టి శ్రీనివాస్, పొల్దాస్ నాగేష్, కందుల వెంటకేశం, దేశగోని రాజు, తిరందాసు జగన్నాధం, బొంగు బాబు తదితరులున్నారు.

# కుట్ర పూరితంగానే తెలంగాణ తల్లి విగ్రహా మార్పు

## మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల

<u>చౌటుప్పల్, డిసెంబర్ 10 ప్రభాతవార్త</u>

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి తమ స్వార్ధ రాజకీయాల కోసం కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేయడం తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం మండలంలోని తంగడపల్లి, మల్కాపురం, జైకేసారం తదితర గ్రామాల్లోని తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకం చేశారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం దురాచలనతో తెలంగాణ తల్లి విగ్రహ రూపు మార్చిందని ఆరోపిస్తూ అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాలను అందజేసి తమ నిరసనను తెలిపారు. మొక్కవోని మనోధైర్యంతో తెలంగాణ ప్రాంత ప్రజలు సంఘటితంగా ఉంటూ కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను రానున్న ఎన్నికల్లో ఎండగట్టి తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గిర్కాటి నిరంజన్‌గౌడ్, కొత్త



పర్వతాలు, ముప్పిడి శ్రీనివాస్, ఢిల్లీ మాధవరెడ్డి, అల్మాసిపేట కిష్టయ్య, చిన్నం బాలరాజు, గుండెబోయిన వెంకటేశం, రాంరెడ్డి, మున్నాబాయి, అస్లాం, ముషీర్, అతహార్‌పాషా, భగవంతరెడ్డి, ముత్యాలు, ముటుకుల్లోజు దయాకరాచారి, తాడూరి పరమేష్, ఊడుగు మల్లేశం, సుర్వి మల్లేశం, బొంగు స్వామిగౌడ్, చలమందరాజు, శంకర్, యాదయ్య, రాగీరు సత్యనారాయణ, కృష్ణ, లింగస్వామి, పాటు వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణపై రేవంత్‌రెడ్డి సర్కార్ మౌనం వీడాలి

<u>చౌటుప్పల్, డిసెంబర్ 10 ప్రభాతవార్త</u>

మాదిగల రిజర్వేషన్ల వర్గీకరణపై రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మౌనం వీడాలని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా కో-ఆర్డినేటర్ కందుకూరి సోమన్న డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగసా ్వమి అధ్యక్షతన స్థానిక మార్కెట్ యార్డులో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోనే మొట్ట మొదటగా తెలంగాణలో అమలు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన సిఎం రేవంత్‌రెడ్డి నేడు అలస్యం ఎందుకు చేస్తున్నాన్నారు. తక్షణం మౌనం వీడి అమలు చేయలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మారీప ఎస్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షునిగా బొడ్డు శ్రావణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఎర్ర గౌతమ్, ఉపాధ్యక్షులుగా చీమకండ్ల శ్రీనివాస్, మున్సిపల్ అధ్యక్షునిగా ఎర్ర శంకర్, కార్యదర్శిగా గుడ్డేటి ప్రవీణ్, సహాయ కార్యదర్శిగా బొడ్డు గణేష్‌తో పాటు కార్యవర్గంను ఎన్నుకున్నారు. ఈ



సమావేశంలో ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్రస్వామి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ, సీనియర్ నాయకులు బోయ రామచంద్రం, బోయ దేవేందర్, ఊదరి వెంకటేష్ మహాజన్, ఆరుట్ల లింగస్వామి, కట్టెల లింగసా ్వమి, బోదుల గణేష్, బోదుల స్వామి తదితరులున్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తులకు అన్నదానం

<u>చౌటుప్పల్, డిసెంబర్ 10 ప్రభాతవార్త</u>



చౌటుప్పల్‌లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప దీక్ష మాల ధారణ స్వాములకు నిత్య అన్నదానంలో భాగంగా మంగళవారం కుర్రా తరుణ్‌కుమార్, సాయి సంకీర్తి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా వారి కుమారుడు విశృత్, దాసరి తులసి రాకేష్ దంపతులు తులసి జన్మదినం సందర్భంగా అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. దీక్ష సన్నిదానంలో ప్రత్యేక పూజల అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నదాన నిర్వాహకులు తోర్పునూరి నర్సింహా, సన్నిదాన గురుస్వాములు చెరుకు అశోక్‌గౌడ్, చెవగోని మహేష్‌గౌడ్, ఉప్పునూతల నర్సింహా, ఐతరాజు శ్రీనివాస్, కళ్లెం నాగరాజు, బత్తుల మల్లేశం, పోల్దాస్ రాజు, మారగోని గణేష్, చెరుకు రాముగౌడ్, ఉషాగుల శ్రీశైలంగౌడ్, పబ్బు శ్రీకాంత్‌గౌడ్, మేకల అనిల్, మలిగె రవి, మీసాల శ్రీకాంత్, జగన్, చెరుకు రాకేష్, మార్గం శేఖర్, అప్పిడి శేఖర్‌రెడ్డి, శివ, చెవ్వగోని శ్రావణ్, శ్రీకాంత్, గుండు రాజు, చింతకింది గణేష్ బోసు, గంట నరేందర్, కొండ శశి, మహేందర్ తదితరులున్నారు.

# తూప్రాన్‌పేటలో దివీస్ ఉచిత వైద్య శిబిరం

<u>చౌటుప్పల్, డిసెంబర్ 10 ప్రభాతవార్త</u>

చౌటుప్పల్ మండలంలో దివీస్ యాజమాన్యం పాఠశాలల బలోపేతం కోసం అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని మెడికల్ ఆఫీసర్ డా॥సౌజన్య అన్నారు. తూప్రాన్‌పేటలోని టిఎస్‌డబ్ల్యూఆర్ పాఠశాలలో దివీస్ యాజమాన్యం సౌజన్యంతో మంగళవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో ఆమె పాల్గొని 687 మంది విద్యార్థినీ, విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించారు. దివీస్ సమకూర్చిన ఉచిత మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె.శ్రీలక్ష్మి, కె.కవిత, ఉపాధ్యాయులు, దివీస్ ప్రతినిధులు ఎస్.సాయికృష్ణ, వి.వంశీకృష్ణ తదితరులున్నారు.




# సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

<u>చౌటుప్పల్, డిసెంబర్ 10 ప్రభాతవార్త</u>



యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం మూడో జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం పట్టణంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కందాల రంగారెడ్డి స్మారక భవన్‌లో బూర్గు కృష్ణారెడ్డి అధ్యక్షతన ఏరా ్వటు చేసిన మండల, మున్సిపల్ కమిటీల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 15,16,17 తేదీల్లో సిపిఎం జిల్లా 3వ మహాసభలను చౌటుప్పల్‌లో నిర్వహించడం జరుగుతుందని, 15వ తేదీన భారీ బహిరంగ సభను నిర్వహించడం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరిసంహా, బట్టుపల్లి అనురాధ, ఎండి.పాషా, బండారు నర్సింహా, గోశిక కరుణాకర్, చీరిక సంజీవరెడ్డి, బొజ్జ బాలయ్య, దండ అరుణ్‌కుమార్, పల్లె మధుకృష్ణ, బత్తుల దాసు, ఆకుల ధర్మయ్య, అవ్వారి రామేశ్వరీ, ఎండి.రేష్మా, పల్లె శివ, తూర్పునూరి మల్లేశం, బొడ్డు రాజు, ఉష్కాగుల రమేష్, శ్రీనివాస్, రాగీరు కిష్టయ్య తదితరులున్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం.

<u>మఠంపల్లి. డిసెంబర్ 10 ప్రభాతవార్త:</u>

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు మంగళవారంశాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా పాలన అంటే ప్రజలు గర్వపడేలా చేయాలి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి

***భువనగిరి రూరల్ డిసెంబర్ 10 ప్రభాతవార్త :***

అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నాయకులని తిట్టడం మానేసి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ప్రభుత్వం ఉత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటని, ప్రజలు ఉత్సవాలు చేసుకునేలా పాలన చేయాలని మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి అన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు పట్టణ కేంద్రంలోని బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయ ఆవరణలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు.అనంతరం మీడియా సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి తో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడుతు..మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజల పక్షాన పోరాడి సీఎం అయిన పది సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందువరసలో నిలిపారని, కాంగ్రెస్ పార్టీ కల్లబొల్లి మాటలు, అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తన కుర్చీ గౌరవాన్ని కాపాడాలని, సీఎం స్థాయి వ్యక్తీ అబద్ధాలు మాట్లాడడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ఆధ్వర్యంలో 80 శాతం పూర్తి చేసిన ఎస్ ఎల్ బి సి టన్నల్, బ్రాహ్మణవెల్లం ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించడం ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వం ఏర్పడ్డ ఏడాదిలోనే సీఎంగా పూర్తిగా విఫలం చెందారని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అదృష్టవంతులని తెలంగాణను సాధించిన వ్యక్తి కెసిఆర్ నాయకత్వంలో పనిచేసినందుకు గర్వపడాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై కార్యకర్తలు ముందుండి పోరాటం చేయాలని,మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్ , జగదీష్ రెడ్డి నాయకత్వంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలన్నారు. మూసి పునరుద్ధీకరణకు బీఆర్ఎస్ వ్యతిరేకం కాదని,సుందరిని కరణకు మాత్రమే వ్యతిరేకం అని అన్నారు. అభివృద్ధి అంటే ప్రభుత్వం విజయోత్సవాలు చేసుకోవడం కాదని, ప్రజలు విజయోత్సవాలు చేసుకునేల పాలన చేయాలని సూచించారు. రైతులకు 500 బోనస్, రెండు లక్షల రుణమాఫీ చేస్తామని రైతులను మోసం చేశారని, ఐకెపి కొనుగోలు కేంద్రాలు సరియైన సమయంలో ఏర్పాటు చేయకపోవడంతో క్వింటాలు 2300 కి అమ్మాల్సిన వరి దాన్యాన్ని రైతులు కేవలం 1800 రూపాయలకే దళారులకు అమ్మి ఆర్థికంగా మోసపోయారని అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం సరికాదన్నారు. బిఆర్ఎస్ చేసిన అభివృద్ధిపనులకి కాంగ్రెస్ పార్టీ శంకుస్థాపనలు చేస్తుంటే ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, పట్టణ పార్టీ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మహిళా నాయకులు, మాజీ కౌన్సిలర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.



# మానవహక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలికృష్ణా రెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి

***భువనగిరి రూరల్ డిసెంబర్ 10 ప్రభాతవార్త :***

మానవహక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, నేషనల్ హ్యూమన్ రైట్స్, జస్టిస్ కమీషన్ జిల్లా అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ లు పిలుపునిచ్చారు. మంగళవారం,భువనగిరి జిల్లా కేంద్రంలోని జాగృతి డిగ్రీ, పీజీ కళాశాలలో నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన భువనగిరి ఆర్డీఓ కృష్ణ రెడ్డి మాట్లాడుతూ ప్రజా స్వామ్య దేశం లో హక్కులకు భంగం జరగకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతుందని,తమ హక్కులకు భంగం కలిగినప్పుడు ధైర్యం గా ప్రభుత్వ అధికారులకు గాని హ్యూమన్ రైట్స్ వారికి, పోలీసు శాఖ వారికి గాని సమాచారం అందించాలని అన్నారు.విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని ఏర్పరచుకోవాలని, ప్రశ్నించడం వలన మన హక్కులను మనం కాపాడుకోగలుగుతామని అన్నారు. సమాజంలో మన చుట్టు పక్కల జరిగే అన్యాయాలపై అక్రమాలపై నిలదీసి ధైర్యం గా అడ్డుకోవాలని అన్నారు. ప్రభుత్వం విద్యార్థుల కొరకు మహిళల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మి నారాయణ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,చెడు వ్యసనాలకు బారినపడి తమ భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని, విద్యార్థినులు తమ ఫొటోలని స్నాప్ చాట్ లో ,ఫేస్ బుక్ లో, ఇన్స్టాగ్రామ్ లో వేయడం వలన హాకింగ్ కు గురి అయ్యి మన జీవితమే నాశనం అవుతుందని అన్నారు.అనంతరం మహాత్మా గాంధీ యూనివర్సిటీ టాపర్ గా,నిలిచిన విద్యార్థిని సైఫా నాజ్ ను,మరియు కళాశాల టాపర్ గా నిలిచిన సమీనా,కీర్తన,రజిని భావన, అనే విద్యార్థులను శాలువాతో సత్కరించి మెమోంటో లు అందజేసి ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కన్వీనర్ కొడారి వెంకటేష్,మైనారిటీ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇస్తియాక్ అహ్మద్, కళాకారుడు గడ్డం సత్య నారాయణ,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మణిపాల్ రెడ్డి,విద్యార్థులు పాల్గొన్నారు.




# సిపిఎం జిల్లా మహాసభల వాల్ పోస్టర్ల అవిస్కరణ:

## సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం.

***భువనగిరి రూరల్ డిసెంబర్ 10 ప్రభాతవార్త :***

సిపిఎం జిల్లా 3వ మహాసభలు చౌటుప్పల్ పట్టణంలో నిర్వహిస్తున్న సందర్భంగా ఈనెల 15 జరిగే జన జాతర బహిరంగ సభలో వేలాది మంది ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం పిలుపునిచ్చినారు. మంగళవారం ఆత్మకూరు (ఎం) మండల పరిధిలోని కూరెళ్ళ గ్రామంలో మహాసభల జయప్రదం చేయాలని కోరుతూ ముద్రించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.అనంతరం ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించినారు.ఈ సందర్భంగా వేముల.బిక్షం మాట్లాడుతూ జిల్లా సమగ్ర అభివృద్ధిలో ప్రజల పక్షాన సమరశీలంగా ఉద్యమించింది సిపిఎం ఎర్రజెండాని అన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా నాటి నుండి నేటి వరకు ఎర్రజెండా నాయకత్వంలో పోరాడినామని అన్నారు. జిల్లాలో విద్య, వైద్యం, ఉపాధి, ప్రాజెక్టులు పూర్తి కావాలంటే ప్రజలు ఈ నేల15,16,17 తేదీలలో చౌటుప్పల్ పట్టణంలో సిపిఎం జిల్లా 3వ మహాసభలు నిర్వహిస్తున్న సందర్భంగా 15న నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభలో జిల్లా సమస్యలపై సమరభేరి మోగిస్తామని ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ పొలిటి బ్యూరో సభ్యులు బివి. రాఘవులు, మాజీ పార్లమెంటు సభ్యులు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, మాజీ శాసన మండలి సభ్యులు, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు,



మాజీ శాసనసభ్యులు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డితో పాటు జిల్లా నాయకత్వం పాల్గొంటున్నారని ఈ బహిరంగ సభలో రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు, వృత్తి దారులు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని బిక్షం కొరినారు. ఇంకా ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి తుమ్మలగూడెం యాదయ్య, కన్నబోయిన మల్లేశం, పొన్నం రాజమల్లు, ఉప్పల బిక్షం, మహిళా సంఘం అధ్యక్షురాలు పొన్నం అండాలు,పద్మ,రాంబాబు, కన్నబోయిన మహేష్ పాల్గొన్నారు.

# రాయగిరిలో ఆటో అపహరణ

***భువనగిరి రూరల్ డిసెంబర్ 10 ప్రభాతవార్త :***

మండల పరిధిలోని రాయగిరిలో ఆటో అపహరించిన సంఘటన చోటు చేసుకుంది. వివరాలిలా రాయగిరి గ్రామానికి చెందిన దంతూరి భాస్కర్



రోజులాగే తన ఇంటి ముందు నిలిపిన ఆటోను సోమవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు అపహరించినట్లు గుర్తించిన బాధితుడు సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో రూరల్ ఎస్సై సంతోష్ కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మానవత్వం చాటుకున్న జైనపల్లి గ్రామస్తులు

***బీబీనగర్ డిసెంబర్ 10, ప్రభాతవార్త:***



మండల పరిధిలోని జైనపల్లి గ్రామానికి చెందిన ఎలిజర్ల శివరామకృష్ణ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాలయ్యాయి. లేవలేని స్థితిలో మంచానికి పరిమితం కాక గ్రామస్తులు మానవత దృక్పథంతో శివరామకృష్ణ కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు గ్రామస్తులకు ధన్యవాదాలు తెలిపారు.

# మిత్రుడి కుటుంబానికి ఆర్థిక చేయూత:

***ఆత్మకూరు డిసెంబర్ 10, ప్రభాతవార్త:***



మండల కేంద్రానికి చెందిన చేపురు సోమేశ్వరసాయి తండ్రి వెంకటేశ్వర్లు గత మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబానికి మిత్రులంత కలిసి చేదోడుగా నిలిచారు.చేయూత అందిచాలనే ఉద్దేశంతో మంగళవారం వాట్సాప్ గ్రూప్ ద్వారా నగదును సేకరించి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందచేశారు.ఈ కార్యక్రమంలో తవిటి రాజు,ఎలిమినేటి మురళి కృష్ణ,గుండెగాని కిరణ్ ,యాస మహేందర్ ,లోడి క్రాంతి ,నాతి మనోజ్ ,యాస సుభాష్, గడ్డం సతీష్, కోల అఖిల్ ,చెరుకు శివాజీ, ధీగోజు భరత్ పాల్గొన్నారు.

# మానవ హక్కులను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి

***భువనగిరి రూరల్ డిసెంబర్ 10 ప్రభాతవార్త:***

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు , సంస్థ కార్యదర్శి వి. మాధవిలత



ఆధ్వర్యంలో మంగళవారం భువనగిరి సబ్ జైలులోమానవ హక్కుల దినోత్సవం సందర్భంగా న్యాయవిజ్ఞాన సదస్సు ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి మాట్లాడుతు మానవ హక్కులను కాపాడటం, అన్యాయాన్ని ఎదిరించడం, చట్టపరమైన హక్కులని సాధికారపరచటం అని, సమాజములోని ప్రజలను ఆర్థికంగా, సామాజికంగా, నైతికంగా నిలదొక్కుకునేలా మానవ హక్కులను సార్థకత చేసుకోవాలని తెలిపారు. ఖైదీలకు న్యాయ సహాయం, బెయిల్ పొందటం హక్కులు ఉన్నవని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఎస్ జైపాల్, జైలు సిబ్బంది, ముద్దాయిలు పాల్గొన్నారు. చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ సహకారంతో ఖైదీలకు పండ్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా 15100 న్యాయ సహాయ టోల్ ఫ్రీ నంబర్, న్యాయ సేవ సంస్థ కార్యాలయం చిరునామాలతో కూడిన ఫ్లెక్సీ బోర్డును ఆవిష్కరించారు.

# ఇందిరమ్మ గృహాల సర్వేను పకడ్బందీగా చేపట్టాలి జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి

***గుండాల ,డిసెంబర్ 10 ప్రభాతవార్త :***

ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న ఇందిరమ్మ గృహ నిర్మాణాల సర్వే ను పకడ్బందీగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి రెడ్డి అన్నారు .మంగళవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం సందర్శించి కార్యాలయాల రికార్డులను, రిజిస్ట్రేషన్ పెండింగ్ ధరణి ఫైల్స్ వివరాలు తెలుసుకొని మాట్లాడారు. ప్రజాపాలన దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఇచ్చిన సమాచారం ప్రకారం ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామని, దరఖాస్తు చేసుకున్న వారు సర్వేకు సహకరించాలని అన్నారు .ఈ సర్వేకు మండల పరిషత్ ,తాసిల్దార్ కార్యాలయాల్లో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉండి ప్రతి ఇంటింటికి తిరిగి సమాచారం సేకరిస్తారన్నారు.ప్రజాపాల నా దరఖాస్తు చేసుకున్న వారి కి మాత్రమే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజాపాలనలలో దరఖాస్తులు చేసుకొని ఆన్ లైన్ లో నమోదైన వారికి మాత్రమే ఈ సర్వేలో కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసుకుంటామని తెలిపారు వీరితోపాటు తాసిల్దార్ జల కుమారి, ఆర్ఐ. అనసూయ ,డిప్యూటీ తాసిల్దార్ నీలిమ, ఇంచార్జ్ ఎంపీఓ ధనుంజయ్ ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ గణనను పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**భువనగిరి, డిసెంబర్ 10 (ప్రభాతవార్త) :**

11వ వ్యవసాయ గణన పకడ్బందీగానిర్వహించాలని, వ్యవసాయ అధికారులు రైతులకు అండగా వుంటూ క్షేత్రస్థాయిలో తిరిగి రైతుల తో మమేకం అవుతూ రైతుల సమస్యలను తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో 11వ వ్యవసాయ గణన శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ హాజరైన వారికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డి ఏ ఓ, యమ్ ఏ ఓ, ఏ ఈ ఓ ల కు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 11వ వ్యవసాయ గణన పకడ్బందీగా నిర్వహించి, త్వరగా పూర్తి చేయాలని కోరారు. 92 క్లస్టర్ గ్రామాలు ఉన్నాయని, సంబంధిత అధికారులందరూ క్షేత్రస్థాయిలో ఉంటూ రైతుల సమస్యలను తెలుసుకోవాలన్నారు. వ్యవసాయంలో రైతుల కు లాభసాటి గా వుండే పంటల మీద అవగాహన కల్పించాలన్నారు. రైతులతో మంచిగా మాట్లాడుతూ స్నేహపూర్వకంగా ఉండాలని తెలిపారు. రైతులకు సంబంధించిన అన్ని అంశాలను తెలియపరుస్తూ సమాచారం డాటా ట్యాబ్ ఎంట్రీలో తప్పకుండా పొందుపరచాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రణాళికా అధికారి శామ్యూల్, ఎస్ ఓ రాజమ్మ ,జిల్లా వ్యవసాయాధికారి గోపాల్, అసిస్టెంట్ డైరక్టర్ అగ్రికల్చర్ అధికారి నీలిమ అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్లు, ఎమ్ పి స్ ఓ లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# మాదకద్రవ్యాల (డ్రగ్స్) నిర్మూలనకు విస్తృతంగా ప్రచారం,తనిఖీలు చేయాలి.

## .. జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్

**సూర్యాపేట డిసెంబర్ 10 (ప్రభాతవార్త):**

జిల్లా స్థాయి కమిటి సమావేశం మంగళవారం నాడు ఐ డి ఓ సి కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా అధికారులతో కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో డ్రగ్స్ నిర్మూలన కోసం లైన్ డిపార్ట్మెంట్స్ ఒకటి గా కలిసి పని చేయాలనీ అన్నారు ప్రతి స్కూల్ కాలేజ్ లో యాంటి డ్రగ్ కమిటీలు విద్యార్థులతో మీటింగ్ నిర్వహించి అన్ని రకాల మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని వాటి పై అందరికి అవగాహన కల్పించాలని మరియు జిల్లా నుంచి గ్రామ స్థాయి వరకు వాలంటీర్స్ ద్వారా అవగాహనా కార్యక్రమాలు చేయాలనీ కమిటీకి కలెక్టర్ సూచించారు. జిల్లా లో విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహనా కోసం ప్రతి స్కూల్ కాలేజీలలో పోస్టర్లు ఏర్పాటు చేయాలనీ అధికారులను ఆదేశించారు ఈ యొక్క అవగాహనా (ప్రచారం) కాంపెయిన్ లో ట్యాగ్ లైన్ గా "డ్రగ్ ఫ్రీ సూర్యాపేట" గా పేరు పెట్టడం జరిగినది అని తెలిపారు. అవగాహనా పోస్టర్స్ జిల్లా కలెక్టర్ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అడిషనల్ ఎస్పి నాగేశ్వర్ రావు, డి ఎఫ్ ఓ సతీష్, డిపిఒ నారాయణరెడ్డి, ఆర్.డి.వో లు వేణు మాధవ్ రావు, సూర్య నారాయణ, శ్రీనివాసులు, లక్ష్మ నాయక్, జిల్లా సంక్షేమ అధికారి కె.నరసింహ రావు . డియం హెచ్ వో కోట చలం, డిఈవో అశోక్, డ్రగ్ ఇన్స్పెక్టర్, డిఐఈవో భాను నాయక్, ఎలక్షన్ సూపరిండెంట్ శ్రీనివాస రాజు, సిడిపివో పాల్గొనారు..




# ఇందిరమ్మ ఇండ్ల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

## కలెక్టర్ హనుమంతు రావు

**భువనగిరి రూరల్ డిసెంబర్ 10 (ప్రభాతవార్త) :**

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని ఈ ప్రక్రియకు ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు రావు అన్నారు. మంగళవారం భువనగిరి పట్టణంలోని సంతోష్ నగర్, 5వ వార్డులో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను ప్రత్యేక మొబైల్ యాప్ లో నమోదు చేస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్దిదారులతో కలెక్టర్ మాట్లాడుతూ,..ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పక్కాగా లబ్దిదారుల వివరాలను సేకరిస్తూ ఆన్లైన్ లో పూర్తి వివరాలు నమోదు చేయాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమీషనర్ రామాంజులరెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ హౌసింగ్ ఇంజనీర్ శ్రీరాములు, అధికారులు పాల్గొన్నారు.



# అభ్యంతరాలను డిసెంబర్ 12 లోపు తెలపాలి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**భువనగిరి ,డిసెంబర్ 10 (ప్రభాతవార్త):**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా రూపొందించిన ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 12 వ తేదీ లోపు తెలియజేయాలని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి హనుమంత రావు రాజకీయ పార్టీలకు తెలిపారు . మంగళవారం మినీ మీటింగ్ హాల్ లో స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ గంగాధర్ తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను రూపొందించడం జరిగిందన్నారు. ఈ నెల 7 వ తేదీన జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామ పంచాయతీలలో ముసాయిదా జాబితాను ప్రదర్శించడం జరిగిందన్నారు జిల్లాలో మొత్తం 428గ్రామ పంచాయతీలు, 3698 వార్డులు ఉండగా, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ 3698 పోలింగ్ కేంద్రాలను గుర్తిస్తూ ముసాయిదా జాబితాను రూపొందించామని వివరించారు. ఈ ముసాయిదా జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈ నెల , 12న అన్ని మండలాల్లో అభ్యంతరాలు స్వీకరిస్తారని కలెక్టర్ తెలిపారు. వచ్చిన అభ్యంతరాలను 13వ తేదీన పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. 2024 డిసెంబర్ 13 వరకు వినతులు, అభ్యంతరాల ప్రక్రియ జరుగుతుందన్నారు. తుది ఓటరు జాబితాను 2024 డిసెంబర్ 17న ప్రచురించనున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హనుమంత రావు రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



# గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించిన కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్ .

**సూర్యాపేట డిసెంబర్ 10 (ప్రభాతవార్త) :**

గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మంగళవారం ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు అదనపు కలెక్టర్ పి.రాంబాబు తో కలిసి జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముసాయిదా పోలింగ్ స్టేషన్ల వివరముల పై గుర్తింపు పొందిన రాజకీయ నాయకులు సలహాలు, సూచనలు మరియు అభ్యంతరాలు ఉంటే తెలుపవలసిందిగా కోరినారు. ముసాయిదా ఓటర్ల జాబితా ఎలాంటి తప్పులు లేకుండా డబల్ ఎంట్రీ లేకుండా చూడాలని పోలింగ్ సెంటర్లు అందరికీ అనుకూలంగా ఉండేటట్లు చూడాలని కలెక్టర్




అధికారుల ఆదేశించారు. ముసాయిదా ఓటర్ల జాబితా పొందిన రాజకీయ పార్టీలకు ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డిపిఓ నారాయణరెడ్డి, డి ఆర్ డి ఏ ప్రాజెక్టు అధికారి వివి అప్పారావు, ఎలక్షన్స్ సూపరిటెండ్ శ్రీనివాసరాజు, వేణు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలైన ఇండియన్ కాంగ్రెస్ నుంచి రాజేశ్వరరావు, బి ఆర్ఎస్ నుంచి సత్యనారాయణ, బిజెపి నుండి ఎండి అబిద్, సిపిఐ నుండి కోట గోపి, సిపిఐ ఎంఎల్ డెమోక్రసీ నుండి కిరణ్, వైఎస్ఆర్సిపి నుండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఈడి ఫలితాలు విడుదల

**నార్కట్పల్లి, డిసెంబర్ 10 (ప్రభాతవార్త**

మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం బిఈడి రెండవ సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్లాగ్ , మొదటి సెమిస్టర్ బ్యాక్లాగ్ ఫలితాలను మంగళవారం విడుదల చేశారు. ఫలితాలను ఎంజియు వెబ్సైట్లో పొందుపరిచామని సీఓఈ డా॥ఉపేందర్ రెడ్డి తెలిపారు.

విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
సూర్యాపేట జిల్లా : సూర్యాపేట, సూర్యాపేట టౌన్, సూర్యాపేట రూరల్, అనంతగిరి, పెన్పహాడ్, అర్వపల్లి, ఆత్మకూర్(ఎస్)
వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364

# రాజ్యాంగబద్ధ హక్కులు సద్వినియోగం చేసుకోవాలి

**... ప్రియదర్శిని విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పశ్య శ్రీనివాస్ రెడ్డి**

*హుజూర్ నగర్ టౌన్,డిసెంబర్ 10, ప్రభాతవార్త*




రాజ్యాంగబద్ధంగా లభించిన హక్కులను సమాజంలో సద్వినియోగం చేసుకొని రాణించాలని ప్రియదర్శిని విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పశ్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హుజూర్ నగర్ పట్టణంలోని ప్రియదర్శిని జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలో సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రియదర్శిని విద్యా సంస్థల చైర్మన్ పశ్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ "1948 డిసెంబర్ 10 వ తేదీన ఐక్యరాజ్యసమితి ప్రజలందరికీ స్వేచ్ఛ , సమానత్వం ,న్యాయం అందించాలనే లక్ష్యంతో డిసెంబర్ 10 న ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం గా ప్రకటించడం జరిగిందన్నారు. మన హక్కులను సమాజంలో అనుభవిస్తూ ఇతరుల హక్కులను గౌరవించాలని అప్పుడే సమాజంలో శాంతి,సామరస్యం నెలకొంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ బాల సైదులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జక్కుల రమేష్, పోత ప్రగడ శిరీష, కోలాహలం లక్ష్మణ్ రాజు, అధ్యాపకులు పి.కనకాంబర కుమార్, డి రేణుక, ఆర్ అమూల్య, అస్మా,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# శిథిలావస్థకు చేరిన గృహాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

*నేరేడుచర్ల డిసెంబర్ 10 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండలం పెంచికల దిన్న గ్రామంలో 1984 సంవత్సరంలో దివంగత నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో బలహీన వర్గాల వారికి పక్కాగృహాలు నిర్మించి ఇచ్చిన గృహాలు శిథిలావస్థకు చేరినందున అట్టి గృహాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఇంజమూరు వెంకటయ య్యకోరారు, ఆయన మంగళవారం పెంచికల్ దిన్న గ్రామంలో మాట్లాడుతూ ఆ గృహాలలో నివాసం ఉంటున్న పేదలు పనికి వెలితనే జీవనం గడవని స్థితిలో ఉన్న వారని , ప్రభుత్వం ప్రస్తుత గృహ నిర్మాణ పథకంలో ఎలాంటి ఇండ్లు లేకుండా , వారి పేరున స్థలం ఉన్న వారికే మొదటి ప్రాధాన్యత కల్పిస్తామని ప్రభుత్వం ప్రకటిస్తున్నందునపేరుకే ఇల్లుఉందని నివశిస్తూ ఎండకు వానకూ తీవ్ర ఇబ్బందులు పడుతున్న పెంచికల్ దిన్న గ్రామ ఎస్సి కాలనీలోని ప్రజలకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని ఖి ఇందిరమ్మ గృహ నిర్మాణ జాబితాలో అర్హులుగా గుర్తించి మంజూరు చేయాలని కోరారు, హుజూర్ నగర్ శాసనసభ్యులు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గృహాలు మంజూరు చేయడానికి చొరవ చూపాలని కోరారు ఈ సమావేశంలో నాయకులు యడవెల్లి వెంకటకృష్ణ , యడవల్లి చంద్రయ్య పాల్గొన్నారు.

# రాజపేట గురుకులాన్ని ఆకస్మికంగా సందర్శించిన డిఐఈఓ రమణి

*రాజపేట డిసెంబర్ 10 ప్రభాతవార్త రాజాపేట*



మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల కళాశాలను డి ఐ ఈ ఓ రమణి మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. కళాశాల సందర్శనలో భాగంగా కళాశాల ప్రవేశాలు విద్యార్థుల హాజరు నమోదు శాతం మార్చిలో జరిగే ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రాక్టికల్స్ గూర్చి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మైదానంలో జరుగుతున్న సీఎం కప్ క్రీడలను కూడా ఆమె సందర్శించారు.

# రాజపేటలో తల్లి తెలంగాణ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బెడిద వీరేశం

*రాజపేట డిసెంబర్ 10 ప్రభాతవార్త*



రాజాపేట మండల కేంద్రంలోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం కూడలి వద్ద టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తల్లి తెలంగాణ చిత్రప టానికి పాలాభిషేకం నిర్వపి ౦ం చారు. కలిపేట పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెడిద వీరేశం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగి ౦ది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నేడు పొట్టిమర్రి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

*రాజాపేట, డిసెంబర్ 10 ప్రభాతవార్త*

రాజాపేట మండలం పొట్టిమర్రి సబ్ స్టేషన్ పరిధిలో 11వ,తేదీ బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ చంద్రశేఖర్, పొట్టి మరి సబ్ స్టేషన్ సిబ్బంది తెలిపారు. మంగళవారం వివరాలు చెబుతూ 11 కెవి లైన్ షిఫ్టింగ్ పని కారణంగా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు అంతరాయం ఉంటుందని దీంతో రఘునాథపురం, చిన్న గౌరాయపల్లి, సాదువెల్లి, మాసాయిపేట గ్రామాల ప్రజలు విద్యుత్ వినియోగదారులు గమనించాలని, సహకరించాలని కోరారు.

# క్షేత్రపాలకుడుకి పంచామృత అభిషేకములు

*హుజూర్‌నగర్ రూరల్, డిసెంబర్10, ప్రభాతవార్త:*



మండలంలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆది వరాహలక్ష్మి నరసింహ వేణుగోపాలస్వామి ఆలయంలోని క్షేత్ర పాలకుడు ఆంజనేయస్వామికి ఆకు పూజను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. మంగళవారం ఆంజనేయుడిని కొలుస్తూ..108 తమల పాకులతో ఆకుపూజ,వేదమంత్ర పఠనం, పంచామృత అభిషేకం, గంధ సింధూరం, వివిధ రకాల పూలమాలలతో ఆలయ అర్చకులు అలంకరించారు. వడపప్పు, పానకం, అరటిపండ్లు, పులిహోర, వడమాల, ప్రసాదాలు స్వామి వారికి నైవేద్యంగా సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు . ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురువయ్య గౌడ్ , ధర్మకర్తలు, గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్, వేముల నరసింహారావు, కోలా కృష్ణ ప్రసాద్, పెనుబెల్లి హనుమంతరావు, మెరిగ కవిత, ఈ వోఎంపీ లక్ష్మణ రావు, అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, జనిగల శ్రీనివాస్ గౌడ్, గుండా బ్రహ్మం, యరగాని పూర్ణ, ప్రదీప్ కుమార్, సావిత్రమ్మ, సక్కుబాయమ్మ, లక్ష్మి, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు కనీస వేతనం 26000 ఇవ్వాలి.

*మఠంపల్లి. డిసెంబర్ 10 ప్రభాతవార్త:*

కరోనా కరోనా మహమ్మారి టైంలో ముందు వరుసలో ఉండి ప్రజలకు సేవలు అందించిన ఆశా వర్కర్లకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనం 26000 ఇవ్వాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు సయ్యద్ రన్ మియా అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశ వర్కర్లతో కలిసి ధర్నా నిర్వహించి అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డాక్టర్ సుధాకర్ నాయక్ కు అందజేశారు ఈ సందర్భంగా రన్ మియా మాట్లాడుతూదేశవ్యాప్తంగా 10 లక్షల మంది ఆశా వర్కర్లు ప్రజలకు సేవలందిస్తున్నారని ప్రభుత్వాలు వారికి కనీస వేతనం ఇవ్వాలని కోరారు వారికి ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు లెప్రసీ, పల్స్ పోలియో సర్వేలకు సంబంధించి వారికి రావాల్సిన డబ్బులను నేటికీ చెల్లించకపోవడం బాధాకరమ అన్నారు ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఉన్న ఆశ వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# తొలిచుక్క రత్నమాంబకు ఘన నివాళి

*తుర్కపల్లి, డిసెంబర్ 10 ప్రబతవార్త*



తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో శ్రీ సర్వశక్తి స్వరూపిణి మాత ఆశ్రమం స్థాపించి భక్తుల ఎన్ని సంవత్సరాలు 40 సంవత్సరాల నుండి భక్తులకు సేవలు అందించిన శ్రీ మాతగా పిలువబడుతున్న తొలి చుక్క రత్నమాంబ మంగళవారం మృతి చెందారు. గ్రామంలో శ్రీమాతా ఆశ్రమాన్ని స్థాపించి భక్తుల సాధక బాధకాలను తీరుస్తూ ప్రజాసంక్షేమమే తన ధ్యేయంగా భావించి ఎన్నో రకాల సమస్యలతో వచ్చిన భక్తులకు పరిష్కారాలు చూపుతూ ధైర్యాన్ని నింపుతూ సేవలందిస్తున్న ఆమె మరణించడంతో చుట్టుపక్కల గ్రామ ప్రజలు శోకసముద్రంలో మునిగారు .యాదాద్రి భువనగిరి జిల్లా, సిద్దిపేట జిల్లా, మేడ్చల్ జిల్లా పలు జిల్లా నుండి అధిక సంఖ్యలో శ్రీమాతా ఆశ్రమానికి వచ్చి సమస్యల పరిష్కారానికి అమ్మవారిని దర్శించుకునే భక్తులు రత్నమాంబ లేకపోవడంతో బాదాప్త హృదయంతో ఆమె అంతిమయాత్రలో వేలాదిమంది ప్రజలు పాల్గొన్నారు . మండలానికి చెందిన అన్ని పార్టీల నాయకులు ఆమె మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు

# సీఎం చీఫ్ పిఆర్ఓ ను సన్మానించిన అయ్యప్ప స్వాములు

*తుర్కపల్లి,డిసెంబం10ప్రభాతవార్తతుర్కపల్లి*



మండల కేంద్రానికి చెందిన అయ్యప్ప స్వాములు ముఖ్యమంత్రి చీఫ్ పి ఆర్ ఓ బోరెడ్డి అయోధ్య రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు అయ్యప్ప స్వామి వారి ప్రసాదాన్ని అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి గురుస్వామి పెండెం శ్రీనివాస్ ,గురుస్వాములు బద్దం రామ్ రెడ్డి, పత్తిపాటి ఆనంద్, బొల్లారం రవి పాల్గొన్నారు

# రాజపేటలో భక్తిశ్రద్ధలతో వారాహి పూజ చేసిన సందిల భాస్కర్ గౌడ్ వాణి దంపతులు

**పూజలో పాల్గొన్న మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి.**

*రాజాపేట, డిసెంబర్ 10 ప్రభాతవార్త*



రాజాపేట మండల కేంద్రంలో సంధిల రామచంద్ర గౌడ్ నివాస గృహంలో మంగళవారం సంధిలా భాస్కర్ గౌడ్ వాణి దంపతులు వారాహి అమ్మవారి పూజా కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. జిల్లాలోనే మొదటిసారిగా వారాహి అమ్మవారి పూజా కార్యక్రమం సాంప్రదాయ బద్ధంగా జరగడం ఇదే మొదటిసారి కావడంతో భక్తజనులు అధిక సంఖ్యలో పూజల్లో పాల్గొన్నారు. మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్రెడ్డి పలువురు ప్రముఖులు పూజలో పాల్గొన్నారు. అనంతరం సంధిలా భాస్కర్ గౌడ్ వాణి దంపతులు హోమము శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజలను నిర్వహించారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం చేసిన ఇంజ నర్సయ్య

*రాజాపేట డిసెంబర్ 10 ప్రభాతవార్త*

.. రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన శ్యామల అంజయ్య క్యాన్సర్ బారిన పడి అనారోగ్యంతో మరణించగా ఆ కుటుంబానికి ఇంజ నర్సయ్య ఫౌండేషన్ చైర్మన్ ఇంజ నరేష్ అంత్యక్రియల నిమిత్తం మంగళవారం 5,000 రుపాయల అంజయ్య భార్య శ్యామల లక్ష్మికి అందజేశారు. కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళ్లెం పాండు ఇంజ శ్రీరాములు చేర్యాల నాగయ్య చేర్యాల లక్ష్మయ్య చేర్యాల బాలయ్య కాంగ్రెస్ పార్టీ కాల్వపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కాకల్ల శ్రీకాంత్ ఇంజ కర్ణకర్ ఇంజ లక్ష్మీ ఇంజ కిష్టమ్మ కాల్వపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు..



# తెలంగాణ తల్లి కాదు.. కాంగ్రెస్ తల్లి

*గరిడేపల్లి డిసెంబర్ 10 ప్రభాతవార్త :*

అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విగ్రహాలు మార్చినంత మాత్రాన చరిత్ర మారని గరిడేపల్లి మండల బి ఆర్ ఎస్ నాయకులు అన్నారు. మంగళవారం మండల బి.ఆర్.ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు. బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు హుజూర్నగర్ నియోజకవర్గం సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి ఆదేశాల మేరకు గరిడేపల్లిలో మండల బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. ప్రభుత్వాలు మారితే తలరాతలు మారాలి కానీ విగ్రహాలు కాదని అన్నారు తెలంగాణ తల్లి విగ్రహం మార్పు ముఖ్య మంత్రి కుట్రనీ ఆరోపించారు కార్యక్రమంలో మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణ, నాయక్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, మండల



అధికార ప్రతినిధి రామ్ సైదులు, నాయకులు కర్నాటి నాగిరెడ్డి, బానోతు వెంకటేశ్వర్లు, కుసుమ శ్రీనివాస్ రెడ్డి, మీసాల వెంకన్న, పంగ వీరస్వామి, మేకల శోభన్ బాబు, కడప ఇసాక్, నరసింహారెడ్డి, పెండెం వీరయ్య గౌడ్, ప్రధాని సైదులు, రాజమోళి, నారాయణ, చామకూరి అంజి, బెక్కం విజయ్, జయరాజ్, షేక్ రఫీ, మచ్చ హుస్సేన్, కొప్పుల శేశిరెడ్డి, చిట్యాల లింగయ్య, పలువురు ఉద్యమకారులు కార్యకర్తలు సోషల్ మీడియా వారియర్స్ తదితరులు పాల్గొన్నారు.

# 14న జరిగే జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయాలి

*హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 10,ప్రభాతవార్త*



ఈనెల 14న హుజూర్ హుజూర్ నగర్ కోర్టు ఆవరణలో నిర్వహించే జాతీయ లోక్ పదాలను విజయవంతం చేయాలని సీనియర్ సివిల్ జిట్టా శ్యాం కుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాదు లు కోరారు. మంగళవారం హుజూర్ నగర్ కోర్టులో నిర్వహించిన న్యాయవాదుల, పోలీస్ అధికారుల సమావేశంలో వారు మాట్లాడుతూ డాక్టర్ ఎం శ్యాం శ్రీ, చైర్మన్,మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ హుజూర్నగర్ ఆదేశానుసారం సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. వివిధ కేసుల్లోని కక్షిదారులు ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకోవాలని వివాదాలను రాజీ మార్గంలో పరిష్కరించుకోవాలన్నారు. కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల ు,పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు

# బూత్ అధ్యక్షుల నియామకం

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త*



మండలంలోని అమ్మనబోలు గ్రామంలోని 112,113,114,115 పోలింగ్ బూత్‌లకు నూతన బూత్ అధ్యక్షులను భారతీయ జనతాపార్టీ మండల ఎన్నికల ఇంచార్జ్ తాటిపాముల శివకృష్ణ నియమించారు.మంగళవారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు కొరివి శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోచం వెంకటేశ్వర్లు, శ్రీపతి రాకేష్, కట్టంగూరు శ్రీహరి, బద్దం సూర్యప్రకాశ్‌లను నూతన బూత్ అధ్యక్షులుగా నియవి ంచారు.కార్యక్రమంలో శక్తి కేంద్రం ఎన్నికల అధికారి అక్కెనపల్లి సత్తయ్య, మాజి జిల్లా కార్యవర్గ సభ్యులు రాపోలు సంతోష్, కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడమ పురుషోత్తం రెడ్డి, జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి రాపోలు గాయత్రి, జిల్లా కార్యవర్గ సభ్యులు బండ మధుకర్ రెడ్డి, మండల యేవ నాయకులు వల్లోజు శివ, నాయకులు రమేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# విపుల్‌కు ఘనస్వాగతం పలికిన యూత్ కాంగ్రెస్ నాయకులు

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త*



నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం కుమారుడు వేముల విపుల్ కుమార్ విదేశీ చదువులకై లండన్ వెళ్ళి స్వదేశానికి తిరిగివచ్చిన సందర్భంగా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జిల్లా పృధ్విరాజ్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.విదేశాలకు వెళ్ళే ముందు యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో యూత్ నాయకులను కోఆర్డినేట్ చేసి వారికి ఎంతో దగ్గరయిన తమ ప్రియతమ నాయకుడు స్వదేశానికి తిరిగి వస్తున్న విషయం తెలుసుకున్న యూత్ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికి ఆయన పట్ల తమ అభిమానాన్ని చాటుకుని ఎన్నికల్లో చేసిన కృషికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు బింగి మహేశ్ యాదవ్, మేడి మనోజ్, ఎస్.కె.అఫ్రోజ్, గణేష్,సురేష్, చందు తదితరులు పాల్గొన్నారు.

# మనం ఆధ్వర్యంలో అనాధలకు అన్నదానం

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త*

మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ తన పుట్టినరోజు సందర్భంగా గత 102 రోజులుగా పట్టణ కేంద్రంలోని అనాధలకు అభాగ్యులకు మనం స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు దైద నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా 100 మంది నిరుపేదలకు అన్నదానం చేశారు.కార్యక్రమంలో దూదిమెట్ల వెంకన్న, బాలు, బోడ శేఖర్, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

*యాదగిరిగుట్ట ప్రభాత వార్త :*



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు యాదగిరిగుట్ట పట్టణంలో బస్టాండ్ సమీపంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య, పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరిలు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తలరాతలు మారుస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చారన్నారు. తెలంగాణాలో కేసీఆర్ ఆనవాళ్లను మారుస్తున్నానని పదేపదే చెబుతూ, పేర్లు, విగ్రహాలను మారుస్తు రాక్షస ఆనందం పొందుతున్నారన్నారు. హైదరాబాద్ సెక్రటేరియట్ ఆవరణలో పెట్టింది తెలంగాణ తల్లి విగ్రహం కాదని.. అది కాంగ్రెస్ పార్టీ తల్లి విగ్రహం అని ఆరోపించారు. ఉద్యమ సమయంలో తెలంగాణ తల్లి ఇక్కడి ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలవాలని భావించిన కేసీఆర్ బతుకమ్మ, పాడి పంటలతో ఓ దేవతగా కొలిచేలా విగ్రహాన్ని రూపొందించి ప్రతిష్టించారన్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి తన తప్పులను తెలుసుకొని ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలన్నారు. లేనిపక్షంలో తెలంగాణ ప్రజలు గ్రామాల్లో తిరగనివ్వరని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శులు ఆరె శ్రీధర్ గౌడ్, గడ్డం చంద్ర గౌడ్, దైవపూజ అశోక్, పేరబోయిన సత్యనారాయణ, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ బాబా, గ్యాదపాక క్రాంతి, దండబోయిన వీరేశం, యాకూబ్, ఎస్.కె దావూద్, కన్నె రాజు, కాటేపల్లి ముత్యం, ఆకుల రాజేష్, పయ్యావుల శ్రీనివాస్, ముక్కెర్ల శ్రీశైలం, బొమ్మబోయిన రాజు, చిట్యాల చిరంజీవి, చాపల నరసింహ, జయ గోపాల్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి బూత్ ల అధ్యక్షుల ఎంపిక

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

యాదగిరిగుట్ట పట్టణంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో మంగళవారం వివిధ బూత్ అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఎలక్షన్ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బడుగు జాంగిర్ హాజరయ్యారు.వీరి సమక్షంలో పట్టణంలోని 14 బూతుల గాను 11 బూతు అధ్యక్షుల నియామకం జరిగింది. అదేవిదంగా ఇట్టి ప్రతి బూతు నుండి పది మంది సభ్యులు వచ్చి అధ్యక్షులను ఎన్నుకున్నారు.కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శీను గ,పట్టణ ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమోళి,పట్టణ ఉపాధ్యక్షులు బందరు మల్లేష్ గౌడ్,బోడ రాధా,మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రంగ రేఖ,సీనియర్ మహిళా నాయకురాలు బొమ్మగాని రాజమణి, పట్టణ ఓబీసీ మోర్చా అధ్యక్షులు మందోజు నరేష్,బొజ్జ శివ, గోగి కార్ శివ సాయి, శివరాత్రి శ్రీశైలం,కర్ర లక్ష్మయ్య,గోపాల ప్రవీణ్,పబ్బాలు మహేందర్,వాల్మీకి అజయ్,నల్ల వాసుదేవ రెడ్డి,ఆకుల దేవేందర్,గుల్లపల్లి వినోద్,కాలూరి విజయ్,బూడిద నవీన్,బోడ బుచ్చిబాబు,పలుగుల సురేష్,కర్రే శ్యామ్,సుధ గాని శివ, భీమ గాని శ్రీకాంత్,సంద ప్రవీణ్,గాదె వంశీ,కంసాని చిన్న తదితరులు పాల్గొన్నారు.



# సాయిబాబా దేవాలయంలో వైభవంగా చావడి ఉత్సవం

*హుజూర్ నగర్ టౌన్ డిసెంబర్10, ప్రభాతవార్త*



హుజూర్ నగర్ పట్టణం లోని సాయిబాబా మందిరంలో మంగళవ ారం అంగరంగ వైభవంగా షిరిడి సాయిబాబా పల్లకిసేవ ఉత్సవం, పాదుకా ఊరేగింపుని ర్వహించారు. శిరిడీలో శ్రీ సాయి చావడి ఉత్సవం శేజ్ హారతి ప్రారంభమైన సుదినం డిసెంబర్ 10 (1909) పురస్కరి ంచుకొని సాయిటీవీ, శ్రీ షిరిడి సాయి సమాజం ఆధ్వర్యంలో సాయిబాబా మహారాజ్ కీ ఘనంగా పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించినారు. కార్యక్రమంలో అన్నమయ్య భజన మండలి ఆలపించిన భక్తిగీతాలు భక్తుల ను విశేషంగా ఆకట్టుకున్నాయి. ముందుగా సంధ్యాహారతి అనంతరం పల్లకిసేవ భక్తుల జయ జయ ధ్వానాల మధ్య వైభవంగా నిర్వహించారు. ప్రముఖ సాయిటీవీ శ్రీ అనిల్ కుమార్ చావడి ఉత్సవం వైభవం గురించి సత్సంగం కార్యక్రమం నిర్వహించినారు. అనంతరం భక్తులు పాదుకల దర్శనం చేసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.. ఈ కార్యక్రమంలో సాయి సమాజం అధ్యక్షులు త్రిపురమల్ల అంజయ్య ప్రధానకార్యదర్శి ఓరుగంటి నాగేశ్వరరావు సహాయ కార్యదర్శి ఆకులరాము రైస్ మిల్లర్స్ నాయకులు కుక్కడపు రామ్మోహన్ రావు ఊరెవెంకయ్య కొత్త శ్రీనివాస రావు,నోముల సీతారామయ్య నాగేశ్వరరావు, నాగలక్ష్మి రాజ్యలక్ష్మి, గుండా సుశీలమ్మ తమ్మన సుజాత, వంకాయల పద్మావతి, సత్యనారాయణ మహిళా భక్తులు, కోలాట బృందాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్ ను తనిఖీ చేసిన

*. సూపర్వైజర్ ఆలేరు డిసెంబర్ 10 ప్రభాతవార్త*



ఆలేరు మండలం బహదూర్ పేట గ్రామం లో అంగన్వాడి సెంటర్ ను అంగన్వాడి సూపర్వైజర్ ఉమారాణి మంగళవారం తనిఖీ నిర్వహి ంచ ారు . ఈ సందర్భంగా ఆమె రికార్డులు పరిశీలించారు. అన ంతరం ఆమె మాట్లాడుతూ. అంగన్వాడి కేంద్రంలో బాలింతలకు గర్భిణీ స్త్రీలకు సంపూర్ణ ఆహారం అందిస్తున్నారని అన్నారు. సెంటర్లో ఎలాంటి ఆహార పదార్థాలు పక్క దారి పడట్లేదని అన్నారు. రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.